

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

PUBLISHED FROM GUNTUR, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, TADEPALLIGUDEM,SRIKAKULAM

26-11-2023 ఆదివారం సంపుటి : 29 సంచిక : 296, పేజీలు : 10+2 వెల : 8.00


**ఎంపి మహువా కేసులో సిబిఐ విచారణ** 5లో

**75 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద దాడి**



## లోయలో పడిన టిప్పర్

### ఆరుగురు మృతి, ఏడుగురికి తీవ్ర గాయాలు

### ఎఒబి సరిహద్దు హంతల్‌గూడా వద్ద దుర్ఘటన

### తక్షణ సాయం అందించిన ఒడిశా పోలీసులు

**ముంచంగిపుట్టు, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఆంధ్ర ఒడిశా సరిహద్దు ప్రాంమైన మల్కన్‌గిరి జిల్లా చిత్రకొండ సమితి జొడంటో పంచాయితీ హంతల్ గూడా ఘాట్లో శనివారం మధ్యాహ్నం 2.30 గం. సమయంలో టిప్పర్ లారీబోల్తా పడిన ఘటనలో ఐదుగురు మృతి చెందగా ఏడుగురికి తీవ్ర గాయాలయ్యాయి. అందుకు సంబంధించి విశ్వసనీయ సమాచారం మేరకు వివరాలు ఈ విధంగా ఉన్నాయి. శనివారం చిత్రకొండ నుంచి హంతల్ గూడ ఘాట్ మీదుగా ఒడిస్సా వైపు సిమెంటు ఐరన్ లోడుతో వెళుతున్న టిప్పర్ లారీ ఘాట్ వద్ద అదుపుతప్పి లోయలో పడిన ఘటనలో లారీలో ఉన్న ఆరుగురు కూలీలు సిమెంట్ ఐరన్ బస్తాల మధ్య ఇరుక్కుపోయి అక్కడికక్కడే మృతి చెందగా మరో ఏడుగురు కూలీలకు తీవ్ర గాయాలయ్యాయి. విషయం తెలుసుకున్న ఒడిస్సా పోలీసులు హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించేందుకు సహాయక చర్యలు చేపట్టి తీవ్ర గాయాలపాలైన ఏడుగురు కూలీలను చిత్రకొండ ఆసుపత్రికి తీసుకువెళ్లి ప్రథమ చికిత్స అనంతరం సీలేరు ఆసుపత్రికి తరలించారు. ఘటన సమాచారం తెలుసుకున్న వెంటనే నవరంగపూర్ ≫2

# భారీగా గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్లు



### వేలకోట్ల పెట్టుబడులతో ఏర్పాటు

### పవన విద్యుత్ ఉత్పత్తికి ప్రాధాన్యం

### వ్యవసాయానికి 9గంటలు కరెంటు సరఫరా: సిఎం జగన్

విజయవాడ.నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి: రాష్ట్రంలో భారీగా గ్రీన్ ఎనర్జ పా ంట్లు ఏర్పాటు చేస్తున్నట్లు సీఎం జగన్ స్పష్టం చేసారు.ఇందుకోసం జాతీయ,అంతర్జాతీయ రంగాల నుంచి రూ.వేల కోట్లులో పెట్టుబడులు వస్తున్నాయని తెలిపారు.కొన్ని ప్రాజెక్టులతో ఎంవోయిలు కుదిరినట్లు వివరించారు.పవన్ విద్యుత్తు ఉత ్పత్తికి కీలక ప్రాధాన్యతను ఇస్తున్నామన్నారు.గృహ వినియోగ విద్యుతు ్తకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున ్నట్లు తెలిపారు.వ్యవసాయ రంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతను ఇచ్చే క్రమంలో పలు చర్యలు చేపట్టింది.తొమ్మిదిగంటల పాటు వ్యవసాయ అవసరాల కోసం విద్యుత్తు సరఫరాను అందిస్తోంది.దీంతో పాటుగా బోరు బావులకు ఉచిట మోటార్లు ఏర్పాటు చేస్తోంది.ఈ అంశాలన్నింటిపై సీఎం జగన్ ఎప్పటికప్పుడు అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు,రైతులకు భారీగా విద్యుత్తు రాయితీలు ఆం ధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి స్పష్టం చేసారు. రైతుల సాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని అనుబంధసేద్యపు పథకాలను ప్రోత్సహిస్తుందన్నారు.ఈ క్రమంలో వ్యవసాయానికి సాగునీటి అవసరాలకు అనుగుణంగా బోరు బావుల ఏర్పాటుకు పూర్తి సహకారాన్ని అందిస్తోందన్నారు.వ్యవసాయబావులకు ఉచిత విద్యుత్తును అందించే విషయంలో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానానికి కట్టుబడి పనిచేస్తోందని సీఎం వైఎస్ జగన్ వెల్లడించారు. ఖరీఫ్ సీజనులో వ్యవసాయ అవసరాలకు సంబంధించి విద్యుత్తుసరఫరాకు ఎటువంటి ఆటంకం ఉండకూడదన్నారు. వ్యవసాయరంగానికి ఉచిత విద్యుత్తు.బోరుబావుల ఏర్పాటు ఇతర ప్రయోజిత అంశాలపై సీఎం జగన్ కీలకాదేశాలు జారీ చేసినట్లు ఏపీ ప్రభుత్వ సమాచార,ప్రసార మాధ్యమాల శాఖ. తొమ్మిదిగంటల పాటు పగటి సమయాల్లో ఉచిత విద్యుత్తును అందిస్తామన్న వాగ్దానాన్ని కచ్చితంగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి అన్నారు.ఇప్పటికే అమలులోకి వచ్చిన ఈ వాగ్దానాన్ని నిరాటంకంగా ముందుకు తీసుకునిపోతామన్నారు.ఈ దశలోనే నాణమైన విద్యుత్తును అందించడానికి కీలక చర్యలు చేపట్టామ న్నారు. ఉచిత విద్యుత్తు,మోటార్లుబిగింపు,రైతులకు అవగాహన తదితరంశాలపై ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాలకు అనుగుణంగా వ్యవహరించాలని అధికారులకు సీఎం జగన్ కీలక ఆదేశాలను జారీ చేసారు. ట్రాన్స్‌ఫార్మర్లు,మీటర్లు ఏర్పాటులో నాణ్యతకు అత్యంత ప్రాధాన్యతను ఇవ్వాలన్నారు. మీటర్లు,ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటులో నాణ్యత విషయంలో రాజీపడకూడదన్నారు.అవసరమైతే కేంద్రప్రభుత్వ ఎజె న్సీ(ఈఈఎస్ఎల్)తో మాట్లాడాలన్నారు.రైతులు ఐఎస్ఐ ప్రమాణాలు కలిగిన మోటార్లు వినియోగించే విధంగా అవగాహన కల్పించాలన్నారు. కెపాసిటర్లు కూడా ఐఎస్ఐ ప్రమాణాలతో ఉండాలన్నారు. నూటికినూరుశాతం ఫీడర్ల ద్వారా ఉచిత విద్యుత్తును వ్యవసా ≫2

# సమస్యల సాధనకు మలివిడత ఉద్యమం

## డిసెంబర్ 1నుంచి సర్పంచ్‌ల డెడ్‌లైన్



శనివారం మీడియాసమావేశంలో మాట్లాడుతున్న వైవిబి రాజేంద్రప్రసాద్

**తిరుపతి,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో అన్ని గ్రామాల్లో అభివృద్ధి ఎక్కడకక్కడ స్తంభించిపోయి,తీవ్రమైన ఇబ్బందులుకు గ్రామీణ ప్రజలు గురవుతున్నారని, వైసిపి ప్రభుత్వం నిధులు ఇవ్వకపోవడంపై మలివిడత ఉద్యమాలకు సిద్దమతున్నట్లు రాష్ట్రపంచాయతీరాజ్ చాంభర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ తెలిపారు. ప్రభుత్వం వైఖరికి నిరసనగా రాష్ట్రవ్యాప్తంగా సర్పంచ్‌లు డిసెంబర్ 1 నుండి మలివిడత ఉద్యమాలు చేపడుతున్నట్లు ప్రకటించారు. రాష్ట్రంలో పంచాయతీరాజ్ పరిధిలో సర్పంచ్‌ల నిధులు లేమితో ఇబ్బందులు పడుతున్నామని, ఈ దుస్థితికి కారణంగా రాష్ట్రప్రభుత్వమని దుయ్యబట్టారు. శనివారం ఉదయం తిరుపతిలోని ఓ హోటల్‌లో రాష్ట్రపంచాయతీరాజ్ ఛాంబర్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సర్పంచ్‌ల సంఘం రాష్ట్రకమిటీ సమావేశాలు ప్రారంభమయాయయి. ఈ సందర్భంగా పంచాయతీరాజ్ చాంభర్ రాష్ట్ర అధ్యక్షుడు వైవిబి రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రంలోని 12,918 గ్రామాల్లో ఉన్న 3.50కోట్ల మంది గ్రామీణ ప్రజలు ప్రస్తుతం తాగునీరు ,రోడ్లు, డ్రైనేజీ, వీధిలైట్లు,పారిశుధ్యం తదితర సమస్యలు తీవ్రమయ్యాయన్నారు. ప్రజలు తీవ్ర ఇబ్బందులుకు గురవుతున్నారని, గ్రామాలు దుస్థితికి చేరుకుంటున్నాయన్నారు. రాష్ట్రప్రభుత్వం రాజ్యాంగబద్దంగా గ్రామపంచాయతీలకు,సర్పంచ్‌లకు ఇవ్వాల్సిన తనవంతు వాటా నిదులు ఇవ్వకపోగా కేంద్రప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సంఘం నిధులు సుమారు 8,629కోట్ల రూపాయలు తన సొంత పథకాలకు వాడుకుందని, దీంతో నిధులు లేక సర్పంచ్‌లు గ్రామాలలో అభివృద్ధి పనులు చేయలేకపోతున్నారన్నారు. వైసిపి ప్రభుత్వం సర్పంచులను ఉత్సవ విగ్రహాలుగా మార్చివేశారని తీవ్రంగావిమర్శించారు. నిధులు, అధికారాల సాధనకు రాజకీయాలకతీతంగా రాష్ట్రంలోని 12,918మంది సర్పంచ్‌లు ఐక్యంగా డిమాండ్ల సాధనకు ఉద్యమించాలని నిర్ణయించారు. డిసెంబర్ 1వతేదీ నుండి సర్పంచులందరూ రెండవ దశ ఉద్యమానికి శ్రీకారం చుట్టాలని అన్ని పార్టీల సర్పంచ్‌లకు పిలుపునిస్తున్నామని రాజేంద్రప్రసాద్ తెలిపారు. రెండు రోజులు జరిగే ఈ సమావేశంలో తొలిరోజు సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వానపల్లి లక్ష్మి ముత్యాలరావు, ప్రధాన కార్యదర్శి బిర్రు ప్రతాప్‌రెడ్డి, రాష్ట్రంలోని అన్ని జిల్లాల సర్పంచులు, సంఘాలకు చెందిన రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం ప్రధాని మోడీ తిరుమల రాక

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండలవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రధాని నరేంద్రమోదీ నేటి సాయంత్రం తిరుమలకు వస్తున్నారు. రెండురోజుల పర్య



టనలో భాగంగా తిరుమల,తిరుపతి వ్యాప్తంగా పోలీసు ఉన్నతాధికారులు కఠిన ఆంక్షలు విధించారు. తిరుమలలో పూర్తిగా ఆలయం పరిసరాలు, పద్మావతి అతిధిగృహాల ప్రాంతం భద్రత సిబ్బంది ఆధీనంలోకి తీసుకున్నారు. శనివారం ఉదయం నుండి తిరుమల ఘాట్ రోడ్లు, తిరుమల ఆలయం పరిసరాలు, పద్మావతి అతిధిగృహాల ప్రాంతం జల్లెడపడుతున్నారు. నిఘాను తీవ్రతరం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొనేందుకు వచ్చిన ప్రధాని మోడీ ≫2



శనివారం మీడియా సమావేశంలో వివరాలను వెల్లడిస్తున్న పోలీస్ కమిషనర్ రవిశంకర్

## బోట్లు దగ్ధం ఓ సిగరెట్ వల్లనే..

### వీడిన ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాదం మిస్టరీ, నిప్పు రవ్వలు వలను తాకి ఆపై ఇంజన్‌కు వ్యాప్తి

### సిసి ఫుటేజీను బయటపెట్టిన పోలీసులు, వాసుపల్లి నాని అలియాస్ దొంగకోళ్లు అరెస్టు

### మీడియా సమావేశంలో వివరాలను వెల్లడించిన పోలీస్ కమిషనర్ రవిశంకర్

**విశాఖ క్రైం - ప్రభాతవార్త:** గంటకో కోణం..రోజుకో మలుపు తిరిగిన విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసు మిస్టరీ ఎట్టకేలకు వీడింది. కారణం చిన్నదైనా జరిగిన నష్టం కోట్లలో తేలింది. సిగరెట్ తాగి నిర్లక్ష్యంగా పక్క బోటులో పడేయడమే అగ్నిప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలను శనివారం మధ్యాహ్నం పోలీస్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యన్నార్ డీసీపీ-2 ఆనందరెడ్డి ఇతర అధికారులతో కలిసి వివరాలను తెలిపారు. **చిన్నపాటి నిర్లక్ష్యమే కొంప ముంచింది:** చెంగలరావుపేట బజార్, ఉప్పాడ గ్రామానికి చెందిన వాసుపల్లి నాని అలియాస్ దొంగకోళ్లు అలియాస్ బంటి ఆరేళ్లుగా బోటులో వాచ్‌మెన్‌గా పనిచేస్తున్నాడు. ఈ మేరకు ఈ నెల19న సాయంత్రం 6.30గం. అతడి ≫2

## 5 వర్సిటీలకు ఇన్‌ఛార్జ్ విసిలు

### ప్రభుత్వం నిర్ణయం

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో అయిదు విశ్వవిద్యాలయాలకు ఇన్‌చార్జీ ప్రతిపాదికన ఐదు వైస్ చాన్సలర్లను ప్రభుత్వం నియమించింది.ప్రస్తుతం ఆయా విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న వైస్ చాన్సలర్లు పదవి కాలం ముగియడంతో ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది.రెగ్యూలర్ విసిలను నియమించేందుకు ప్రభుత్వం ఇప్పటికే ప్రకటన ఇచ్చింది. ఆ మేరకు వచ్చిన దరఖాస్తులను ప్రభుత్వ పరిశీలిస్తుంది. రాష్ట్ర విద్యామంత్రి హృదయ సంబంధ వైద్యచికిత్స చేయించుకోవడం కుడా వీసీల ఎంపికకు అనుకొని అవాంతరంగా చెబుతున్నారు. ఈ క్రమంలో ప్రస్తుతం ఉన్న విసిల పదవి కాలం ముగుస్తుండటంతో ఇన్‌చార్జీలను నియమించింది.పద్మావతి మహిళా విశ్వవిద్యాలయం వీసీగా భారతీని, ద్రవిడ్ విశ్వవిద్యా లయానికి ఇన్‌చార్జిగా నియమించారు. ఆంధ్ర విశ్వవిద్యాలయానికి రెక్టార్ సమత, శ్రీవెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి విక్రమసింహాపురి విశ్వవిద్యాలయం వీసీ సుందరవల్లిని, శ్రీకృష్ణ దేవరాయ విశ్వవిద్యాలయానికి యోగి వేమన విశ్వవిద్యాలయం వీపీ చింతా సుధాకర్‌ను, రాయలసీమకు డాక్టర్ అబ్దుల్ హక్ ఉరూ వర్శిటీ వీసీ ఫజుల్ రహ ్మన్‌ను ఇన్‌చార్జీలుగా నియమించారు.త్వరలోనే ఈ విశ్వవిద్యాలయాన్నింటికి పూర్తి స్థాయి వైస్ చాన్సలర్లను నియ మించే దిశలో ఏపీ ప్రభుత్వ ఉన్నత విద్యాశాఖ చర్యలు చేపట్టింది.





శనివారం సబ్బవరం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన బహిరంగసభలో మాట్లాడుతున్న స్పీకర్ తమ్మినేని సీతారాం. సభకు హాజరైన అశేష జనవాహిని

# రాష్ట్రంలో 5% తగ్గిన పేదరికం

### యేటా 36 బటన్‌లను నాలుగున్నరేళ్లుగా నొక్కుతున్న జగన్: స్పీకర్ తమ్మినేని

### మహిళలను వెన్నుపోటు పొడిచిన బాబు: డిప్యూటీ సిఎం బూడి

### పెందుర్తిలో సాగిన సామాజిక సాధికార బస్సుయాత్ర

**విశాఖపట్నం, నవంబర్ 25, ప్రభాతవార్త:** ఉత్తరాంధ్రలో అత్యంత ఉత్సాహంతో సాగుతున్న సామాజిక సాధికార బస్సుయాత్రకు శనివారం పెందుర్తి నియోజకవర్గంలో అశేష జనవాహిని మధ్య అపూర్వ స్వాగతం లభించింది. నియోజకవర్గం పరిధిలోని పెందుర్తిలో నూతనంగా నిర్మించిన పాలిటెక్నిక్ కాలేజీ నూతన బ్లాక్‌ను డిప్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి ఎంపీ సత్యవతి, ఎమ్మెల్యే అదీప్ రాజు కలిసి ప్రారంభించారు. అనంతరం బైక్ ర్యాలీతో స్వాగతంతో సబ్బవరం జంక్షన్‌లో జరిగిన బహిరంగ సభకు చేరుకుంది. స్పీకర్ తమ్మినేని సీతారాం, ఉపముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు, ఎంపీలు నందిగాం సురేష్, భీశెట్టి సత్యవతి, ఎమె ్మల్యే అదీప్‌రాజు, కరణం ధర్మశ్రీ గొల్ల బాబూరావు పెట్ల ఉమాశంకర్ గణేష్‌భారీ బహిరంగ సభకు హాజరయ్యారు. పార్లమెంట్ సభ్యులు నందిగాం సురేష్ మాట్లాడుతూ రాష్ట్రానికి దిక్సూచిగా ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, బీసీలు నిలవాలన్నది సీఎం జగన్ సంకల్పమని, బడుగుల రాజ్యంగా రాష్ట్రాన్ని నిలుపుతున్నారని పేర్కొన్నారు. దళిత మహిళలను హోం మంత్రి చేయడంతో పాటుగా ఐదుమంత్రి పదువులు ఇచ్చి గౌరవం ఇచ్చారన్నారు. మహిళలకు 50శాతం రిజర్వేషన్లు కేంద్రం ఇటీవల అమలకు నిర్ణయం తీసుకుంటే, సీఎం జగన్ అధికారంలోకి రాగానే మహిళలకు ప్రాధాన్యతను ఇచ్చారన్నారు. జగన్ చేస్తున్న పాలనను చంద్రబాబు జీర్ణించుకోలేకపోతున్నాడని, వెనుకబడిన వర్గాలపై ఆయన పెత్తన చేస్తే, జగన్ మాత్రం చేయూతనిచ్చి అండగా నిలుస్తున్నారన్నారు. వచ్చే ఎన్నికల్లో సైకిల్ గుర్తు గల మరో పార్టీ కూడా పోటీ చేస్తుండటంతో చంద్రబాబు కు సైకిల్ గుర్తు ఉంటుందో లేదో తెలియని పరిస్థితి ఉందని ఎద్దేవా చేశారు. జగన్ సంక్షేమ పథకాలు అమలు చేస్తే రాష్ట్రం అప్పులు పాలవుతోందని ఆరోపించారని, మరి ఇప్పుడు గ్యారంటీలంటూ ఎలా హామీలు ఇస్తున్నారని ప్రశ్నించారు. ఐక్యరాజ్యసమితిలో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్ర దళిత పిల్లలకు మాట్లాడే అవకాశం వచ్చిందంటే అది జగన్ చలువేనని కొనియాడారు. రాష్ట్రంలో పేదరికం 12 శాతం ఉండగా, ఇవాళ 5 శాతానికి తగ్గిందంటే దానికి కారణం జగన్ పాలన మాత్రమే కారణమని, 15 ఏళ్లు సీఎం గా చేసిన చంద్రబాబు హయాంలో కనీసం ఒక్క శాతమైనా తగ్గిందా అని ప్రశ్నించారు. పేదల ఆకలి, కష్టం తెలిసిన నేత జగన్ అని, ఒక తరం కాదు ఒక చరిత్ర సాగాలంటే మళ్లీ సీఎం జగన్ కావాల్సి అవసరం ఉందని ఉద్ఘాటించారు. అనకాపల్లి ఎంపీ సత్యవతి మాట్లాడుతూ 17 కొత్త మెడికల్ కాలేజీలు రాష్ట్రంలో ఏర్పాటు చేసి దేశంలో ఎక్కడా లేని విధంగా వైద్య విద్య రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని వివరించారు. వైఏపీ నీడ్స్ జగన్, వై నాట్ 155 వంటి నినాదాలపై ప్రజలు ఆలోచన చేసి ప్రజల చల్లని దీవెనలు జగన్‌కి ఇచ్చి మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. డిప్యూటీ సీఎం బూడి ముత్యాలనాయుడు మాట్లాడుతూనాలుగున్నరేళ్లుగా సీఎం జగన్ స్థిరంగా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ అభివృద్ధి చేస్తున్నారన్నారు.రాష్ట్రంలో ప్రజలంతా సుఖంగా, సంతోషంగా ≫2

## 9 పాలిటెక్నిక్‌లకు ఎన్‌బిఎ గుర్తింపు

### రెండునెలల్లో మరో 11 కాలేజీలకూ అవకాశం

**విజయవాడ,నవంబరు 25,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో మరో తొమ్మిది ప్రభుత్వపాలిటెక్నిక్‌లకు నేషనల్ బోర్డు ఆఫ్ అక్రిడిటేషన్(ఎన్‌బిఎ) గుర్తింపు లభించిందని రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి శాఖ కార్యదర్శి సురేష్‌కుమార్ తెలిపారు. రాష్ట్రంలోని ప్రభుత్వ పాలిటెక్నికలన్నింటికి ఎన్‌బిఎ గుర్తింపు కోసం సాంకేతిక విద్యాశాఖ చేస్తున్న ప్రయత్నాలు సత్ఫలితాలను ఇస్తున్నాయని తెలిపారు.శనివారం ఇందుకు సంబంధించిన



సురేష్‌కుమార్,నాగరాణి

వివరాలను ఆయన రాష్ట్ర సాంకేతిక విద్యాశాఖ కమీషనర్ చదలవాడ నాగరాణితో కలిసి మీడియాకు విడుదల చేసారు.అన్ని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు ఎన్‌బిఎ గుర్తింపు లభించిందన్నారు.గుర్తింపు లభించిన వాటిలో 17 ప్రోగామ్స్‌కు ఎన్‌బిఎ ప్రాధాన్యతను ఇచ్చిందన్నారు. అన్ని ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు ఎన్‌బిఎ గుర్తింపు ఒక కార్యచరణ ప్రణాళికను అమలు చేస్తామన్నారు.పాలిటెక్నిక్ విద్యను అంతర్జాతీయ స్థాయి ప్రమాణాల మేరకు నిర్వహించాలన్న సీఎం జగన్ ఆదేశాలను క్రియాత్మకంగా అమలు చేస్తున్నామన్నారు. ప్రభుత్వ లక్ష్యసాధనలో దిశలో ముంద ≫2



గన్నవరం ఎయిర్‌పోర్టులో ప్రియాంక గాంధీకి స్వాగతం పలుకుతున్న కాంగ్రెస్ నేతలు

# ప్రియాంక గాంధీకి ఘన స్వాగతం

**విజయవాడ, నవంబరు25, ప్రభాతవార్త :** తెలంగాణ ఎన్నికల ప్రచారంలో పాల్గొని తిరిగి ఢిల్లీకి తిరిగి వెళుతున్న క్రమంలో అక్కడినుండి గన్నవరం ఎయిర్‌పోర్టుకు చేరుకున్న ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధికి కాంగ్రెస్ నేతలు ఘన స్వాగతం పలికారు. శనివారం ఏపిసిసి అధ్యక్షులు గిడుగు రుద్రరాజు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ ప్రముఖ నేతలు మాజీ కేంద్రమంత్రి జెడి శీలం,కార్యనిర్వహక అధ్యక్షులు సుంకర పద్మశ్రీ, జంగాగౌతం, విజయవాడ పార్టీ అధ్య క్షులు నరహరశెట్టి నరసింహారావు, పిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఆర్ శ్రీరామమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నేటి సాయంత్రం ప్రధాని మోడీ తిరుమల రాక

≫ తిరుమలేశుని దర్శనానికి విచ్చేయడం, ప్రస్తుత పరిస్థితుల్లో భద్రత కూడా మరింత బలోపే తం చేసి పూర్తిగా భద్రత వలయంలోనే పర్యటన సాగనుంది. ఇప్పటికే ఎన్ఎస్‌జి ఐజి, రాష్ట్ర అదనపు డిజి శరత్‌బాబ్జి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురంరేంజి డిఐజి ఆర్ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుపతిజిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, టిటిడి విజిలెన్స్ బలగాలు పూర్తిగా భద్రతలో నిమగ్నమయ్యాయి. ప్రధాని రెండు రోజుల పర్యటన పూర్తిగా కేంద్ర ఇంటిలెజెన్స్ వర్గాలు, ఎన్ఎస్‌జి కమాండోల పహరాలోనే సాగనుంది. తిరుమల ఆలయం పరిసరాల్లో కూడా పరిమితంగానే అనుమతినిస్తున్నారు. మీడియాకు కూడా ఆంక్షలు ఉంటున్నాయి.

# ఆర్టీసీ ఉద్యోగుల పెన్షన్ ఆప్షన్ ఎంపికకు డిసెంబరు 4దాకా గడువు

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో ఆర్టీసీ ఉద్యోగులకు పెన్షన్ ఆప్షన్ ఎంపికకు సంబంధించి ఆ సంస్థ యాజమాన్యం గడువును పెంచింది. వాస్తవానికి ఈ గడువు ఈ నెల 27వ తేదితో ముగియవలసి ఉంది,అయితే సంస్థ యాజమాన్యం ఇందుకు మరో వారం రోజుల గడువు ఇవ్వాలని నిర్ణయించింది.ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వం ఉద్యోగుల్లో రాష్ట్ర ప్రభుత్వం విలీనం చేసింది.ఈ క్రమంలో ఆర్టీసీ ఉద్యోగులు ఈపీఎఫ్-95లో కొనసాగుతారా ?, కాంట్రిబ్యూటరి పెన్షన్(సీపీఎస్) పరిధిలో చేరతారా నిర్ణయించుకోవాలని యాజమాన్యం కోరింది.ఇందుకు సంబంధించి ఆప్షన్ ఎంపిక చేసుకోవడానికి ఈ నెల 27వ తేది వరకు గడువు ఇచ్చింది.

ఫించను ఎంపిక నిర్ణయంపై ఉద్యోగులకు అనేక సందేహాలు ఉన్నాయి.అందువలన ప్రస్తుతం ఆప్షన్ ఎంపిక ప్రక్రియను వాయిదా వేయాలని ఆర్టీసీ కార్మిక సంఘాలు కోరుతున్నాయి.ఈ క్రమంలో ఆప్షన్ ఎంపికకు ఆర్టీసీ యాజమాన్యం డిసెంబర్4 వరకు వాయిదా వేసింది.

# భారీగా గ్రీన్‌ఎనర్జీ ప్లాంట్లు

≫ యానికి అందిస్తామని రైతులకు మనం చెప్పిన పరిస్థితులకు అనుగుణంగా చర్యలు ఉండాలన్నారు. ఉచిత విద్యుత్తు,మీటర్లు ఏర్పాటుకు సంబంధించి అన్ని స్థాయిల విద్యుత్తు శాఖాధికారుల్లో స్పష్టమైన అవగాహన ఉండాలన్నారు.10వేల మెగా వాట్ల సోలార్ విద్యుత్తు ప్లాంటు ఏర్పాటు చేస్తున్నామన్నారు.ఈ పనులు వేగవంత కావాలన్నారు.పవన విద్యుత్తును వినియోగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు.తద్వారా వ్యవసాయానికి ఎటువంటి ఆటంకం తలెత్తకుండా విద్యుత్తును అందుబాటులోకి తీసుకుని వస్తున్నామన్నారు,రైతులకు గత ప్రభుత ్వం విద్యుత్తు రాయితీని భారీ మొత్తంలో పెండింగ్ పెట్టిందన్నారు.తమ ప్రభుత్వం రూ.8655కోట్లు విద్యుత్తు రాయితీలను రైతులకు చెల్లించిందన్నారు.పగటి పూట నాణ్యమైన విద్యుత్తును తొమ్మిదిగంటల పాటు,నిరంతరాయంగా సరఫరా చేయడం కోసమే మీటర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.ఈ విషయంపై రైతులకు అధికారులు అవగాహన కలిగించాలన్నారు.దీని వలన క్షేత్ర స్థాయిలో లోపాలు చోటుచేసుకుంటే గుర్తించవచ్చునన్నారు.ఉచిత సరఫరా,మీటర్లు అమరిక తదితరంశాలపై రైతులకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగించాలని అధికారులను ఆదేశించారు. 10వేల మోగా వాట్ల సౌర్యవిద్యుత్తు ప్లాంట్లు ఏర్పాటుకు సంబందించిన ప్రణాళిక,ఏర్పాట్లు చురుగ్గా ముందుకు సాగాలన్నారు.మనం ఒక పథకాన్ని ప్రకటించిన తరువాత కార్యచరణలో జాప్యం ఉండకూడదన్నారు. గత ప్రభుత్వం రైతులకు రాత్రి సమయాల్లోవ్యవసాయ అవసరాలకు విద్యుత్తును సరఫరా చేస్తామ్తని ప్రకటించి అందుకు విరుద్దంగా వ్యవహరించిందన్నారు.చిన్న,మధ్య తరహా రైతులకు 1.5లక్షల పంప్‌సెట్లు ఇవ్వాలని నిర్ణయం తీసుకున్నట్లు వివరించారు.దీని వలన మూడు లక్షల రైతులు ప్రయోజనం పొందుతారని అంచనా అన్నారు.5లక్షల ఎకరాలకుసాగునీరు అందుతుందన్నారు.బోర్ వేయాలని ఏ రైతు దరఖాస్తు చేసినా,ఎప్పుడు ఆ బోర్ వేస్తామన్నది స్పష్టంగా చెప్పాలన్నారు.అందుకోసం ఎస్ఓపీ ఖరారు చేయాలన్నారు.ఇచ్చిన తేదిని ఖచ్చితంగా బోరు వేయాలన్నారు.ఆ తేదీ మాత్రం ఎట్టి పరిస్థితుల్లోను తప్పిపోకూడదన్నారు.

# బోట్లు దగ్ధం ఓ సిగరెట్ వల్లనే..

≫ మామ అల్లిపల్లి సత్యంతో కలిసి మద్యం తాగడానికి హార్బర్‌కు వచ్చారు. అల్లిపల్లి వెంకటేష్ అనే వ్యక్తి కి చెందిన 887 నంబర్ బోటులో మద్యం తాగి చేపల ఫ్రై చేసుకుని పార్టీ చేసుకున్నారు. ఆ తర్వాత సిగరెట్ తాగి పక్కన ఉన్న 815 బోట్లపై పడేశారు. దీంతో సిగరెట్ నిప్పు రవ్వలు నైలాన్ తాడుతో చేసిన వలకు అంటుకుని, ఆ తర్వాత ఆ బోటు ఇంజన్‌కు విస్తరించాయి. దీంతో అగ్ని కీలలు మిగిలిన బోట్లకు వ్యాపించాయి. అది గమనించిన మామ అల్లుడు మెల్లగా షిపింగ్ హార్బర్ నుంచి జారుకున్నారు.ఈ అగ్నిప్రమాదంలో 30బోట్లు పూర్తిగా కాలిపోగా, 19 బోట్లు పాక్షికంగా కలిపోయాయి.

**సిసి ఫుటేజ్ ద్వారా నిందితుల గుర్తింపు..ఒకరు అరెస్ట్:** విశాఖ ఫిషింగ్ హార్బర్ బోట్ల అగ్నిప్రమాదం కేసులో సీసీ ఫుటేజ్ ద్వారా పోలీసులు నిందితులను గుర్తించారు.సుమారు 50కు పైగా సీసీ కెమేరాలు పరిశీలించారు. ఈ మేరకు సీసీ ఫుటేజ్‌లో ఇద్దరు హార్బర్ నుంచి బయటకు వచ్చినట్లు గుర్తించారు. ఈ క్రమంలో ఆరా తీస్తే నాని పాత్ర బయటపడింది. నిందుతుడు సిగరేట్ విసిరివెయ్యడంతో వలలకు నిప్పు అంటుకున్న తర్వాత మొదట పొగలు మాత్రమే వచ్చాయి. ఆ సమయంలో గాలులు బలంగా వీయడంతో మంటలు త్వరగా వ్యాపించాయి. నిందితులు ఉదయం నుంచి మద్యం తాగులూ ఉండడంతో నిర్లక్ష్యంగా వ్యవహరించి అగ్నిప్రమాదానికి కారకులయ్యారని, విచారణలో నిందితులు నేరం అంగీకరించారని సీపీ రవిశంకర్ చెప్పారు. ఈ మేరకు నిందితులు వాసుపల్లి నాని అలియాస్ దొంగ కోళ్ల అలియాస్ బంటిపై ఐపీసీ సెక్షన్ 437, 438, 285 ప్రకారం కేసు నమోదు చేశారు.

**పలువురు అనుమానితులను విచారించిన పోలీసులు:** విశాఖ ఫిషింగ్ హార్బర్ అగ్నిప్రమాద కేసులో పలువురు అనుమానితులను పోలీసులు విచారించినట్లు సీపీ రవిశంకర్ అన్నారు. ముందుగా విమర్శలు ఎదుర్కొన్న యూట్యూబర్ నానితో పాటు మరికొంత మందిని అదుపులోకి తీసుకుని విచారించామని సీపీ రవిశంకర్ చెప్పారు. అయితే ప్రాథమిక సమాచారం మేరకు కేవలం విచారణలో భాగంగానే యూట్యూబర్ నానిని తీసుకువచ్చామని, విచారణలో అతడి ప్రమేయం లేదని తేలడంతో జరగకుండా అన్ని శాఖ సహకారంతో చర్యలు చేపడుతున్నామని, కమాండ్ కంట్రోల్ ద్వారా హార్బర్‌ను మానిటర్ చేస్తామని సీపీ తెలిపారు.

# 9 పాలిటెక్నిక్‌లకు ఎన్‌బిఎ గుర్తింపు

≫డుగు వేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి ఆలోచనల మేరకు మన ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల్లో అత్యున్నత ప్రమాణాలు అమలు చేయడం జరుగుతుందన్నారు.దీని వలన మన విద్యార్థులకు విద్యను పూర్తి చేసిన వెంటనే ఉపాధి లభిస్తోందన్నారు.రాష్ట్రంలో తొలిదశలో 41ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు ఎన్‌బిఎ కోసం ప్రయత్నించగా 18కి ఎన్‌బిఎ గుర్తింపు లభించిందన్నారు.మిగిలిర 46 ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలల్లో 43 సంస్థలకు 2024-25 విద్యా సంవత్సరంలో ఎన్‌బిఎ గుర్తింపు లబిస్తోందన్న ఆశాభావం వ్యక్తంచేసారు.చదలవాడ నాగరాణి తెలిపిన వివరాలను అనుసరించి రాష్ట్రంలో11 ప్రభుత్వ పాలిటెక్నికల్ కళాశాలలకు మరో రెండునెలల్లో ఎన్‌బిఎ గుర్తింపు లభిస్తుందన్నారు.



# తేజస్ యుద్ధ విమానంలో ప్రధాని

**బెంగళూరు,నవంబరు 25 :** బెంగుళూరులో ప్రధాని నరేంద్ర మోడీ ఇవాళ తేజస్ యుద్ధ విమానంలో విహరించారు. బెంగుళూరులో హెచ్ఏఎల్ సెంటర్‌కు ఇవాళ ప్రధాని వెళ్లారు. అక్కడ తయారీ అవుతున్న యుద్ధ విమానాలు, హెలీకాప్టర్ల గురించి తెలుసుకున్నారు. తేజస్‌తయారీకేంద్రాన్ని కూడా అయన విజిట్ చేశారు.పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో డెవలప్ చేసిన తేజస్‌లో ఆయన ట్రిప్ వేశారు. బెంగళూరులో ఉన్న హెచ్ఏఎల్ కంపెనీని ఆయన విజిట్ చేశారు.

రకరకాల ఫైటర్ జెట్ల తయారీ గురించి తెలుసుకున్నారు.యుద్ధ విమానాల ఉత్పత్తి కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. తేజస్ తయారీ గురించి కూడా తెలుసుకున్నారు. హిందుస్తాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ సంస్థ .. తేజస్ యుద్ధ విమానాలను తయారు చేస్తున్నది. లైట్ కుంబాట్ వాటికి గుర్తింపు ఉన్నది. అమెరికాకు చెందిన జీఈ ఏరోస్పేస్ సంస్థతో హిందూసాన్ సంస్థ ఒప్పందం కుదుర్చుకున్నది తేజస్ విమానాలకు చెందిన మాక్3 ఇంజిన్లను హెచ్ఏఎల్ ఉత్పత్తి ఒప్పందం కుదుర్చుకున్నది తేజస్ వినాలకు చెందిన మాక్-3 ఇంజిన్లను హెచ్ఏఎల్ ఉత్పత్తి చేస్తోంది. తేజస్ యుద్ధ విమానంలో సక్సెస్ ఫుల్‌గా ఎగిరినట్లు ప్రధాని మోడీ తెలిపారు. ఆయన తన ఎక్స్ అంకౌంట్‌లో విషయాన్ని పోస్టు చేసారు. స్వదేశీ సామర్థ్యాన్ని పెంచాలన్న తన నమ్మకానికి బలం చేకూరిందన్నారు. భారత్ సత్తాపట్ల గర్వంగా ఉందన్నారు.

# బిసిల రాజ్యాధికారం బిజెపితోనే సాధ్యం

## అవినీతి రహిత తెలంగాణ కోరుకుందాం

## నిరంకుశ పాలనను తరిమి కొట్టాలి

## తెలంగాణలో డబుల్ ఇంజన్ సర్కార్ ఏర్పాటు చేయాలి

## జనసేన అధినేత పవన్ కల్యాణ్

**తాండూరు, నవంబరు 25, ప్రభాతవార్త :** బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమని జనసేన అధినేత పవన్ కళ్యాణ్ అన్నారు. శనివారం తాండూరులో జనసేన బీజేపీ ఉమ్మడి అభ్యర్థి నేమూరి శంకర్‌గౌడ్ నేతృత్వంలో నిర్వహించిన ఎన్నికల ప్రచార కార్యక్రమానికి జనసేన అధినేత పవన్ కళ్యాణ్ హాజరై ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలో అవినీతి రహిత పాలన కోరుకుందామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీతో పాటు జనసేన పార్టీ సేవలు ఎంతో అవసరమని అన్నారు. తనకు జన్మనిచ్చిన రాష్ట్రం ఆంధ్ర అయితే, పునర్జన్మనిచ్చింది తెలంగాణ అని అన్నారు. తెలంగాణ ప్రజల రుణం తీర్చుకునే సమయం ఆసన్నమైందన్నారు. తెలంగాణలో బీసీ బిడ్డను సీఎంగా చూడాలని బీజేపీ కోరుకుంటుందని.. బీజేపీ ఎజెండాలో తాను ఒకడినని చెప్పుకొచ్చారు. బీసీలకు రాజ్యాధికారం దక్కాలన్నది నా చిరకాల కోరిక అన్నారు. బీసీల రాజ్యాధికారం బీజేపీతోనే సాధ్యమన్నారు. తెలంగాణలో బీజేపితో పాటు జనసేన అభ్యర్థులను గెలిపించుకుంటామని తెలిపారు. డబుల్ ఇంజన్ సర్కార్తోనే తెలంగాన రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని, బీసీలకు సరైన గౌరవం దక్కుతుందన్నారు. ప్రధాని నరేంద్ర మోడి తెలంగాణలో బీసీని ముఖ్యమంత్రి చేస్తానని హామీ ఇచ్చారని, ఇప్పటికే 31 రాష్ట్రాలలో బీసీలనే ముఖ్యమంత్రుగా, కేంద్ర మంత్రులుగా నియమించారని గుర్తుచేశారు. గద్దర్‌తో కలిసి సామాజిక తెలంగాన సాధించాలనుకున్నానని, గద్దర్ తన ఆశయాలు నెరవేరే క్షణం ఇపుడు సాకారం అవ్వబోతుందని అన్నారు. తెలంగాణ తన గుండెచప్పుడు అని.. అందుకే జనసేన పార్టీని తెలంగాణ కేంద్రంగా ప్రారంభించానని తెలిపారు. రౌడీలను, ఫ్యాక్షనిజాలను ఎదుర్కొంటున్న తాను తెలంగాణ ప్రజల కోసం ఎంతకైనా సిద్దమేనని అన్నారు. అభిమాన నాయకుడు మోడీ దేశాన్ని ఆర్థిక శక్తిగా తీర్చి దిద్దుతున్నాడని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నిరంకుశ పాలన తరిమి కొట్టాలని పిలుపునిచ్చారు. బీజేపీ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. తాండూరులో బీజేపీ జనసేన ఉమ్మడి అభ్యర్థిని గెలిపించుకొని అభివృద్ధి సాధించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి యు.రమేష్‌కుమార్, రాష్ట్ర నాయకురాలు జయశ్రీ, ఆయా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అబిమానులు పాల్గొన్నారు.

# బంగాళా ఖాతంలో అల్పపీడనం

**విజయవాడ,నవంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళా ఖాతంలో దక్షణ అండమాన్ పరిసర ప్రాంతాల్లో శనివారం ఉపరితల ఆవర్తనం ఏర్పడే అవకాశాలు స్పష్టంగా కన్పిస్తున్నాయని విజయవాడ(అమరావతి) వాతావరణ కేంద్రం అధికారులు వెల్లడించారు.ఇది ఆదివారం నాటికి అల్పపీడనంగా మారే అవకాశం ఉంది.ఇది క్రమంగా పశ్చిమ- వాయవ్యదిశగా కదులుతూ బుధవారం నాటికి ఆగ్నేయ బంగాళా ఖాతంలో వాయుగుండంగా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు అంచనా వేస్తున్నారు.ఈ క్రమంలో రాష్ట్రంలో దిగువ ట్రోపో ఆవరణలో తూర్పు గాలులు వీస్తున్నాయని తెలిపారు.ఈ గాలుల ప్రభావం తీవ్రంగా ఉంటుందంటున్నారు.వీటి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా రాబోయే రెండు రోజులుల్లో వానలు పడే అవకాశాలు ఉన్నాయి. తేలికపాటి నుంచి ఓ మోస్తరుగా ఈ వర్షాలు కురిసే అవకాశం ఉంది,

# లోయలో పడిన టిప్పర్

≫ఎంపీ రమేష్ చంద్ర మజ్జి చిత్రకొండ ఆసుపత్రికి వెళ్లి తీవ్ర గాయాలపాలైన క్షతగాత్రులను పరామర్శించారు. వారికి మెరుగైన వైద్యం అందించాలని అక్కడి ఆసుపత్రి వైద్యులను సూచించారు. ఈ ఘటనపై ఒడిశా ముఖ్యమంత్రి నవీన్ పట్నాయక్ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తంచేశారు. క్షతగాత్రలుకు మెరుగైన వైద్యం అందించడంతో పాటు మృతుల కుటుంబాలకు పరిహారం అందించి ఆదుకోవాలని అధికారులను ఆయన ఆదేశించారు. అనంతరం ఒక్కో మృతుల కుటుంబానికి మూడు లక్షల రూపాయల పరిహారాన్ని ఒడిస్సా ప్రభుత్వం ప్రకటించింది. మృతులు అంతా నవంగపూర్ జిల్లా కొనసాగుమాడా గ్రామ వాసులుగా తెలిసింది.

# రాష్ట్రంలో 5 శాతానికి తగ్గిన పేదరికం

≫ ఉన్నారంటే దానికి కారణం జగన్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సామాజిక సాధికారత అని పేర్కొన్నారు. మామను వెన్నుపోటు పొడిచి అధికారంలోకి వచ్చినట్లే, రైతులను, మహిళలను చంద్రబాబు మోసం చేశాడని, సీఎం జగన్ మాత్రం ఇచ్చిన మాటకు కట్టుబడి రుణాల మాఫీలు చేపట్టారని, అవ్వా తాతలకు పెన్షన్ దఫదఫాలుగా పెంచుతూ వస్తుండగా, వచ్చే జనవరి నుంచి రూ.3 వేల పింఛన్ సగర్వంగా అందుకోబోతున్నారని పేర్కొన్నారు. ఇప్పుడు ఆదరిస్తున్న జనమే వచ్చే ఎన్నికలకు జగన్ సైన్యమని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సబ్బవరం జంక్షన్‌లో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభకు హాజరైన జన ప్రభంజనాన్ని ఉద్దేశించి స్పీకర్ తమ్మినేని సీతారాం మాట్లాడుతూ, సామాజిక సాధికార యాత్ర ప్రతిపక్షాలకు కలవరం కలిగిస్తూ గుండెల్లో రైళ్లు పుట్టిస్తోందన్నారు. పేదరికం విద్య, వైద్యం, వ్యవసాయానికి, సంక్షేమానికి అనర్హత కారాదని జగన్ ఆనాడు సంకల్పించారని తెలిపారు. ప్రతీ సంవత్సరం 36 బటన్‌లు నొక్కి అవినీతి లేకుండా ప్రజలకు లబ్ధి చేకూరుస్తున్నారని, అందుకు ప్రతిగా వచ్చే ఎన్నికల్లో ఒక్కసారి ఫ్యాన్ గుర్తుపై బటన్ నొక్కి జగన్ రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు. విశాఖ పాలనా రాజధానిగా సీఎం జగన్ ప్రకటించిన తర్వాత ప్రపంచ దిగ్గజ సంస్థలు ఉత్తరాంధ్ర ప్రాంతంలో పెట్టుబడులు పెట్టేందుకు ముందుకు వస్తున్న విషయాన్ని ప్రజలు గమనించాలని, ఈ ప్రాంతంలో నాగరికతతోపాటుగా వివిధ రంగాల్లో విశేషవృద్ధిని భవిష్యత్తులో సాధించగలుగుతామన్నారు. ప్రభుత్వవిప్, చోడవరం ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ, పెందుర్తిలో జరుగుతున్న సామాజిక సాధికార యాత్ర వచ్చే ఎన్నికల్లో సాగించే జైత్ర యాత్ర అని అభివర్ణించారు.

## SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:25/11/23

DAY - SINGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 348795
2nd Prize Rs.7000/- 84274
3rd Prize Rs.3500/-
06855 15460 23152 23676 39803
59643 61661 67905 75762 93451
4th Prize Rs.200/-
1983 1990 5764 5869 7150 7202 7659
7827 8845 9952
5th Prize Rs.100/-
0311 0329 1187 1898 2786 2844 6287
8127 8730 9854
6th Prize Rs.50/-
0121 1550 3131 4969 6317 7431 9010
0172 1895 3317 5070 6322 7986 9066
0243 1994 3380 5075 6522 8065 9134
0462 2033 3429 5093 6547 8182 9165
0604 2084 3569 5270 6647 8254 9248
0803 2151 3601 5336 6663 8346 9369
0809 2164 3754 5703 6717 8380 9438
0890 2165 3775 5711 6765 8493 9532
0930 2268 3806 5734 6901 8587 9534
0951 2415 4025 5770 6989 8651 9556
1100 2427 4061 5967 7024 8681
1118 2501 4504 6017 7154 8697
1395 2588 4625 6057 7253 8751
1498 2596 4760 6082 7321 8917
1510 2988 4841 6173 7393 8965

DAY - KUIL SERIES Dr No:214
1st Prize Rs.100000/- 939416
2nd Prize Rs.7000/- 39210
3rd Prize Rs.3500/-
06986 21766 25580 28794 42454
48881 58630 67979 76762 91933
4th Prize Rs.200/-
1317 1859 2122 2888 3281 3723 4159
4874 5619 7202
5th Prize Rs.100/-
0363 1099 1155 1315 1882 3375 6630
7999 9034 9494
6th Prize Rs.50/-
0269 1962 3555 4541 6107 7316 9003
0448 2082 3620 4610 6312 7549 9058
0603 2182 3652 4651 6326 7831 9083
0736 2504 3720 5149 6351 7850 9189
0858 2516 3784 5223 6365 7899 9341
0908 2556 3787 5298 6421 8119 9634
1044 2810 3843 5420 6715 8551 9639
1069 2934 3887 5430 6754 8582 9778
1142 2969 4021 5559 6909 8624 9813
1179 3012 4041 5725 7029 8717 9843
1213 3104 4042 5784 7038 8787
1335 3150 4349 5915 7117 8837
1477 3491 4354 5939 7127 8856
1819 3534 4452 5970 7177 8919
1892 3541 4457 5991 7306 8946

## ROSA DEAR DIAMOND SATURDAY
DrawDate on:25/11/23

DAY - ROSA SERIES Dr No:214
1st Prize Rs.100000/- 755632
2nd Prize Rs.7000/- 38645
3rd Prize Rs.3500/-
00496 11459 26163 42221 45145
46082 51257 56458 66048 66567
4th Prize Rs.200/-
0703 1062 1343 1368 1851 2975 3890
4274 4500 8532
5th Prize Rs.100/-
0293 1450 3971 4214 5155 5196 5364
5518 6784 8222
6th Prize Rs.50/-
0069 1961 3476 4763 6316 7586 9418
0176 2098 3579 4924 6355 7765 9450
0209 2131 3594 5081 6568 8146 9472
0367 2425 3603 5130 6643 8236 9508
0595 2591 3644 5302 6660 8319 9538
0757 2602 3695 5316 6810 8399 9576
0856 2680 3768 5456 6842 8575 9621
0978 2900 3879 5684 7124 8603 9654
1126 2998 3978 5772 7157 8749 9832
1305 3126 4029 5809 7199 8836 9900
1484 3187 4073 5897 7259 9086
1513 3290 4175 6118 7274 9087
1664 3398 4257 6237 7468 9112
1744 3408 4288 6274 7503 9170
1882 3430 4737 6311 7580 9220

DAY - DEAR SERIES Dr No:214
1st Prize Rs.100000/- 172873
2nd Prize Rs.7000/- 96830
3rd Prize Rs.3500/-
01797 18763 22437 23127 40177
40858 48466 57104 70249 91325
4th Prize Rs.200/-
0141 2173 3580 4382 4530 6025 7098
8468 8959 9215
5th Prize Rs.100/-
2517 2548 2797 3734 4264 5242 7404
7910 9274 9439
6th Prize Rs.50/-
0004 1192 3066 4225 5176 6986 8844
0063 1253 3128 4458 5183 7144 8867
0093 1317 3132 4513 5477 7214 9003
0187 1679 3239 4520 5598 7518 9023
0274 1943 3370 4670 5723 7631 9170
0367 2005 3576 4688 5742 7710 9559
0401 2103 3581 4707 5828 7712 9769
0468 2270 3714 4758 5891 7793 9805
0514 2282 3765 4816 6019 7950 9809
0529 2297 3772 4858 6330 7978 9991
0640 2317 3894 4962 6336 8059
0674 2490 3907 5009 6469 8477
0697 2551 3993 5021 6672 8578
0925 2779 4036 5091 6709 8618
1002 2818 4154 5122 6749 8730

## THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:25/11/23

DAY - THANGAM SERIES Dr No:214
1st Prize Rs.100000/- 681114
2nd Prize Rs.7000/- 59203
3rd Prize Rs.3500/-
06478 13034 14491 17869 46441
73408 74293 75482 82896 97549
4th Prize Rs.200/-
0009 0292 0428 0449 1728 3205 4805
7047 8189 8777
5th Prize Rs.100/-
2858 3192 3250 5991 6294 6585 6749
7242 8149 8239
6th Prize Rs.50/-
0146 1833 3544 5265 7249 8399 9502
0202 1896 3720 5346 7407 8473 9545
0210 2002 3794 5384 7422 8499 9575
0340 2025 3813 5396 7431 8578 9576
0560 2258 4085 5466 7484 8584 9663
0646 2281 4146 5652 7505 8590 9776
0726 2499 4218 5722 7596 8603 9816
0748 2730 4657 5738 7637 8604 9839
0808 3007 4895 6139 7833 8843 9848
0932 3037 4905 6161 8090 8912 9960
1175 3139 4917 6190 8113 9033
1274 3281 5022 6296 8163 9264
1410 3347 5160 6443 8168 9434
1791 3362 5212 7224 8176 9472
1806 3504 5248 7237 8276 9498

DAY - VAIRAM SERIES Dr No:73
1st Prize Rs.50000/- 527850
2nd Prize Rs.7000/- 42629
3rd Prize Rs.3500/-
04730 05223 17366 27462 34875
35066 50142 70948 87889 92460
4th Prize Rs.200/-
0049 0315 3076 3867 5639 5995 6352
9130 9698 9883
5th Prize Rs.100/-
0506 0978 1125 1807 2942 3394 4197
7505 7824 8521
6th Prize Rs.50/-
0186 2721 4329 5039 6027 7837 9311
0324 2765 4355 5230 6373 7881 9408
0391 2781 4375 5333 6584 7893 9421
0646 2805 4386 5359 6642 8039 9434
0701 3088 4397 5401 6648 8106 9637
0771 3158 4446 5437 7112 8136 9691
0791 3516 4457 5462 7299 8143 9721
1134 3767 4482 5489 7421 8332 9801
1267 3806 4551 5580 7469 8426 9910
1353 3985 4560 5643 7528 8444 9941
1372 3999 4575 5749 7587 8475
1374 4059 4602 5767 7693 8570
1395 4229 4719 5805 7711 9071
2188 4235 4955 5971 7729 9159
2216 4268 4979 6005 7755 9270

## NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:25/11/23

DAY - NALLANERAM SERIES Dr No:214
1st Prize Rs.50000/- 463259
2nd Prize Rs.7000/- 15943
3rd Prize Rs.3500/-
02452 07680 13666 19331 37649
45557 53159 76583 78118 78810
4th Prize Rs.200/-
0238 1304 1502 2274 4521 7030 8185
8516 9145 9349
5th Prize Rs.100/-
0312 2023 2080 2846 3534 4091 5994
7205 7347 9074
6th Prize Rs.50/-
0105 1578 2705 4035 5530 7582 9056
0478 1603 2729 4173 5663 7739 9097
0547 1650 2836 4276 5710 7771 9107
0604 1788 2982 4318 5777 8147 9130
0678 1814 2992 4535 6037 8535 9194
0711 1837 3296 4717 6263 8560 9315
0807 1839 3370 4812 6294 8682 9324
0871 1880 3443 4813 6316 8690 9384
0920 1900 3479 4871 6642 8739 9386
1024 1932 3483 4938 6807 8754 9655
1103 1980 3605 5012 7100 8767
1114 2447 3678 5078 7271 8785
1246 2519 3714 5100 7315 8805
1434 2530 3932 5194 7346 8993
1577 2687 3936 5281 7576 8997

DAY - MANI SERIES Dr No:73
1st Prize Rs.50000/- 262794
2nd Prize Rs.7000/- 70443
3rd Prize Rs.3500/-
01839 12141 17354 22106 47107
50783 55186 70897 90408 94536
4th Prize Rs.200/-
0460 1177 1504 2197 3727 3786 5773
5850 8120 8622
5th Prize Rs.100/-
1028 2636 3653 8266 8648 8804 8938
9129 9781 9912
6th Prize Rs.50/-
0007 1569 3122 4119 5678 7358 8863
0201 1611 3173 4201 5704 7442 8865
0436 1613 3269 4212 5742 7530 8876
0447 1864 3314 4257 5854 7563 8893
0577 2161 3370 4501 5864 7710 9071
0649 2215 3384 4583 5992 7714 9108
0688 2338 3434 4625 6301 7828 9244
0742 2508 3440 4678 6341 7842 9271
0803 2535 3455 5051 6393 7851 9465
0866 2567 3458 5054 6522 7857 9768
1007 2583 3463 5093 6587 7859
1068 2593 3612 5123 6886 8149
1313 2746 3714 5359 6887 8199
1467 2972 3718 5539 7082 8295
1478 3100 3993 5634 7313 8439

## KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:25/11/23

DAY - KUMARAN SERIES Dr No:214
1st Prize Rs.50000/- 726303
2nd Prize Rs.7000/- 67412
3rd Prize Rs.3500/-
00214 23037 27876 40286 41414
50268 67242 74704 88373 95833
4th Prize Rs.200/-
0554 1634 1686 1747 2608 7824 7974
8364 8644 9848
5th Prize Rs.100/-
0631 0755 1676 1687 2308 3575 4002
7352 7658 9335
6th Prize Rs.50/-
0040 2046 3738 4749 6263 7898 9050
0209 2399 3830 4762 6403 7950 9165
0348 2550 3890 4805 6618 7970 9405
0381 2588 4067 4896 6622 8132 9468
0385 2694 4074 4916 7052 8139 9485
0415 2703 4083 5013 7096 8355 9600
0669 2705 4260 5062 7203 8394 9616
0821 2710 4276 5599 7463 8418 9748
0876 3123 4280 5671 7476 8452 9778
1031 3146 4358 5694 7580 8574 9790
1388 3156 4368 5716 7628 8615
1568 3296 4523 5794 7778 8658
1684 3622 4612 5953 7805 8667
1950 3623 4689 6080 7851 8752
1956 3627 4690 6145 7861 8968

DAY - VISHNU SERIES Dr No:214
1st Prize Rs.50000/- 235538
2nd Prize Rs.7000/- 83991
3rd Prize Rs.3500/-
07092 19506 23552 33405 39398
48216 71128 85637 90729 94084
4th Prize Rs.200/-
0435 0501 1363 1472 5128 6004 6520
6935 7686 8611
5th Prize Rs.100/-
0128 3218 3707 3920 6021 6113 6499
6961 7148 7344
6th Prize Rs.50/-
0040 1309 2504 4273 6195 7381 8377
0082 1479 2787 4507 6323 7392 8546
0105 1589 2812 4698 6445 7509 8570
0199 1659 2887 4729 6635 7524 8962
0302 1700 2896 4766 6766 7574 9419
0337 1716 2907 4822 6767 7611 9475
0584 1851 3069 4832 6897 7656 9550
0866 1859 3450 4872 6978 7733 9685
1077 1872 3549 5082 7169 7801 9889
1166 1935 3628 5470 7212 7983 9900
1170 1968 3690 5675 7230 8077
1244 2008 3840 5729 7280 8086
1252 2182 4019 5869 7307 8229
1281 2322 4030 5905 7309 8331
1289 2412 4067 6051 7366 8367

## SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:25/11/23

SWARNALAXMI SERIES Dr No:214
1st Prize Rs.50000/- 241428
2nd Prize Rs.7000/- 96134
3rd Prize Rs.3500/-
17378 17872 28570 39453 39640
52223 63283 74850 85158 96804
4th Prize Rs.200/-
0670 0705 0715 1389 1904 3626 5819
6502 8879 9186
5th Prize Rs.100/-
0777 0816 2383 3154 6768 7574 8006
8301 8366 8931
6th Prize Rs.50/-
0044 1446 2824 4366 5352 7034 9125
0064 1469 2909 4479 5907 7134 9149
0175 1639 3015 4603 6007 7178 9181
0306 1703 3213 4614 6077 7213 9299
0307 1745 3275 4637 6098 7270 9354
0349 1890 3358 4772 6256 7783 9477
0421 1910 3393 4786 6340 8043 9505
0501 2039 3414 4854 6348 8365 9687
0743 2164 3584 5049 6561 8389 9885
0832 2277 3896 5057 6591 8518 9943
0896 2288 3902 5114 6724 8650
1042 2338 3994 5136 6758 8665
1044 2352 4117 5153 6769 8819
1072 2782 4200 5203 6811 8933
1372 2802 4209 5316 6894 9123

DAY - LION SERIES Dr No:73
1st Prize Rs.50000/- 638459
2nd Prize Rs.7000/- 73497
3rd Prize Rs.3500/-
16797 27645 38713 49512 51257
62825 84180 84787 95347 95897
4th Prize Rs.200/-
2913 3294 3898 3927 4320 4818 5854
5986 7598 7892
5th Prize Rs.100/-
2685 3468 5062 5885 6564 6760 9290
9453 9718 9798
6th Prize Rs.50/-
0017 1667 3212 4931 6357 8146 9163
0370 1717 3273 4944 6493 8180 9241
0585 1788 3302 4996 6693 8209 9452
0614 1902 3353 5187 6750 8268 9494
0617 1906 3427 5273 6756 8488 9547
0674 1985 3440 5391 6763 8492 9697
0721 2089 3701 5414 6980 8560 9783
0810 2528 3855 5585 7033 8726 9828
0835 2684 4144 5638 7317 8847 9864
1021 2686 4328 5780 7322 8864 9885
1037 2690 4440 5926 7368 8919
1131 2847 4483 6136 7602 8953
1271 2874 4718 6168 7990 9048
1431 3071 4798 6200 8033 9071
1661 3096 4928 6353 8108 9154

## వారం - వర్జ్యం

తేది : 26-11-2023, ఆదివారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం
చతుర్దశి మ.3.53, భరణి మ.2.05,
వ.రా.1.50-3.24,
దు.సా.4.01-4.46
శుభసమయం ఉ.7.00-7.40 అనురాధ కార్తె
రాహుకాలం సా.4.30-6.00 వరకు

## వార్తాఫలం

**మేషం :** విజయానికి ఐకమత్యమే పునాదని బలంగా నమ్ముతారు. ఖర్చులు అదుపులో ఉంటాయి.

**వృషభం :** టాక్స్ చెల్లింపు అధికారులతో జాగ్రత్తలు అవసరం. నూతన వస్తువుల కొనుగోలు.

**మిథునం :** స్వల్పకాలిక ప్రయోజనాలు సాధించడానికి మంచిరోజు. ఇంటిలోని పోరు విసుగుపుట్టిస్తుంది.

**కర్కాటకం :** సెంటిమెంట్ వస్తుభద్రతపట్ల జాగ్రత్త వహించండి. ఏకపక్షనిర్ణయాలు లాభించవు.

**సింహం :** ఆలోచనలు మెరుగైనవే అయినప్పటికీ పనులలో జాప్యం ఏర్పడుతుంది. ధనలాభ సూచన.

**కన్య :** నిష్కారణమైన అసూయా,ద్వేషాలకు కారణం అంతుపట్టదు. ధనలాభ సూచన.

**తుల :** రహస్య సమాచారం వెలుగుచూస్తుంది. పక్షపాత ధోరణి అవలంబించే వారికి దూరంగా ఉంటారు.

**వృశ్చికం :** కుటుంబ సభ్యుల సహాయ సహకారాలు అందుకుంటారు. మెరుగైన పనితీరును కనబరుస్తారు.

**ధనుస్సు :** మీకన్నా తక్కువ శ్రమతో అధికంగా లాభపడుతున్న వారిని గమనిస్తారు. కారణాలు అన్వేషిస్తారు.

**మకరం :** రాజకీయ నాయకులతో సఖ్యత ఏర్పడుతుంది. అలౌకిక విషయాల పట్ల ఆసక్తిని చూపుతారు.

**కుంభం :** గతంలో చేసిన పొరపాట్లను సరిదిద్దుకునే ప్రయత్నాలు చేస్తారు.

**మీనం :** ఆత్మీయ వర్గం యొక్క సూచనలను పరిగణలోనికి తీసుకుంటారు. ధనలాభ సూచన.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# అన్నప్రసాదాలకు ఇంకా నాణ్యతలేని బియ్యమేనా?



## రైస్‌మిల్లర్ల నుండి నేరుగా కొనుగోలు ఎప్పుడు?

**ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:** నిత్యం లక్షమంది వరకు భక్తులు ఎంతో పవిత్రంగా స్వీకరిస్తున్న నిత్యాన్నప్రసాదానికి మరింత నాణ్యమైన బియ్యం వినియోగం ఎప్పుడనేది శ్రీవారి భక్తుల్లోప్రశ్నార్థకంగా మారింది. అన్నప్రసాదం తయారీకి వినియోగిస్తున్న బియ్యం నాణ్యతలేదనే ప్రశ్నలు గత ఏప్రిల్‌నెలలోనే వ్యక్తమయ్యాయి. అన్నం ముద్దగా ఉంటుందని, నాణ్యత లేదని భక్తుల నుండి విమర్శలు వినిపించాయి. అంతేగాకో డయల్ యువర్ ఇఒ"లోనూ పలువురు భక్తులు ప్రశ్నించారు. ఈ నేపథ్యంలో మాతృశ్రీ తరిగొండ వెంగమాంబ అన్నప్రసాద భవనంలో వితరణ చేస్తున్న అన్నప్రసాదం కోసం నాణ్యమైన బియ్యంను రైస్‌మిల్లర్ల నుంచే నేరుగా కొనుగోలుచేసేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం నిర్ణయించింది. ఇందుకు అవసరమైన సహకారం అందించాలని టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి ఆంధ్రప్రదేశ్, తెలంగాణారాష్ట్రాలకు చెందిన రైస్‌మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో ఏప్రిల్‌నెలలోనే సమావేశమయ్యారు. అయితే ఇప్పటి వరకు ఆ దిశగా కార్యాచరణకు నోచుకోలేదు. అన్నప్రసాదం భవనంలో రోజువారీ అవసరాలకు అనుగుణంగా 12 టన్నులపైగా బియ్యం, 8టన్నుల కూరగాయలు వినియోగిస్తున్నారు. అన్నప్రసాద భవనంలో ఒకేసారి 4వేలమంది భక్తులకు భోజనం స్వీకరించేలా ఏర్పాట్లు ఉన్నాయి. సాధారణ రోజుల్లో లక్షమంది వరకు భక్తులకు అన్నప్రసాదాలు అందిస్తున్నారు. పర్వదినాలు, ప్రత్యేక రద్దీ రోజుల్లో లక్షన్నరమంది వరకు కూడా అన్నప్రసాదం నిరంతరాయంగా అందిస్తున్నారు. ప్రకృతి వ్యవసాయం ద్వారా పండించిన పంటల ఆహారపదార్థాలను దాతలైన రైతులనుంచి కొనుగోలుచేయడానికి సిద్ధమయ్యారు. తిరుమలకు వచ్చిన భక్తులు ఆకలితో బాధపడకుండా నిరంతరాయంగా ఉదయం నుంచి అర్ధరాత్రి వరకు అన్నప్రసాదాలను టిటిడి అందిస్తోంది. ఇందుకు 2013వ సంవత్సరం నుండి 2019 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌రాష్ట్రంలోని రైస్‌మిల్లర్ల అసోసియేషన్ నుంచి నాణ్యమైన సోనామసూర బియ్యం టిటిడి కొనుగోలుచేసింది. 2019లో ధర్మకర్తలమండలి మార్పుతో అప్పటి పాలకమండలి ఆదేశాలతో టెండర్‌ద్వారా బియ్యం కొనుగోలుచేస్తున్నారు. టెండర్ ప్రక్రియద్వారా కొనుగోలుచేయడం ద్వారా వ్యాపారులు మిల్లర్ల నుంచి కొనుగోలుచేసి టిటిడికి సరఫరా చేస్తున్నారు. అయితే ఇకపై నేరుగా రైస్‌మిల్లర్ల నుంచి టిటిడి బియ్యం కొనుగోలుచేయాలని నిర్ణయించడం వల్ల మరింత నాణ్యమైన బియ్యం సరఫరా అవుతుందని భావించారు. గతకొంతకాలంగాటెండర్‌ద్వారా కిలో 38రూపాయలకు వ్యాపారస్థులు బియ్యం సరఫరా చేస్తున్నారు. నేరుగా రైస్‌మిల్లర్లనుండే కొనుగోలు చేస్తే మరింత ధర తగ్గవచ్చని, నాణ్యతలో రాజీఉండదని భావిస్తున్నారు. శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి ప్రతిరోజూ దేశవిదేశాల నుంచి తిరుమలకు వస్తున్న లక్షలాదిమంది భక్తులకు ఆకలి అనేది తెలియకుండా ఎప్పటికప్పుడు రుచికరంగా నాణ్యమైన అన్నప్రసాదాలను టిటిడి అందిస్తోంది.

# చంద్రబాబు చేతిలో పవన్ కీలు బొమ్మ: పేర్నినాని



**విజయవాడ,డిసెంబరు25,ప్రభాతవార్తప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్ చంద్రబాబు చేతిలో పూర్తిగా కీలుబొమ్మ మాదిరిగా మారిపోయాడని ఏపీ మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య(నాని) ఆరోపించారు. ఆయనకు దేని గురించి అవగాహన ఉండదు, గతం గురించి తెలియదు, ఇప్పుడు ఏమీ జరుగుతుందో తెలియదన్నారు. పవన్‌కు తెలిసిందల్లా చంద్రబాబు రాయించిన స్క్రిప్ట్‌ను నాదెండ్ల మనోహర్ తెపి ్పంచుకుని డైలాగ్‌లు చెప్పినట్లు మాట్లాడటమన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ చంద్రబాబుతో కలిసి దాదాపు అయిదేళ్ళ ప్రభుత్వం నడిపావు, అతను చాలా చిన్న అవసరాలకు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టాడో తెలుసా అని నాని ప్రశ్నించారు. ఆయనకు కొన్ని నిజాలు చెబుతానన్నారు. చంద్రబాబు 2014లో సీఎం అవ్వగానే హైదారాబాద్‌లో సచివాలయంలోని హెచ్ బ్లాక్‌కు రూ.ఏడు కోట్లు, వాస్తు బాగోలేదని ఎల్‌బ్లాక్ కోసం రూ.15కోట్లు, లేక్‌వ్యూల క్యాంప్ ఆఫీసు పెడతానని రూ.19కోట్లు, చంద్రబాబు ఆఫీసులో కూర్చీలకు రూ.10కోట్లు, మదీనా గూడలోని చం ద్రబాబు ఫామ్ హౌస్‌కు రూ.5కోట్లు, రోడ నెంబర్ 65లో చం ద్రబాబు సొంతింటికి రూ.60కోట్లు, రోడ్డు నెంబర 42కి ఇళ్ళు మారి అద్దె ఇల్లుకు మారి రూ.50కోట్లు, ఓటు నోటు కేసులో దొరికిపోయి చం ద్రబాబు అర్ధరాత్రి బెజవాడ పారిపోయి వచ్చాడన్నారు. ప్రత్యేక బసు ్స కోసం రూ.6కోట్లు, ఇరిగేషన్ ఆఫీస్‌ను క్యాంపు ఆఫీస్‌గా మార్చడానికి మరో రూ.75 కోట్లు, లంచానికి తీసుకున్న ఉండవలింల ఇళ్ళు మార ్చడానికి రూ,150 కోట్లు తీసుకున్నారన్నారు. రాష్ట్రంలో సీఎం జగన్ నాలుగేళ ్ళ కాలంలో మత్స్యకారులకు 10ఫిషింగ్ బోర్డుల తెచ్చారన్నారు. చంద్రబాబు మాటలు విని పిట్టదొర మాదిరిగా పవన్ మారకూరన్నారు.



# నేడు వెంకన్నఆలయంలో కార్తీకదీపం

## - రేపు గరుడసేవ

**తిరుమల,నవంబర్ 25ప్రభాతవార్తప్రతినిధి:** పవిత్రమైన కార్తీక మాసం ...పౌర్ణమి ఘడియల్లో కలియుగ వైకుంఠవాసుడు తిరుమల శ్రీవేంకటేశ్వర స్వామి ఆలయంలో నేటి సాయంత్రం కార్తీక దీపో త్సవాలు వెలిగిస్తారు. ప్రతి ఏటా కార్తీకదీపాలను శ్రీవారి ఆలయంలో ఆగమోక్తంగా వేడుకగా జరిపిస్తారు. సాయంత్రం నిత్యకైంకర్యాలు ముగిసిన తరువాత ఆలయంలో నేతిదీపాల వత్తులతో ఆలయ అర్చకులు, అధికారులు శాస్త్రోక్తంగా ఛత్రచామర ,మంగళవాయిద్యాల నడుమ ఈ నేతిదీపాలు వెలిగిస్తారు. తొలుత ఆలయంలోపల సన్నిధి నుండి బంగారువాకిలిలోపల కులశేఖరపడి, రాములవారి మేడ, ద్వారపాలకులు, బంగారు వాకిలి, వెండి వాకిలి, యోగనరసింహస్వామి ఆలయం, వరదరాజస్వామి సన్నిధి, ధ్వజస్తంభం, మహా ద్వారం, రంగనాయకుల మండపం, అఃలాండం, బేడి ఆంజనేయ స్వామి ఆలయం, పుష్కరిణి పరిసరాల్లో నేతి దీపాలు వెలిగిస్తారు. అనంతరం ఆల యంలోపల స్వామివారికి విశేష పూజలు, హారతి ఇస్తారు. ఈ సందర్భంగా ఆదివారం (నేడు) సాయంత్రం సహస్రదీపాలంకార సేవ రద్దయ్యింది. సోమవారం సాయంత్రం తిరుమలలో కార్తీక పౌర్ణమి గరుడసేవ జరగనుంది. రాత్రి 7గంటలకు మలయప్పస్వామి గరుడునిపై అధిరోహించి ఆలయ మాఢవీధుల్లో ఊరేగనున్నారు.

# పాలకొల్లు మున్సిపాలిటీలో అవినీతిపై రామానాయుడు ధ్వజం

## కోట్లాది రూపాయలు ప్రజాధనం దుర్వినియోగం

## విజిలెన్స్ ఎ.సి.బి అధికారులకు ఫిర్యాదు

**ప్రభాతవార్త - ఏలూరు, పశ్చిమ** : గత కొన్నేళ్ళుగా పాలకొల్లు పురపాలక సంఘానికి పాలకవర్గం లేదు దాంతో అడిగే నాదుడు కరువయ్యాడు. ఎమ్మెల్యే ప్రతిపక్షంలో కీలక వ్యక్తి పగ్గాలు ఆయన చేతుల్లో లేవు. ఫలితంగా మున్సిపాలిటీల్లో అవినీతీ జరుగుతొందని పనులకు ఆటంకం కలుగుతోందని విమర్శలు వున్నాయి. అవే చివరకు పెరిగి ఎమ్మెల్యే కుండబద్దలుకొట్టినట్లు మీడియా ముందుకు రావల్సివచ్చింది. బదిలీ అయిన కమీషనర్‌ను అనతి కాలంలోనే మళ్ళీ అదే కుర్చీలోకి తేవటం విమర్శలకు జీవం పోసినట్లు అయ్యింది. పాలకొల్లు మున్సిపాలిటీలో ప్రజలు పన్నుల రూపంలో చెల్లించే కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం అయిందని , బాధ్యులైన అధికారులకు చట్టపరమైన చర్యలు తప్పవని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు హెచ్చరించారు. ఆయన శనివారం పాలకొల్లు పురపాలక సంఘ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ కమిషనర్ శేషాద్రిని కలిసి పలు పనులకు సంబంధించిన వివరాలను ఆరా తీశారు. మీరు నీతి నిజాయితీగా పని చేయండి. అధికార పార్టీ నాయకులు మాటలు విని తప్పులు చేస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ పురపాలక సంఘంలో అవినీతి రాజ్యమేలుతుందంటూ ధ్వజమెత్తారు. క్వారంటెన్ పనులకు సంబంధించి కోట్లాది రూపాయల ప్రజాధనం లూటీ అయిందని దీనిపై సాక్ష్యధారాలతో ఉన్నతాధికారులతో పాటు విజిలెన్స్, ఏసీబీ, పోలీస్ అధికారులకు ఫిర్యాదు చేశానన్నారు. ప్రధానంగా బారికేడ్లు, టెంట్లు, ముగ్గు, బ్లీచింగ్ వంటి వాటిల్లో లక్షలాది రూపాయలు అవినీతి జరిగిందని ఆరోపించారు. క్వారెంటైన్ కేంద్రంలో వాడకం నీరుకు పది లక్షలతో రెండు బోర్లు వేసి ట్యాంకర్లు ద్వారా నీటిని సరఫరా చేశారన్నారు. దీనికి ఒక ట్రిప్పుకు రూ. 1600/- లు చొప్పున రాశారని , వాస్తవంగా రూ. 300/- లు కూడా దాని పని విలువ కూడా ఉండదన్నారు. నీటీలోనే నెలకు ముప్పై నలభై లక్షల వరకు అవినీతి జరిగిందన్నారు. లక్షలాది రూపాయలతో ఫ్యాన్లు, మంచాలు, పరుపులు, బకెట్లు సామాగ్రి కొనుగోలు చేసినట్లు రికార్డుల్లో చూపారని అవి ఎక్కడ ఉన్నాయి అని అడిగితే అధికారులు సమాధానం కూడా చెప్పడం లేదన్నారు. అప్పట్లో రూపాయి ఖరీదు చేసే వస్తువు పది రూపాయలకు బిల్లు చేస్తే కాంట్రాక్టర్లు సగం ఇవ్వాలనే ఒప్పందం జరిగినా గత కమిషనర్‌కు ఇవ్వడపోవడం వలన వర్క్ ఆర్డర్ లేదంటూ సంతకం చేయకపోవడంతోకొన్ని బిల్లులు ఆగిపోయాయన్నారు. గత కమిషనర్ లక్షల రూపాయలు అవినీతికి పాల్పడినందున సమగ్ర విచారణ జరిపిస్తే కచ్చితంగా జైలుకు వెళ్ళడం ఖాయమని ఎమ్మెల్యే రామానాయుడు స్పష్టం చేశారు. ఆగిన బిల్లుల మంజూరుకు ప్రస్తుత కమిషనర్ సంతకాలు చేయకపోవడంతో ఆయనను బదిలీ చేసి పంపించేసారని, మళ్ళీ పాత కమిషనర్‌కు, అధికార పార్టీలోని కొందరు నాయకులకు ఏ ఒప్పందం జరిగిందో తెలియదు గానీ మళ్ళీ ఆయననే తీసుకువచ్చారని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు.



మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు



ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రలలో మద్యం ఏరులై పారుతున్నది. మంచినీళ్లు దొరకని గ్రామం ఏదైనా ఉందేమోకానీ, మద్యం దొరకని గ్రామం లేదంటే అతిశయోక్తి కాదు. పాలకుల అసమర్థత, అవినీతి ఆశ్రితపక్షపాతంతో మద్యం రక్కసి అదుపు తప్పిపోతున్నది. దీంతో విపరీతంగా మద్యం సేవించి ఆ మత్తులో సొంత కుటుంబ సభ్యులనే విచక్షణారహితంగా హత్య చేస్తున్న సంఘటనలు చోటుచేసుకుంటున్నాయి. మరి కొందరు మద్యంమత్తులో ఏమీ తెలియని స్థితిలో ఆత్మహత్యలకు పాల్పడుతుండటం, మద్యానికి డబ్బులు ఇవ్వడంలేదన్న ఆగ్రహంతో కన్నవారిని కడతేరుసున్న సంఘటనలూ వెలుగు చూస్తున్నాయి. ఏకంగా కొందరు రాజకీయ నాయకులే మద్యంవ్యాపారంలో భాగస్వాములు కావడంతో చాలా ప్రాంతాలలో అధికారులు చెతులెత్తేసే పరిస్థితి నెలకొన్నది. ఆంధ్రప్రదేశ్‌లో దశలవారీ మద్య నిషేధాన్ని అమలు చేస్తామని ప్రకటించిన ఆ రాష్ట్రప్రభుత్వం ఈ విషయాన్నే పూర్తిగా మరచిపోయింది. అక్కడి ప్రభుత్వం మద్యం ఆదాయాన్ని పెంచుకునేందుకు అన్ని రకాల ఆదాయ మార్గాలను అన్వేషిస్తున్నది. ఆ రాష్ట్రంలో చీప్‌లిక్కర్ విక్రయాలు సైతం విచ్చలవిడిగా సాగుతున్నాయనీ, దీనికి పరోక్షంలో అక్కడి రాజకీయనాయకులు సహకరిస్తున్నారనే ప్రచారమూ లేకపోలేదు. ఇక తెలంగాణలో మద్యం విక్రయాలే రాష్ట్ర ప్రభుత్వానికి ప్రధాన ఆదాయ వనరుగా మారాయి. చీప్ లిక్కర్ కూడా బహిరంగ మార్కెట్‌లో విచ్చలవిడిగా లభిస్తోందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఇవేకాకుండా బెల్టుషాపులు కూడా మద్యం ప్రియులకు అధికారిక అడ్డాలుగా మారాయి. ఒకనాడు మద్యం వ్యాపారులంటేనే ఎంతో చులకన భావం ఉన్న సమాజంలో ప్రస్తుతం వారిని రాజకీయ నాయకులు పక్కన కూర్చోబెట్టుకునేంతగా పరిస్థితులు మారాయి. ప్రస్తుతం ఏ ఎన్నికవచ్చినా ఏ పార్టీ కూడా ఎన్నికల మేనిఫెస్టోలో మద్య నిషేధం అంశాన్ని కనీసం ప్రస్తావన తేవడానికి కూడా జంకేంతగా మద్యం, రాజకీయ బంధం పెనవేసుకుపోయాయనడంలో ఆశ్చర్యం లేదు.

# మరుగున పడిన మద్య నిషేధం నినాదం

**వేదాంతాచారి**

ఏ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరిగినా ప్రధాన రాజకీయ పార్టీలన్నీ మేనిఫెస్టోను ప్రకటిస్తాయి. మేనిఫెస్టో రూపకల్పనకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశాలను అందులో చేరుస్తాయి. సీనియర్ రాజకీయ నాయకులు, నిపుణులు, మేధావులతో ప్రత్యేకంగాకమిటీలు ఏర్పాటుచేసి వారిచ్చిన సూచనలు, సలహాలతో మేనిఫెస్టోకు తుది రూపం ఇస్తాయి. ఎన్నికలలో గెలిచి తమ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేసే అభివృద్ధి, సంక్షేమ పథకాలను ఈ మేనిఫెస్టోలో స్పష్టంగా ప్రజలకు తెలియజేస్తాయి. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిగే ప్రతీసమయంలోనూ మద్యనిషేధం అంశంప్రధాన అంశంగా మారేది. అయితే, తెలంగాణ అసెంబ్లీకి ఈనెల 30న జరుగనున్న ఎన్నికలకు సంబంధించి అసలు ఈఅంశం ప్రస్తావనే లేకపోవడం గమనార్హం. గతంలో కేవలం మద్యపాన నిషేధం అంశం ప్రాతిపదికగానే పలురాజకీయ పార్టీలురాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన సందర్భాలు సైతం ఉన్నాయి. ముఖ్యంగా మహిళా ఓటర్లు మద్యపానం నిషేధం అంశాన్ని ఏ పార్టీ ఎన్నికల అజెండాగా మారిస్తే ఆ పార్టీకి ఓట్లు వేస్తారని రాజకీయ నాయకులు బలంగా నమ్ముతారు. తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు ముహూర్తం సమీపిస్తున్న వేళ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీ, బీజేపీలు మేనిఫెస్టోలను ఇప్పటికే ప్రకటించాయి. అయితే, ఈ పార్టీలన్నీ అభివృద్ధి, సంక్షేమ పథకాలకు మేనిఫెస్టోలో అధిక ప్రాధాన్యత ఇచ్చి మద్యపాన నిషేధం అంశాన్ని విస్మరించడంపై సర్వత్రా చర్చజరుగుతోంది. ఈ మూడుపార్టీలు కూడా ఇప్పటికే మేనిఫెస్టోలో పొందుపరచిన అంశాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఎన్నికలు వచ్చాయంటే అన్ని రాజకీయ పార్టీలు మేనిఫెస్టోల రూపకల్పనపై దృష్టి సారిస్తాయి. ఎందుకంటే మేనిఫెస్టోలే ఆయా రాజకీయ పార్టీలకు విజయ సోపానాలు. ఏ పార్టీ ఏఎన్నికల్లో ఏ హామీ ఇచ్చింది? వాటితో తమకు కలిగే ప్రయోజనం ఏంటి ? వాటిని ఎలా అమలు చేస్తుంది? అనే అంశాలను ఓటర్లు తమ ఓటుహక్కు వినియోగించుకునే ముందు లోతుగా ఆలోచిస్తారు. అందుకే ఆయా రాజకీయ పార్టీలు తమ పార్టీ ఎన్నికల మేనిఫెస్టో ప్రకటనకు ముందు సుదీర్ఘ కసరత్తు చేస్తాయి. విశేష రాజకీయ అనుభవం కలిగిన రాజకీయ నేత లేదా మేధావితో కూడిన ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తాయి. అధికారంలో ఉన్న పార్టీ గత ఎన్నికల సమయంలో మ్యానిఫెస్టోలో ప్రకటించిన అంశాలను ఏ విధంగా అమలు చేసిందీ ప్రజలకు వివరించడం తోపాటు కొత్తగా అమలుచేయబోయే అంశాలను ప్రకటిస్తుంది. అలాగే, ప్రతిపక్ష పార్టీలు అధికార పార్టీ గత మ్యానిఫెస్టోలో ప్రజలకు ఎలాంటి హామీలు ఇచ్చింది ? వాటిని ఎంత మేర



అమలు చేసింది? అమలు చేయని హామీలు ఎంటి? వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లే ప్రయత్నం చేస్తాయి. తెలంగాణ ప్రభుత్వానికి మద్యం అమ్మకాలు ప్రధాన ఆదాయ వనరుగా మారాయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తొమ్మిదేళ్లలో మద్యం అమ్మకాల ద్వారా ఏకంగా రూ.2 లక్షల కోట్ల ఆదాయం ప్రభుత్వ ఖజానాకు సమకూరినట్లు లెక్కలు చెబుతున్నాయి. అందులోనూ గత ఆగస్టులోనే రికార్డుస్థాయిలో తెలంగాణ ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు అధికారిక లెక్కలు వెల్లడిస్తున్నాయి. అందులోనూ 2021 సంవత్సరం నుంచి మద్యం అమ్మకాల ద్వారా వస్తున్న ఆదాయం ప్రతీయేటా రూ.30వేల కోట్ల మార్కు దాటుతోంది. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్నవైన్సులు, బార్లతో పాటు కొత్తవి ఏర్పాటు చేయడం, గ్రామాల్లో బెల్టు షాపులను చూసీ చూడనట్లు వదిలేయడం, అధికారులకు టార్గెట్లు పెట్టి మరీ అమ్మించడం, మద్యం ధరలు పెంచడంతోసర్కారుకు ఆదాయం వెల్లువలా వస్తోంది. గత ఏడు సంవత్సరాల్లో మద్యం అమ్మకాల ద్వారా వచ్చిన ఆదాయంతో పోలిస్తే ఈ రెండేళ్లలో ఆ ఆదాయం సుమారు రెండింతలు పెరిగింది. అదిమూడొంతులకు చేరినా ఆశ్చర్యపోనవసరం లేదు. తెలంగాణవ్యాప్తంగా 2620మద్యం షాపులతోపాటు వెయ్యికిపైగా బార్లు, క్లబ్బులు, టూరిజం హోటళ్లు ఉన్నాయి. వాటిలో మద్యం అమ్మకాలు రెట్టింపయ్యాయి. ఆదాయం మూడింతలైందని లెక్కలు చెప్తున్నాయి. 2016-17 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణలో రూ.14,184 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. సర్కారుకు కూడా అదే స్థాయిలో ఆదాయం సమకూరింది. 2.72 కోట్ల ఐఎంఎల్ లిక్కర్ కేస్‌లు, 3.36 కోట్ల బీర్‌కేస్‌లు అమ్ముడుకాగా గత ఏడాది 3.51కోట్ల లిక్కర్ కేస్‌లు, 4.78 కోట్ల బీర్‌కేస్‌లు అమ్ముడయ్యాయి. దీంతో ప్రభుత్వ ఖజానాకు రూ.35 వేలకోట్ల ఆదాయం వచ్చింది. ప్రస్తుతం రాష్ట్రంలోరోజుకు సుమారుగా రూ.110కోట్ల మద్యం విక్రయాలు జరుగుతున్నట్లు అధికారులు చెప్తున్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో కేవలం ఐదు నెలల్లోనే రూ.15,346 కోట్ల విలువైన మద్యం అమ్మకాలు జరగడం విశేషం. మరోవైపు, రాష్ట్రంలో కొత్త వైన్స్, బార్లకు తెలంగాణ ప్రభుత్వం భారీగా అనుమతులు ఇస్తోంది. గత ఏడాదిన్నర కాలంలో మరో 604వైన్స్ షాపులకు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. అంతకుముందే కొత్తగా 159 బార్లను నడిపేందుకు అనుమతులు జారీచేసింది. దీంతోపాటు మద్యం దుకాణాల వేళలను సైతంపెంచిన కారణంగా ప్రభుత్వ ఖజానాకు ప్రతీయేటా భారీగా ఆదాయం సమకూరుతోంది. స్వాతంత్ర్యం సిద్ధించిన తరువాత 1947అక్టోబర్ ఒకటో తేదీనుంచి అప్పటి మదరాసు ప్రభుత్వం మద్యనిషేధాన్ని విధించింది. అందులో భాగంగా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అనాడే దీనినివిజయవంతంగా అమలు చేశారు. మద్యపానం వల్ల కలిగే నష్టాలను ప్రజలకు వివరించి చెప్పడంలోనూ మరోపక్క అక్రమంగా మద్యం తయారు చేసేవారిపై ఉక్కుపాదం మోపడంలోనూ ఆనాటిప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించింది. కానీ, 1960 ప్రాంతంలో రాజకీయ జోక్యం పెరగడంతో మద్య నిషేధాన్ని అమలు చేయడం కష్టతరంగా మారింది. సారా తయారీదారులు కొందరు రాజకీయ నాయకుల అండదండలతో నిషేధానికి తూట్లు పొడవటం ప్రారంభించారు. మద్యనిషేధం వల్ల రాష్ట్ర ప్రభు త్వం ఎంతో ఆదాయాన్ని కోల్పోతుందనీ, దానిని ఎత్తివేయాలనే వాదనను లేవదీశారు. అయితే, అప్పటికే తెలంగాణ ప్రాంతంలో నిషేధం అమలులో లేకపోవడం అక్కడ ఆదాయం ఆనాటికే రూ.59 కోట్ల వరకు ఉండటం ఒకే రాష్ట్రంలో ఒకదగ్గర నిషేధం మరొక చోట నిషేధం లేకపోవడం వంటి కారణాలతో తర్జనభర్జనల అనంతరం 1969లో మద్యనిషేధానికి మంగళం పాడారు. దీంతో ఆదాయం ఆనాడే రూ.100 కోట్లకు చేరుకున్నది. దీంతో ప్రభుత్వానికి అతిసులభమైన ఆదాయ మార్గంగా మద్యం పరిణమించింది. ఎన్నికల్లో కూడా ఇది కీలకమైంది. నియోజకవర్గాల్లో ఎన్ని మంచి పనులు చేసినా ఎంత డబ్బు వెదజల్లినా సారాపంచకపోతే గెలుపు అసాధ్యమనే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో రాష్ట్ర రాజకీయాలను శాసించే స్థాయికి మద్యం ఎదిగిపోయింది. 1990లో ఆనాటి గవర్నర్ మరి కొందరు ప్రజాస్వామ్య వాదులు ముఖ్యంగా మహిళలు మద్యానికి వ్యతిరేకంగా ఉద్యమించారు. ఉద్యమ తీవ్రతను గ్రహించిన ఆనాటి ముఖ్యమంత్రి కీ.శే. విజయ భాస్కరరెడ్డి 1994 ఏప్రిల్ 1నుంచి సారాను నిషేధించి పాక్షికంగా మద్యనిషేధాన్ని విధించారు. కానీ అప్పటికే రూ.600 కోట్ల ఆదాయం మద్యనిషేధం కారణంగా రాష్ట్ర ప్రభుత్వం కోల్పోతుందని కొందరు అధికారులు గగ్గోలుపెట్టారు. అప్పుడు ప్రతిపక్షంలో ఉంటూ అధికార పీఠం అధిష్టించేందుకు ఆరాటపడుతున్న తెలుగుదేశం నేత స్వర్గీయ ఎన్టీ రామారావు పాక్షిక మద్య నిషేధంతో ఆశించిన ఫలితాలు రావనీ, సంపూర్ణ మద్యనిషేధమే సరైన పరిష్కారమని పిలుపునిచ్చారు. ఆ ఎన్నికల్లో సంపూర్ణ మద్యనిషేధం నినాదం తెలుగు దేశం పార్టీకి ఎంతగానో ఉపయోగపడింది. తెలంగాణలో మద్యపానానికి అలవాటు పడుతున్న వారిసంఖ్య రోజు రోజుకూ పెరుగుతుండటం ఆందోళన కలిగించే అంశం. అందులోనూ ఎన్నికల సీజన్ వచ్చిందంటే మందు బాబులకు పండుగే. గత ఏడాది జరిగిన మునుగోడు ఉపఎన్నిక ఇందుకు ఉదాహరణ. గత ఏడాది సెప్టెంబర్ నెలలో రాష్ట్రవ్యాప్తంగా ఎక్సైజ్ శాఖకు మద్యం విక్రయాల ద్వారా రూ.2700 కోట్లు సమకూరగా, ఒక్క అక్టోబర్ నెలలోనే ఈ అమ్మకాలు ఏకంగా రూ.3037 కోట్లకు చేరుకున్నాయి. ఇందులో ఒక్క మునుగోడులోనే ఏకంగా రూ.300 కోట్ల మేర మద్యం అమ్మకాలు జరిగాయన్నది వాస్తవం. దీన్నిబట్టి చూస్తే ఇక ప్రస్తుతం తెలంగాణ అసెంబ్లీకి జరుగనున్న ఎన్నికల్లో ఎన్ని వేల కోట్ల మద్యం విక్రయాలు జరుగుతాయో ఊహించుకోవచ్చు. ●

# సొరంగ విషాదం!

ఉత్తరాఖండ్

**ఎ.వి.వి ప్రసాద్**

వారు నిజంగానే మృత్యుంజయులు. ఊహించని విధంగా ప్రమాదంలో చిక్కుకొన్నారు. రెండువారాల పాటు ఏక్షణంలో ఏం జరుగుతుందో తెలియని ప్రాణభయంతో అల్లాడారు. చివరికి తమను బయటకు తెచ్చేందుకు అధికారులు అనుక్షణం ప్రయత్నిస్తున్నారని తెలుసుకొని తెప్పరిల్లారు. సొరంగం నుంచి బయటకు వెళ్లేందుకు మార్గం ఏర్పడిందన్న విషయం తెలియగానే మళ్లీ ఊపిరి పీల్చుకొన్నారు. కొన ఊపిరితో రోజులు నెట్టుకొస్తున్న ఆ 41మంది కార్మికులకు ప్రతిక్షణం యమగండంలా గడిచింది. మొన్న శుక్రవారం ఉదయానికే వారు బయటకు రావలసి ఉంది. కానీ చివరిక్షణంలో తలెత్తిన అవాంతరాలవల్ల మళ్లీ కొంచెం ఆలస్యమైంది కానీ చివరికి మంచి ఫలితమే లభించే అవకాశం ఉంది. ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలో దీపావళిరోజు ఆదివారం తెల్లవారుజామున నిర్మాణంలో ఉన్న ఓ సొరంగం హఠాత్తుగా కూలిపోవడంతో దానిలో పని చేస్తున్న 41మంది కూలీలు అందులో చిక్కుకుపోయారు. వారిలో వివిధ రాష్ట్రాలకు చెందిన వారున్నారు. ఆ టన్నెల్‌లో 270మీటర్ల లోపల, 30మీటర్ల పరిధిలో వారంతా చిక్కుకుపోయారని అధికారులకు తెలిసింది కానీ, వారిని ఎలా బయటకు రప్పించాలో 48గంటల తర్వాత కానీ అర్థం కాలేదు. సాంకేతికంగా ఎంతో అభివృద్ధి చెందామని అనుకొంటున్న దశలో కూడా, సొరంగంలో ఉన్న కార్మికులు ఏ పరిస్థితిలో ఉన్నారో, అసలు ఉన్నారో లేదో కూడా కనుగొనలేని దుస్థితి. లోపల చిక్కుకొన్న కూలీలకు ఆహారం, ఆక్సిజన్ అందించడానికి కూడా చాలా సమయమేపట్టింది. అదృష్టంకొద్దీ వారందరు కొనఊపిరితో ఉన్నా ఆక్సి జన్ను అందుకోగలిగారు. అదొక భయంకరమైన పరి స్థితి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విపత్తు స్పందన దళం (ఎన్‌డిఆర్‌ఎఫ్), అగ్నిమాపక దళం, 108ఎమర్జెన్సీ, బోర్డర్ రోడ్స్ ఆర్గనైజేషన్, ఇండో- టిబెటన్ బోర్డర్ పోలీసులు, ఇంకా వివిధ విభాగాల అధికారులు ఇతర సిబ్బంది హుటాహుటిన రక్షణ కార్యక్రమాలు ప్రారంభించారుగానీ, ఆ సంస్థలు వాటి సిబ్బంది మధ్య తగిన సమన్వయం లోపించడంతో సొరంగంలోని కార్మికుల పరిస్థితి తెలియడానికే మూడురోజులు పైగా పట్టింది. ఉత్తర కాశీలోని యమునోత్రి జాతీయరహదారి కింద ఈ సొరంగం తవ్వుతున్నారు. సిల్క్యారాలో నాలుగున్నర కిలోమీటర్ల పొడవున నిర్మిస్తున్న ఈ సొరంగం హఠాత్తుగా కుప్పకూలడంతో దాదాపు 150 మీటర్ల భాగంలో పనిచేస్తున్న కార్మికులు ఆ శిథిలాల కింద చిక్కుపడిపోయారు. కుప్పకూలిన శిథిలాల కింద ఎక్కడ ఎంతమంది కార్మికులు చిక్కుపడ్డారో కూడా తొలుత తెలియరాలేదు. వెడల్పయిన స్టీలుపైప్‌లను



పైప్‌లైన్ వేసిన సొరంగం

లోపలికి పంపి నెమ్మదిగా ఆ కార్మికులందరిని బయటకు తేవాలని తొలుత భావించిన అధికారులకు ఆ తర్వాత మరో 48 గంటలకు గాని అదిఎంత కష్టమైనదో అర్థంకాలేదు. శిథిలాలను తొలగించి కార్మికులను బయటకు రప్పించాలని అధికారులు తొలుత అనుకొన్న ప్రణాళిక వల్ల తగిన ప్రయోజనం చేకూరకపోవచ్చని అర్థమవడంతో పైపులను పంపాలనే నిర్ణయానికి వచ్చారు. డ్రిల్లింగ్‌పనులు జరుగుతుండగా టన్నెల్‌లో మరికొంత భాగం విరిగిపడడంతో కార్మికులు పూర్తిగా కదలలేని పరిస్థితి ఏర్పడింది. మట్టి పెళ్లలు పడడంతో కొందరు గాయపడినట్లు కూడా తెలిసింది. బీహార్, జార్ఖండ్, ఉత్తరప్రదేశ్, పశ్చిమబెంగాల్, ఒడిశా, హిమాచల్‌ప్రదేశ్‌కు చెందిన వలస కార్మికులు వారిలో ఉండడంతో ఆయా రాష్ట్రాల నుంచి సొరంగ ప్రాంతానికి వచ్చేవారి సంఖ్య కూడా పెరిగింది. దానితో సహాయ కార్యక్రమాలకు కొంతమేర అంతరాయం వాటిల్లింది. సొరంగంలో చిక్కుకుపోయిన వారిలో గబ్బర్ సింగ్‌నేగి అనేసూపర్‌వైజర్ కూడా ఉండడం తో అతడు కొంచెం తెలివిగా ప్రవర్తించి పైన ఉన్నఅధికారులతో కాంటాక్టు కావడానికి ప్రయత్నించడంతో వారంతా సజీవంగా ఉన్నారనే విషయం తెలిసింది. ఆ విషయం తెలియడానికి కూడా ఐదురోజులు సమయం పట్టింది. కేంద్రమంత్రివికెసింగ్ సొరంగం వద్దనే కూర్చొని నిరంతరం సహాయ చర్యలను పర్యవేక్షించడం ప్రారంభించాక పనులుస్పీడందుకొన్నాయి. సొరంగ శిథిలాల్లో 57 మీటర్ల పొడవునా పైప్‌లు వేయాలనే ప్రయత్నంలో గతశుక్రవారం (24, నవంబరు) సాయంత్రానికి అంతా సజావుగానే సాగుతున్నదని భావించారు గాని చివరలో మళ్లీఆటంకాలు ఎదురయ్యాయి. పైప్‌ను వేసే మార్గంలో ఏవో కొన్ని ఇనుప పట్టీలు అడ్డుతగలడంతో పనులు నిలిచిపోయాయి. కొన్నిగంటల పాటు శ్రమించి ఆ ఇనుప పట్టీలను తొలగించిన తర్వాత మళ్లీ డ్రిల్లింగ్ ప్రారంభించారు కానీ అటువంటి అవాంతరాలే మళ్లీ ఎదురయ్యాయి. మరో 12మీటర్లు పైప్‌లు ముందుకు వెళ్తే కార్మికులు వాటి ద్వారా బయటకు రావొచ్చని అంతాభవించారు. కానీ అదే చివరికి చాలా ఆలస్యమైంది. కొండపై నుంచి కిందకు తవ్వకం చేపట్టడం ద్వారా కార్మికులను బయటకు తేవొచ్చని ఒక దశలో భావించారుగానీ, శిథిలాలు వారిపై పడితే ముప్పుశాతం పెరగవచ్చని భావించి పైప్‌లైన్ మార్గాన్నే అనుసరించారు. 25టన్నుల బరువైన భారీడ్రిల్లింగ్ యంత్రం వేదికకు పగుళ్లుఏర్పడడం కూడా అధికారులను కొంత భయపెట్టింది. ఆలస్యమైనా, అన్ని అవాంతరాలను దాటుకొని ముందుకు రావడం అందరిలో సంతోషం కలిగించింది. ఇంతటి భారీ నిర్మాణాలు జరిపినప్పుడు ఎన్నోజాగ్రత్తలు తీసుకోవలసి ఉంటుంది. అయితే ఈ సొరంగ నిర్మాణంలో కొన్ని నిబంధనలు పక్కనపెట్టారనీ, అందుకే మధ్యలోనే కూలిపోయిందనే విమర్శలు వినిపిస్తున్నాయి. కార్మికులు సజీవంగా ఉన్నారు గనుక, సహాయ కార్యక్రమాలు సఫలమవుతున్నాయి గనుక పరవాలేదు కానీ, లేకుంటే ఎందరి ఆర్తనాదాలు మిన్నంటి ఉండేవో మరి! ప్రభుత్వాలు అధికారులు నిబంధనలు ఉల్లంఘించకుండా నిర్మాణాలు చేపట్టాలి. ప్రాజెక్టు కంటె ప్రజల ప్రాణాలు ముఖ్యమనే విషయం గ్రహించాలి. ●

# కాల్పులు.. విరమణ!

పాలస్తీనా

**గన్ని మోహన్**

నిర్విరామంగా సాగుతున్న బాంబుల మోతకు తాత్కాలికంగానైనా తెరపడింది. గాజాలో ఇజ్రాయెల్ సృష్టిస్తున్న బీభత్సం సామాన్యమైనది కాదు. 43 రోజులుగా కొనసాగుతున్న విధ్వంసంలో గాజాపట్టణం దాదాపు నేలమట్టమైంది. ఆస్పత్రులు, విద్యాసంస్థలు, వాణిజ్యసంస్థలు, కార్యాలయాలు చాలా వరకు పేకమేడల్లా కూలిపోయాయి. చిన్నపిల్లలు, మహిళలుసహా మూడువేల మందిపైనే మరణించారు. ఇంత జరిగిన తర్వాత ఇజ్రాయెల్ కనికరించి ఓ'నాలుగు రోజులు కాల్పుల విరమణ' ప్రకటించింది. గాజాలో జరిగిన భారీ నష్టానికి సానుభూతిగా కాదు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న ఇజ్రాయెల్ పౌరులను విడిపించుకొనడానికే. తమవద్ద ఉన్న బందీలను విడతలవారీగా విడుదల చేయడానికి హమాస్ ఎట్టకేలకు అంగీకరించింది. అలాగే ఇజ్రాయెల్ కూడా తమవద్ద ఉన్న పాలస్తీనా ఖైదీలను విడుదల చేయడానికి అంగీకరించింది. అయితే ఈ ఒప్పందం కుదరడానికి అంతర్జాతీయంగా చాలా ప్రయత్నాలు జరిగాయి. ఎంత విధ్వంసం జరిగినా సరే, కాల్పుల విరమణకు అంగీకరించబోమని ప్రకటించిన ఇజ్రాయెల్ చివరకు మనసు మార్చుకొని గత శుక్రవారం (24, నవంబరు)నుంచి నాలుగు రోజుల కాల్పుల విరమణకు అంగీకరించింది. మొదటిరోజున ఇజ్రాయెల్ ప్రభుత్వం 24 మంది మహిళా ఖైదీలు, 15 మంది బాలఖైదీలు మొత్తం 39 మందిని వెస్ట్‌బ్యాంక్ సరిహద్దులోని రమల్లాలో ఉన్న ఓజైలుకు తరలించింది. తరువాత వారిని రెడ్‌క్రాస్ సొసైటీకి అప్పగించారు. అటు హమాస్‌కూడా తమ చెరలో బందీలుగా ఉన్న 13 మంది ఇజ్రాయెలీ మహిళలు, చిన్నారులు, థాయ్‌లాండ్‌కు చెందిన 10 మంది, ఒక ఫిలిప్పైన్స్ జాతీయురాలిని సరిహద్దు మీదుగా ఇజ్రాయెల్ అధికారులకు అప్పగించింది. కాల్పుల విరమణ అమల్లోకి రావడంతో దక్షిణ గాజాలో ఉన్న వేలాది నిర్వాసితులు ఉత్తర ప్రాంతానికి పరుగులు తీశారు. అయితే వారిపై మళ్లీ కాల్పులు జరగడంతో ఇద్దరు మరణించగా పలువురు గాయపడ్డారు. ఇదొక అపశ్రుతి. గాజాకు చెందిన పౌరులు ఏ ప్రాంతం నుంచి ఎక్కడకు వెళ్తున్నా ఎటువంటి పరిస్థితిలోను కాల్పులు జరగరాదని ఒప్పందంలో స్పష్టంగా ఉంది కానీ ఇది మొదటి ఉల్లంఘన. ఆ కాల్పులు తాముజరపలేదని ఇజ్రాయెల్ అంటుండడంతో అ దుశ్చర్య ఎవరిదనేది తేలవలసిఉంది. రెండో రోజుకూడా అదేవిధంగా కొందరి విడుదల పరస్పరం జరిగింది. ఒప్పందం ప్రకారం ఇది నాలుగు రోజులు మాత్రమే. ఇజ్రాయెల్-హమాస్‌మధ్య కుదిరిన ఒప్పందం ప్రకారం 150మంది పాలస్తీనా ఖైదీలను ఇజ్రాయెల్ విడుదల చేయవలసి ఉంది. అలాగే హమాస్



విధ్వంసకాండ


తమవద్ద బందీలుగా ఉన్న 240మందిలోని 50 మంది మహిళలను, చిన్నారలను విడుదల చేయవలసి ఉంది. అయితే ఇజ్రాయెల్ జైళ్లలో కొన్నిసంవత్సరాలుగా మగ్గుతున్న పాలస్తీనా ఖైదీలు పెద్ద సంఖ్యలోనే ఉన్నారు. వారి భవితవ్యమే మిటో తెలియదు. వారిని కూడా విడుదల చేయాలని హమాస్ కోరింది కాని ఇజ్రాయెల్ ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేదనే తెలుస్తోంది. అలాగే హమాస్ కూడా తనవద్ద ఉన్న 240 మంది బందీలను పూర్తిగా విడుదల చేయాలని ఇజ్రాయెల్ కోరింది. దానిపై హమాస్ కూడా ఎలాంటి స్పష్టమైన హామీని ఇవ్వలేదనే తెలుస్తోంది. ఇలాంటి అస్పష్ట విధానంతో కాల్పుల విరమణ మొదలయినట్లుగా కనిపిస్తుంది. అదనంగా బందీలను విడుదల చేస్తే, ప్రతి పది మందికి ఒకరోజు చొప్పున కాల్పుల విరమణ పొడిగిస్తామంటూ ఇజ్రాయెల్ చెప్పిందని కొందరు అధికారులు చెబుతున్నారు గానీ, దానిపై కూడా స్పష్టత లేదు. కాల్పుల విరమణ సమయంలోనే గాజాలోకి ఇంధనం, మానవతాసాయాన్ని అందించడానికి కూడా ఇజ్రాయెల్ అనుమతించింది. అయితే ఏ స్థాయిలో అనే అంశంపై కూడా స్పష్టతరాలేదు. మొదటి రోజున దాదాపు 200ట్రక్కుల సాయం గాజాకు అందిందని అధికారులు చెబుతున్నారు కానీ అటువైపు నుంచి సమాచారం లభించలేదు. కాల్పుల విరమణ సమయంలో ఉభయ ప్రాంతాలనుంచి ఎలాంటి రాకెట్ దాడులుజరగరాదనీ, దక్షిణ గాజాగగనతలంలో ఇజ్రాయెల్ యుద్ధ విమానాలు ఎగురకూడదనీ ఒప్పందంలో పేర్కొన్నారు కానీ ఉల్లంఘనలు జరిగినట్లే తెలుస్తోంది. ఉత్తర గాజాలోనూ రోజుకు ఆరుగంటలపాటు యుద్ధవిమానాలు సంచరించకూడదని ఒప్పందంచేసుకున్నట్లు హమాస్ వెల్లడించింది కానీ ఇజ్రాయెల్ అధికారులు చేసిన ప్రకటనలో ఆ ప్రస్తావన లేకపోవడం గమనించవలసిన అంశం. ఒప్పందంలో చాలావిషయాలపై స్పష్టత లేదనే పలువురు విశ్లేషకులు కూడా భావిస్తున్నారు. ఇలాంటిఅస్పష్ట షరతులతో కాల్పుల విరమణ పాటిస్తే అది సజావుగా సాగుతుందా?అన్నదీ సందేహమే. ఈ కాల్పుల విరమణ వల్ల ఉభయవర్గాలు కొత్త వ్యూహాలు రూపొందించుకోవడానికి సమయం దొరుకుతుందనీ, కొందరు బందీలను, ఖైదీలను విడుదల చేసినంతమాత్రాన అసలు సమస్య పరిష్కారం కాదనీ వారు పేర్కొంటున్నారు. ఇక్కడ గమనించవలసిన మరోవిషయం సంధికాలంలో ఇజ్రాయెల్ దళాలు గాజాలో ఎక్కడివిఅక్కడేఉన్నాయి. అంటే ఏ నిముషంలోనైనా మళ్లీకాల్పులు ప్రారంభించవచ్చని దానితో స్పష్టమవుతోంది. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అదేవిషయాన్ని పరోక్షంగాచెప్పారుకూడా. కొందరు బందీలు విడుదలకాగానే మిగిలిన వారిని కూడా రప్పించాలనే డిమాండ్ ఇజ్రాయెల్‌లో వినిపించింది. ప్రభుత్వం ఆవిధంగా కోరితే పదిమందిబందీలకు ఒకరోజు చొప్పునకాల్పుల విరమణను పొడిగించవలసి ఉంటుంది గనుక అందుకు ప్రభుత్వం సిద్ధపడుతుందా! అన్నది చూడాలి. మొత్తం బందీలను అందరిని తొలుత విడిపించుకోవడం చాలా అవసరం. ఖతార్, అమెరికా, ఈజిప్ట్ చొరవతో కుదిరిన ఈ ఒప్పందం మరింత పకడ్బందీగా, రెండు ప్రాంతాలకు సమాన ప్రయోజనాలు కలిగే విధంగా జరిగి ఉంటే మరింత మంచి ఫలితాలు కనిపించేవి. ●

# పటిష్టమైన రాజ్యాంగంతోనే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం!



**సుంకవల్లి సత్తిరాజు**

భారతదేశం జనాభా విషయంలో స్వల్ప స్థాయిలో చైనానుఅధిగమించి, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశంగా అవతరించింది. ఐదవ ఆర్థికవ్యవస్థగా రూపాంతరం చెందింది. భారతదేశంలో 22 గుర్తించబడిన భాషలున్నాయి. 1600లకుపైగా గుర్తించని లిపి లేని భాషలున్నాయని తెలుస్తున్నది. 'పీపుల్స్ లింగ్విస్టిక్ సర్వే ఆఫ్ ఇండియా' నివేదిక భారతదేశంలో 780 భాషలున్నాయని అంచనా. సుమారు 8మతాలు తమ అస్థిత్వం కొనసాగిస్తున్నాయి. 28 రాష్ట్రాలు, 8కేంద్రపాలిత ప్రాంతాలున్నాయి. భారతదేశం విభిన్న నాగరికతలకు ప్రతిరూపం. అనేకమైన భాషలతో సంస్కృతులతో, మతాలతో విరాజిల్లుతున్న భారతదేశం భిన్నత్వంలో ఏకత్వానికి ప్రతీక. ఈ కారణంగానే భారత్‌ను ఒక ఉపఖండంగా పిలుస్తారు. అనేకమైన వైరుధ్యాల కలయికగా శాంతి, సహనం, సౌభ్రాతృత్వంతో మనుగడ సాగిస్తున్న భారతదేశం పరాయి పాలకుల ఏలుబడిలో శతాబ్దాల తరబడి మగ్గిపోయింది. ముఖ్యంగా తెల్లదొరల వలస పాలనలో దేశంలోని ప్రజల మధ్య అనేక విభేధాలు వచ్చి ఈనాటికీ ఆ విభేదాలకు చెందిన అవశేష జాఢ్యాల అవలక్షణాలు ప్రజలను పట్టిపీడిస్తున్నాయి. రాజకీయాల అవలక్షణాలను పెంపి పోషిస్తున్నాయి. ఇలాంటి పరిణామాలకు అడ్డుకట్ట వేయవలసిన తరుణం ఆసన్నమైనది. బ్రిటిషువారుదేశం వదలిపోయే నాటికి దేశ ప్రజలు కులాలవారీగా, మతాల వారీగా చీలిపోయారు. పాకిస్థాన్ మత ప్రాతిపదికన విడిపోయింది. దేశ విభజన అనేక పరిణామాలకు దారితీసింది. ఎన్నో రకాల వైరుధ్యాలతో కూడిన భారతదేశాన్ని ఒక్కటిగా చేసి, దేశ సమైక్యత సమగ్రత, సార్వభౌమత్వ పరిరక్షణకు, పటిష్టమైన యంత్రాంగం అవసరమైనది. అందుకోసం విశేషమైన కృషి జరిగింది. ఎన్నో రకాల వైరుధ్యాలు అగుపించే దేశాన్ని కాపాడేందుకు ఒక పటిష్టమైన రాజ్యాంగం అవసరం. అలాంటి రాజ్యాంగ రచన కోసం రాజ్యాంగ పరిషత్ ఏర్పడింది. రాజ్యాంగ పరిషత్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ స్వాతంత్ర్యానికి పూర్వమే పురుడుపోసుకుంది. దేశ ప్రజల మధ్య ఎలాంటి విభేధాలు లేకుండా ఏకతాటిపై నడపడానికి రాజ్యాంగం అవసరమని ఎంతో మంది మేధావులు సూచించిన ఫలితంగానే 1946 డిసెంబరు 6వ తేదీన రాజ్యాంగ సభ ఏర్పడింది. రాజ్యాంగ రచనకోసం ఎంతోమంది ప్రముఖులు అవిశ్రాంతంగా కృషి చేశారు. వీరిలో అంబేద్కర్ పాత్ర అత్యంత కీలమైనది. బ్రిటన్, అమెరికా, రష్యా, కెనడా, ఐర్లాండ్, జర్మనీ లాంటి సుమారు 60 దేశాలకుపైగా రాజ్యాంగాలను పరిశీలించి, తీవ్ర కసరత్తు జరిపిన రాజ్యాంగసభ ఆయా దేశాల రాజ్యాంగాలలోని కొన్ని ముఖ్యమైన అంశాలను మన రాజ్యాంగంలో చేర్చడం జరిగింది. భారత ప్రజల విశాల ప్రయోజనాల కోసం జరిగిన సుదీర్ఘ కసరత్తు ఫలితమే భారత రాజ్యాంగ ఆవిర్భావం. స్వాతంత్ర్యానంతరం ఎన్నో కుల, మత, ప్రాంత, భాషా, సంస్కృతులతో నిండిన భారత దేశాన్ని పటిష్టంగా నడపడానికి శక్తివంతమైన రాజ్యాంగం తయారు చేయబడింది. పలువురు భారతీయ మేధావులు సభ్యులుగా గల రాజ్యాంగ రచనలో కీలకపాత్ర వహించిన అంబేద్కర్ చరిత్రలో సువర్ణాధ్యాయం లిఖించుకున్నారు. ఆయన ఆలోచనలకు ప్రతిరూపమే భారతరాజ్యాంగం 165రోజుల సమావేశాల్లో విస్తృత మేథోమధనం జరిపి రెండు సంవత్సరాల 11 నెలల 18రోజుల నిర్విరామకృషి తర్వాత 114రోజులు శ్రమించి, చేతి రాతతో 22 అంగుళాల పొడువు, 11 అంగుళాల వెడల్పు కలిగిన అతిపెద్ద భారత లిఖిత రాజ్యాంగం 1949 నవంబర్ 26వ తేదీన ఆమోదం పొందింది. రాజ్యాంగం ఆమోదించిన నవంబర్ 26వ తేదీని రాజ్యాంగ దినోత్సవంగా పరిగణిస్తున్నాం. 1950 జనవరి 26 నుండి భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి సర్వసత్తాక, సామ్యవాద, లౌకిక, ప్రజాస్వామ్య గణతంత్ర దేశంగా భారతదేశం ఆవిష్కరించబడింది. హిందీ, ఆంగ్ల భాషల్లోరాయబడ్డ భారత రాజ్యాంగ లిఖిత ప్రతులు పటిష్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్యసురక్షితంగా ఉంచబడ్డాయి. భారత రాజ్యాంగంలో కార్యనిర్వాహక వ్యవస్థ, శాసన వ్యవస్థ, న్యాయవ్యవస్థ భారతదేశాన్ని ముందుకు నడిపించడానికి ఏర్పాటుచేయబడ్డ పటిష్టమైన యంత్రాంగాలు. ఇందులో ఏ వ్యవస్థ పనిచేయకపోయినా ప్రజలకు తీరని అన్యాయం జరుగుతుంది. ప్రజాస్వామ్య మనుగడే ప్రశ్నార్థకమవు




తుంది. భారత ప్రజాస్వామ్య మనుగడకు ఈ మూడు వ్యవస్థలు మూడు స్థంభాల వంటివి. భారత పౌరులకు రాజ్యాంగంలో ప్రాథమిక హక్కులు ఇవ్వబడ్డాయి. దేశంపట్ల ప్రజలకున్న బాధ్యతలను గుర్తుచేసి, కార్యోన్ముఖులను చేయడానికి 1976 సంవత్సరంలో పౌరులకు ప్రాథమిక బాధ్యతలు కూడా అప్పగించడం జరిగింది. ఈ యేడాది నవంబర్ 26వ తేదీన 74వ రాజ్యాంగ దినోత్సవాన్ని జరుపుకుంటాం. ఇతర దేశాల రాజ్యాంగాలకంటే భారత దేశ రాజ్యాంగం అతివిశిష్టమైనది. మనదేశం అతిపెద్ద ప్రజాస్వామిక దేశం. అతిపెద్ద లిఖిత రాజ్యాంగం మనది. రాజ్యాంగంలో పొందుపరచబడ్డ నియమ నిబంధనలకు అనుగుణంగా కేంద్ర, రాష్ట్రాలు పరిపాలన సాగించాలి. దేశ భద్రత దృష్ట్యా కేంద్రానికి ఎక్కువ అధికార బాధ్యతలు అప్పగించబడ్డాయి. కేంద్ర, రాష్ట్రాల మధ్య అధికార పంపిణీ సజావుగా జరగడానికి విస్తృతంగా ఏర్పాట్లు జరిగాయి. దేశంలో పరిపాలన సజావుగా సాగడానికి విభిన్నమైన వ్యవస్థలున్నాయి. న్యాయవ్యవస్థ, పరిపాలనా యంత్రాంగం, కార్యనిర్వాహక వ్యవస్థలు పారదర్శకంగా పనిచేయడానికి తగిన యంత్రాంగం రాజ్యాంగంలోనే పొందుపరచబడింది. స్వతంత్ర ప్రతిపత్తితో కూడిన వ్యవస్థలు కూడా ప్రభుత్వ తప్పిదాలను, పాలనాపరమైన లోపాలను ఎత్తిచూపడానికి, పర్యవేక్షించడానికి మందలించడానికి కూడా విస్తృతమైన ఏర్పాట్లు మన రాజ్యాంగం కల్పించింది. స్థానికసంస్థలకు కూడా రాజ్యాంగం ద్వారా ఎన్నో అధికారాలు కట్టబెట్టడం జరిగింది. భారతదేశం గ్రామాలతో కూడిన విశాలమైన దేశం. గ్రామాలు బాగుంటేనే దేశం సర్వతోముకాభివృద్ధి చెందుతుందనే గాంధీ ఆశించిన గ్రామస్వరాజ్యం నెరవేరలేదు. ఎవరికి వారు అధికారాలను తమ గుప్పిట్లో పెట్టుకుని అధికార వికేంద్రీకరణకు మొగ్గుచూపకపోవడం వలన గ్రామాలు ఇంకా కనీస మౌలిక సదుపాయాలు వెనుకబడి ఉన్నాయి. గ్రామపరిపాలన పార్టీలకతీతంగా జరగాలి. దురదృష్టవశాత్తు గ్రామీణ వాతావరణం కూడా రాజకీయాల పుణ్యమా అని కలుషితమైపోయింది. కొన్ని స్థానికసంస్థల ఎన్నికలు పార్టీలకతీతంగా జరిగినా గ్రామాల్లో రాజకీయ రణరంగంమాత్రం తప్పడం లేదు. పంచాయతీలతో పాటు, మండల, జిల్లాపరిషత్, మున్సిపాలిటీలు, కార్పొరేషన్లకు కూడా పార్టీలకతీతంగా ఎన్నికలు జరగాలి. పార్లమెంటు, అసెంబ్లీ ఎన్నికలు మినహా మిగిలిన అన్ని వ్యవస్థలు రాజకీయాలకతీతమైన పాలనా యంత్రాంగం కలిగి ఉండాలి. ప్రభుత్వాల జోక్యం పనికిరాదు. స్వతంత్ర ప్రతిపత్తిగల సంస్థల్లో ప్రభుత్వాల ప్రమేయం ఉండకూడదు. ప్రభుత్వరంగంలోని వివిధ కార్పొరేషన్లను రాజకీయాలకతీతంగా దూరంగా ఉంచాలి. కేవలం వీటిపై ప్రభుత్వాలకు పర్యవేక్షణ ఉండాలే తప్ప అజమాయిషీ మాత్రం ఉండకూడదు. వీటిలో జరిగే అవకతవకలను ఎత్తిచూపడానికి చట్టబద్ధమైన అధికారాలతో కూడిన స్వతంత్ర పర్యవేక్షణా సంస్థ ఉండాలి. ఇక మనదేశంలో ఎన్నికలు అత్యంత ఖరీదైన వ్యవహారంగా మారిపోయాయి. ఈ పరిస్థితులు మారాలి. మితిమీరిన ఎన్నికల వ్యయం తగ్గించాలి. సాంకేతిక పరిజ్ఞానం వెల్లివిరిసిన ఈ ఆధునిక యుగంలో కూడా రాజకీయ పార్టీల ప్రచారానికి మైకులహోరు, ప్రచారజోరు అవసరమా? దీనివలన ప్రజలకు అసౌకర్యం కలగడం లేదా? ప్రచార పటోటపాలకు అయ్యే ఖర్చంతా అంతిమంగా ప్రజల నెత్తిపై పడకతప్పదు. ఈ నేపథ్యంలో ఎవరు గెలిచినా, ఓడినా అంతిమ బాధితులు ప్రజలేనన్న సత్యంఅవగతం కావాలి. ప్రజలకు రాజ్యాంగం అనేక ప్రాథమిక హక్కులు, ప్రాథమిక బాధ్యతలు ఇవ్వడంజరిగింది. కాలానుగుణంగా మన రాజ్యాంగంలో మార్పులు, చేర్పులు చేసుకుంటూ ముందుకుసాగుతున్నాం. ఎన్ని రాజ్యాంగ సవరణలు జరిగినా అవి పాలకుల సౌలభ్యానికే తప్పపాలితుల సౌకర్యానికి కాదన్నభావన ప్రజల్లో గూడుకట్టుకుపోయింది. ప్రజా సమస్యలు అపరిష్కృతంగా మిగిలిపోతున్నాయి. దశాబ్దాలతరబడి చట్టబద్ధమైన వ్యవస్థలు నిర్వీర్యమవుతూనే ఉన్నాయి. స్వయం ప్రతిపత్తిగల సంస్థలన్నీ కుప్పకూలిపోతూనే ఉన్నాయి. స్వతంత్ర ప్రతిపత్తి గల వ్యవస్థలను పటిష్టం చేయాలి. వాటికి నిష్పాక్షికంగా పనిచేసే పరిస్థితులుకల్పించాలి. భారతదేశం స్వాతంత్ర్యం తర్వాత అనేకరంగాల్లో అభివృద్ధిచెందింది. అయినా ఇంకా ఎన్నోసమస్యలు దేశంలో అలాగే ఉన్నాయి. పేదరికం పోవాలంటే ఆర్థికఅంతరాలను అరికట్టాలి. ఉపాధి అవకాశాలపెంపువలన మాత్రమే అభివృద్ధి సాధ్యపడుతుంది. ప్రజల అవసరాలు తీరుతాయి. నిరంతరం రాజకీయ వ్యవహారాల్లోనే తల మునకలు కావడం అభివృద్ధికి విఘాతం. అలాగే రాజకీయ పార్టీలఎన్నికల వాగ్దానాలపై ఎన్నికల సంఘందృష్టి సారించాలి. ఎన్నికలవరకే రాజకీయాలుండాలి. ఎన్నికల అనంతరం రాజకీయభావజాలం వదిలేసి ప్రజాశ్రేయస్సే పరమావధిగా పనిచేయాలి. వ్యవస్థలమధ్య ఏర్పడే వివాదాలను రాజ్యాంగపరిధిలో పరిష్కరించుకోవాలి. రాజ్యాంగం పటిష్టంగా అమలు జరిగినప్పుడే ప్రజాస్వామ్య మనుగడ సాధ్యం. ●

# గుంటూరు వార్త

## 27న 'యువగళం' బహిరంగ సభ : ప్రత్తిపాటి

చిలకలూరిపేట,నవంబర్25,ప్రభాతవార్త: రాష్ట్ర రాజకీయాలలో పెను మార్పులకు సంకేతంగా మలివిడత యువగళం తొలి భారీ బహిరంగసభ ఉండబోతుందని మాజీమంత్రి, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షుడు,జోన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి పుల్లారావు అన్నారు. తాటిపాకలో ఈనెల 27వ తేదీన రాజోలు, పొదలాడ నుంచి 27వ యువగళం పాదయాత్ర పున: పారంభించనున్న నేపద్యంలో ప్రత్తిపాటి అక్కడ ఎర్పాట్లను పర్యవేక్షించారు. దీనిలో భాగంగా పాదయాత్ర ఎర్పాట్లపై పొదాలాడలో ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నేతలతో, మాజీమంత్రి, జాన్2 ఇన్‌చార్జి ప్రత్తిపాటి శనివారం సమావేశమయ్యారు. బహిరంగసభకు జనసమీకరణపై నియోజకవర్గాల ఇన్‌చార్జిలకు దశాదిశా నిర్దేశం చేశారు. తాటిపాక కూడలిలో బహిరంగసభ ఎర్పాట్లను నేతలతో కలిసి పరిశీలించారు. రూట్‌మ్యాప్,



సభ నిర్వహణకు సంబందించి అంశాలపై లోకేష్‌తో ఫోన్‌లో మాట్లాడారు. యువగళం బహిరంగభ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జిలు సహ ముఖ్య నేతలంతా హజరుకానుండటం ఈ కార్యక్రమం మరో ప్రత్యేకత అని తెలియచేశారు. యువగళం ప్రారంభమైన కుప్పంలో ఎలాగైతే నాటి సభకు పార్టీ నేతలు, శ్రేణులంతా తరలి వచ్చారో అదేవిధంగా ఈ సభకు కూడా తరలివస్తారని అన్నారు. జగన్ పాపాలకు బలికాబోతున్న వైసిపి ప్రజాప్రతినిధులను చూస్తే జాలేస్తోందన్నారు. జగన్ పాపాలు అరాచకాలే వారి రాజకీయ జీవితాలకు సమాధి కాబోతున్నాయన్నారు. బుర్ర ఉన్నవాళ్లు ఎవ్వరైనా ఇసుక ఉచితంగా ఇచ్చినందుకు కూడా కేసు పెడతారా అని ప్రశ్నించారు. అదేవిధంగా చంద్రబాబుకు ఎలాంటి సంబంధం లేకపోయినా మద్యం కేసు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇలానే కేసులు పెడితే సిఎం జగన్‌రెడ్డి చేసిన తప్పుడు పనులు, అనాలోచిత నిర్ణయాలకు జగన్ జీవితకాలంలో జైలునుంచి బయటకు రాలేరని ఎద్దేవా చేశారు. సిఎం జగన్‌రెడ్డి పాలన ఎక్స్‌పైరీ డేట్ దగ్గరకు వచ్చిందని, 4నెలలు టిడిపి శ్రేణులు అప్రమత్తంగా ఉంటే చాలునని, 175 నియోజకవర్గాలలో ఎక్కడా జగన్ పార్టీ గెలిచే పరిస్థితి లేదన్నారు. చంద్రబాబు జైలుకు వెళ్లి వచ్చినతరువాత టిడిపి 160 సీట్లు గెలవడం ఖాయమని, మిగిలిన 15 సీట్లు కూడా వైసిపికి పోయే పరిస్థితి లేదని, అవికూడా టిడిపి గెలిచే అవకాశం ఉందన్నారు. జగన్‌రెడ్డి దెబ్బతో ప్రజలంతా రాష్ట్ర భవిష్యత్ ఏమైపోతుందనే భయాందోళనలో ఉన్నారని ప్రత్తిపాటి ఆవేదన వ్యక్తం చేశారు. యువత, మహిళలు,రైతులు, అందరిని జగన్ దారుణంగా మోసం చేశారని ప్రత్తిపాటి మండిపడ్డారు. ఒక అవకాశం ఇద్దామని ఓటేస్తే జగన్ తన అవినీతి, అరాచక విశ్వరూపం మొత్తం చూపించారనే ప్రతినోటా వినబడుతుందన్నారు. ఈ పరిస్థితులలో నిర్వహిస్తున్న బారీ బహిరంగసభ కావడంతో యువగళం తొలిరోజు కార్యక్రమసభను ప్రతిష్టాత్మకంగా తీసుకున్నామని ప్రత్తిపాటి తెలిపారు.

## వర్సిటీలో రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు25, ప్రభాతవార్త: వర్సిటీలో ఈనెల 27న 74వ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నట్లు రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి.కరుణ పేర్కొన్నారు. వర్సిటీలోని డాక్టర్ అంబేద్కర్ చైర్ ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ఛీఫ్ ప్యాట్రన్‌గా ఉన్న ఈ వేడుకలకు గుంటూరు రేంజి ఇన్‌స్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ జి. పాలరాజు ముఖ్యఅతిధిగా పాల్గొంటారన్నారు. గౌరవ అతిధిగా ఏపి అగ్రికల్చర్ స్పెషల్ కమీషనర్ సి.హెచ్ హరికిరణ్, ప్రత్యేక అతిధులుగా రెక్టార్ ఆచార్య పి.వరప్రసాదమూర్తి, వర్సిటీ కళాశాలల ప్రిన్సిపాల్స్ ఆచార్య సి.హెచ్. స్వరూపరాణి, ఆచార్య కె.గంగాధరరావు, ఆచార్య పి.సిద్దయ్య, ఆచార్య ఇ.శ్రీనివాసరెడ్డి, ఆచార్య ఎ.ప్రమీళారాణి, ఆచార్య పి.జాన్సన్, అంబేద్కర్ చైర్ ప్రొఫెసర్ వై.అశోక్‌కుమార్, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కనపర్తి అబ్రహం లింకన్ తదితరులు పాల్గొంటారని రిజిస్ట్రార్ తెలిపారు.

## ప్లాస్టిక్ రహిత యూనివర్సిటీగా ఏఎన్‌యును నిలపాలి

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబరు25, ప్రభాతవార్త: వర్సిటీని ప్లాస్టిక్ రహిత యూనివర్సిటీగా తీర్చిదిద్దాలని వీసి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ అన్నారు. వర్సిటీలోని ఎన్‌ఎస్ఎస్ విభాగం ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన ప్లాస్టిక్ వ్యర్థాల నిర్మూలన కార్యక్రమంలో



ఇంజనీరింగ , ఫార్మశీ, సైన్స్ కళాశాలల ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు వర్సిటీలోని ప్రధాన రోడ్ల పక్కన, కార్యాలయాల పక్కన ఉన్న ప్లాస్టిక్‌ను తొలగించారు. వర్సిటీని సుందరంగా తీర్చిదిద్దేందుకు ఇటువంటి కార్యక్రమాలను ఒక ప్రణాళిక ప్రకారం నిర్వహిస్తున్నట్లు ఎన్ఎస్ఎస్ వర్సిటీ ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ డి.రవిశంకర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అధికారులు డాక్టర్ సి.హెచ్.రవికుమార్, డాక్టర్ యుగంధర్ రెడ్డి, డాక్టర్ డి.శ్రీనివాసరావు, వర్సిటీ ఇంజనీర్ కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## శివాలయంలో పారిశుద్ధ్యపనులను పరిశీలించిన ఎంపి


పెదకాకాని,నవంబర్25ప్రభాతవార్త: కార్తీకమాసం సందర్బంగా పెదకాకాని శివాలయంకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యరామిరెడ్డి సూచించారు.శనివారం ఉదయం పెదకాకాని శివాలయం పరిసరప్రాంతాన్ని ఆయన ఆలయచైర్మన్ శివశంకర్‌రావు అలయ ఈ.వో.శ్రీనివాసరెడ్డి,పెదకాకాని వైసిపినాయకులు శ్యామ్‌ముఖర్జీతో కలిసిపరిశీలించారు.దేవస్థానంపరిసర ప్రాంతాన్ని పరిశుభ్రతవిషయంలో గతంకంటే



మెరుగ్గాఉందని ఇంకామొక్కలు నాటి ఆలయపరిసరప్రాంతం పచ్చదనంగా ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వాహనాలు పార్కింగ్,పాదరక్షలకు నిర్ణీతప్రాంతాన్ని నిర్ణయించాలన్నారు.కాకాని శివాలయమును పరిశీలించే సమయంలో ఒకభక్తుడు రాజశేఖర్ వచ్చి కొబ్బరికాయలు, పూజాసామానులు పాలప్యాకెట్లు అధికధరలకు అమ్ముతున్నారాని ఎంపి. అయోధ్యరామిరెడ్డి ముందు ముఖాముఖిగా తెలిపారు.వెంటనే కాంట్రాక్టర్ భాస్కర్‌ను మరియు అలయసహాయకమీషనర్‌ని ఇది సరైనపద్ధతికాదని అధికధరలకు విక్రయిస్తే తదుపరి చర్యలుప్రభుత్వం తరపున తప్పదని హెచ్చరించారు.అలయకమిషనర్శ్రీనివాస్‌రెడ్డి ధరలపట్టిక ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు.రేపు ఏర్పాటు చేస్తానని కాంట్రాక్టర్ తెలిపారు.ఈపర్యటనలో పలువురువైసిపి శ్రేణులు,పాలకమండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## 'సామాజిక బాధ్యత హర్షణీయం'

గుంటూరు విద్య,నవంబర్ 25,ప్రభాతవార్త : మలబార్ లాంటి కార్పొరేట్ వ్యాపార దిగ్గజం తన వార్షిక ఆదాయంలో కొంత మొత్తాన్ని సామాజిక సంస్థాగత బాధ్యత రూపంలో సమాజ సేవకు ఉపయోగించడం ఎంతైనా హర్షనీయమని ప్రముఖ వైద్యురాలు డాక్టర్ బూసిరెడ్డి దీప్తిరెడ్డి అన్నారు.విశిష్ట ఆభరణాల ప్రదర్శన కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా విచ్చేసిన బూసిరెడ్డి దీప్తిరెడ్డి



మాట్లాడారు.ఆధ్యాత్మికవేత్త పెద్ది రమణారావు కూడా కార్యక్రమానికి హాజరై వినియోగదారులను ఉద్దేశించి మాట్లాడారు.మలబార్ సంస్థ తన సామాజిక బాధ్యతగా ఆరోగ్యం ఉచిత విద్య నిరుపేదలకు గృహా నిర్మాణం మహిళా సాధికారిక ఇంకా పర్యావరణ రక్షణ విభాగాల్లో తమ వంతు సాయం అందించడం ఎంతైనా అభినందించదగ్గ విషయమన్నారు.ఈ తరహా ఆభరణాల ప్రదర్శన ముఖ్యంగా మహిళాలోకాన్ని ఎంతగానో ఆకర్షిస్తుందని అభిప్రాయపడ్డారు.వివిధ ఆభరణాల తయారీలో ఎంతగానో కళాత్మకత ఉట్టి పడడం ఈ ప్రదర్శన ముఖ్య ఆకర్షణగా నిలిచిందని పలువురు వక్తలు అభిప్రాయపడ్డారు.స్టోర్ హెడ్ నదీర్,మార్కెటింగ్ మేనేజర్ గోపి కిరణ్‌లు మాట్లాడుతూ ఈ ప్రదర్శన నవంబర్ 27వ తేది వరకు కొనసాగుతుందన్నారు.22 క్యారెట్ల పాత బంగారం మార్పిడిపై జీరోశాతం తగ్గింపును వినియోగదారులు పొందవచ్చని తెలిపారు.కార్యక్రమంలో ఆనం బాల వాణి,శ్రావణి,అన్నపురెడ్డి సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## రూ.కోటి20 లక్షలతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన



పెదకాకాని,నవంబర్25ప్రభాతవార్త: పెదకాకాని మండలంలో కోటి20 లక్షల రూపాయలతో పలు అభివృద్ధికార్యక్రమాలకు శంకుస్థాపనను అగతవరపాడు, వెనిగండ్ల, పెదకాకాని గ్రామంలలో స్థానికశాసనసభ్యుడు కిలారి వెంకట రోశయ్య శనివారం అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వంఅన్ని విధాలాపేదల పక్షాన పని చేస్తుందని పేదబడుగు బలహీన వర్గాలకు సంక్షేమ పధకాల మరియు వారి అభివృద్ధిలక్ష్యంగా పెట్టుకొని వైయస్సార్‌ప్రభుత్వం పని చేస్తుందని వెంటనే ఈశంకుస్థాపన యొక్క అభివృద్ధి పనులను ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు.

## కోవిడ్-19 ఇప్పటికీ మనతోనే ఉంది: ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం

మంగళగిరి,నవంబర్ 25,ప్రభాతవార్త : కోవిడ్-19 ఇప్పటికీ మనతోనే కలసి ప్రయాణం చేస్తుందని ప్రపంచ సైన్స్ అకాడమీ అధ్యక్షురాలు ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం అన్నారు.కెఎల్ డీమ్డ్ యూనివర్సిటి 13వ స్నాతకోత్సవం వేడుకకు ముఖ్యఅతిధిగా హాజరైన ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు.వడ్డేశ్వరంలోని గ్రీన్‌ఫీల్డ్ క్యాంపస్‌లో జరిగిన ఈ వేడుకకు వేలాదిగా విద్యార్థులు,తల్లిదండ్రులు పాల్గొనడంతో ఆ ప్రాంతమంతా పండుగ వాతావరణం నెలకొంది.ముఖ్యఅతిధి ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం,గౌరవాతిధులు డాక్టర్ సిఎన్ఆర్ రావు,అతిధి ప్రొఫెసర్ జి.యు.కులకర్ణి,సినీనటుడు ఎం.మురళీమోహన్‌లకు కెఎల్ డీమ్డ్ యూనివర్సిటీ తరుపున చాన్సలర్

**--ఘనంగా కెఎల్‌యు 13వ స్నాతకోత్సవం**
**--4465 మంది విద్యార్థులకు డిగ్రీల ప్రదానం**
**--38మందికి స్వర్ణం,41మందికి రజత పతకాలు**

డాక్టర్ కోనేరు సత్యనారాయణ గౌరవ డాక్టరేట్ లను ప్రధానం చేశారు.ఈ సందర్బంగా ముఖ్యఅతిధి ప్రొఫెసర్ క్వరైషా అబ్దుల్ కరీం మాట్లాడుతూ కోవిడ్ 19 మహమ్మారి ప్రపంచవ్యాప్తంగా ఉన్న మానవాళి పరస్పర అనుబంధాన్ని దెబ్బతీసిందన్నారు.ఒక సంవత్సరం కంటే తక్కువ వ్యవధిలో 6సమర్థవంతమైన వ్యాక్సిన్‌ల అపూర్వమైన అభివృద్ధికి శాస్త్రవేత్తలు కృషిచేశారని తెలిపారు.కోవిడ్-19 ఇప్పటికీ మనతోనే ఉందన్నారు.మనం సార్స్-కోవ్-2తో ఎక్కువకాలం జీవిస్తున్నందున,రోగ లక్షణాల నుంచి లేదా తేలికపాటి లేదా లక్షణరహిత సంక్రమణ నుంచి మరియు టీకాలు వేసుకున్న కొంతమంది వ్యక్తులు అనుభవించే అసంబద్ధమైన దీర్ఘకాలిక పరిణామాల నుంచి తాము అనేక కొత్త విషయాలను నేర్చుకుంటున్నామన్నారు.

**విద్య అంటే కేవలం వాస్తవాలు,అంకెలను గుర్తుపెట్టుకోవడం కాదు: -ప్రొఫెసర్ జి.యు.కులకర్ణి**

విద్య అంటే కేవలం వాస్తవాలు,అంకెలను గుర్తుపెట్టుకోవడం కాదన్నారు.విద్య స్వీయ పరివర్తనకోసమే "నిజాయితీ మరియు ధర్మం యొక్క మూలం మంచి విద్యలో ఉందని తత్వవేత్త ప్లూటార్క్ అన్నారని గుర్తుచేశారు.

**ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న : సినీ నటుడు మురళీమోహన్**

ప్రముఖ సినీ నటుడు ఎం.మురళీమోహన్ మాట్లాడుతూ తాను పుట్టి పెరిగింది ఏలూరు జిల్లాలోని చాటపర్రు గ్రామమని తెలిపారు.పదిమందికి సాయం చేయడంలో కలిగే ఆనందం మాటల్లో చెప్పలేనిదన్నారు.నాటక రంగంపై మక్కువతో తాను విజయవాడలోని నటరాజ కళామండలితో కలసి



స్టేజ్ డ్రామాల్లో చురుగ్గా పాల్గొనేవాడినన్నారు.అనుకోకుండా అదృష్టవశాత్తు తాను వెతకకుండానే సినిమా రంగంలోనికి ప్రవేశించినట్లు పేర్కొన్నారు.సంవత్సరాలు గడిచేకొద్ది,చిత్రపరిశ్రమలో తాను ఇంతింతై వటుడింతై అన్నట్లు ఎదిగినట్లు తెలిపారు.

-కెఎల్‌యు చైర్మన్‌కోనేరు సత్యనారాయణ మాట్లాడుతూ విద్యార్థులు జాతీయ అంతర్జాతీయ కంపెనీల్లో అత్యధికంగా రూ.50లక్షలకు పైగా వార్షిక ప్యాకేజిలతో ఉద్యోగాలు పొందడం ఆనందంగా ఉందన్నారు.ఈ ఏడాది 4465మంది విద్యార్థులకు డిగ్రీలు ప్రధానం చేస్తున్నట్లు స్పష్టంచేశారు.అందులో 219మంది పిహెచ్‌డి,449మంది పోస్టు గ్రాడ్యుయేషన్,3,797మంది గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసుకున్న విద్యార్థులున్నారన్నారు.గత విద్యా సంవత్సరంలో అత్యంత ప్రతిభ కనబరిచిన 38మంది విద్యార్థులకు బంగారు,41మందికి రజిత పతకాలను,నగదు బహుమతులను అందించనున్నట్లు ఆయన చెప్పారు.వివిధ విభాగాల్లో సుమారు 170జాతీయ,అంతర్జాతీయ ప్రాజెక్టులను విజయవంతం చేశారన్నారు.అందుకు యూజిసి నుండి కెఎల్‌యు కు వందకోట్లు నిధులు కేటాయించబడినట్లు పేర్కొన్నారు.ఈ వేడుకలో యూనివర్సిటీ కార్యదర్శి కోనేరు శివకాంచనలత,వైస్ చైర్మన్ కోనేరు రాజాహరీన్,ప్రొఫెసర్ చాన్సలర్ డాక్టర్ కె.ఎస్.జగన్నాధరావు,వైస్ చాన్సలర్ డాక్టర్. జి.పార్ధసారధివర్మ,ప్రొ వైస్ చాన్సలర్ డాక్టర్ ఎవిఎస్ ప్రసాద్,డాక్టర్ ఎన్.వెంకట్‌రామ్,రిజిస్ట్రార్ డాక్టర్ కె.సుబ్బారావు,అన్ని విభాగాల

## ప్రతి ఇంటికీ 'బాబు భరోసా': నసీర్

గుంటూరు, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి: బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గుంటూరుతూర్పు నియోజకవర్గం ఇన్‌చార్జి మొహమ్మద్ నసీర్ ఆధ్వరనయంలో పాత 14వ డివిజన్ కొత్త 13వ డివిజన్ గంటలమ్మా చెట్టు , చౌత్ర సెంటర్, చలమయ్య కాలేజీ సెంటర్, వంగ వారి వీధి, కనుమూరి వారి వీధి ప్రాంతాల్లో ఇంటింటికీ తిరిగి తెదేపా అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చే సంక్షేమ పథకాల మ్యానిఫెస్టెను స్థానిక టిడిపి నాయకులు, జనసేన నాయకులు కలిసి ప్రజలకు వివరించారు..ఈసందర్భంగా నసీర్ మాట్లాడారు..



రాష్ట్రంలో జగన్‌రెడ్డి ప్రభుత్వం చ్చాక సామాన్య, మధ్యతరగతి కుటుంబాలు అన్నీ అర్థికంగా ఇబ్బందులకు గురవుతున్నాయన్నారు. ప్రజలు ఈ ప్రభుత్వాన్ని ఇక భరించలేమని అనే విధంగా ఈ ప్రభుత్వం దోపిడీ చేస్తోందనాననరు. ముఖ్యంగా పేదల ప్రజలపై అధికభారాలు మోపుతోందని నసీర్ దుయ్యబట్టారు. కార్యక్రమంలో తాడిబోయిన చిన్నబుజ్జి, షేక్ కరిముల్లా, చల్లా ఆంజనేయ ప్రసాద్, ఎస్‌కెరఫీ, కొత్తూరు వెంకట్, విజయ్, మీరా, మహమ్మదా బాజీ, లక్ష్మణ మాలకొండయ్య, నరేంద్ర, హఫీజ్, చల్లా చంద్రం, సుఫియా, కార్పొరేటర్లు సమత, అశోక్, శ్రీను నాయక్, చిరంజీవి, జనసేన నాయకులు పసుపులేటి నరేష్, కొలసాని శివనాగేశ్వరరావు, శివప్రసాద్, యుగంధర్ తదితరులు పాల్గొన్నారు

## 'ఉపాధ్యాయులపై కక్షసాధింపు చర్యలు మానుకోవాలి'



గుంటూరు, నవంబర్ 25, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వ ఉపాధ్యాయులపై జగన్‌రెడ్డి ప్రభుత్వం అనుసరిస్తున్న కక్షసాధింపు చర్యలనుతక్షణే మానుకోవాలని రాష్ట్ర టిడిపి బిసి సెల్ ఉపాధ్యక్షుడు కంచర్ల శ్రీనివాసరావు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. కొరిటెపాడులోని తన కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. జగన్ ప్రభుత్వం ప్రవీణ్ ప్రకాష్ లాంటి వికృత మనస్తత్వం కలిగిన అధికారిని అడ్డుపెట్టుకుని ఉపాధ్యాయులను మానసికంగా ఆందోళనకు గురిచేయటం సబబు కాదన్నారు.. ఉపాధ్యాయుల సంక్షేమానిన పట్టించుకోని ప్రవీణ్ ప్రకాష్‌కు ఉపాధ్యాయులును వేధించే అధికారం ఎక్కడిదని ప్రశ్నించారు. ఉపాధ్యాయులను నరకయాతనకు గురిచేస్తున్న జగన్ ప్రభుత్వానికి రానున్న రోజుల్లో ఉపాధ్యాయులు బుద్ధిచెప్పటం తధ్యమన్నారు.

## వివా.వివిఐటి విద్యార్థుల కార్తీక దీపోత్సవం

పెదకాకాని,నవంబర్25ప్రభాతవార్త: కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని వివావివిఐటి విద్యార్థులు మంగళగిరిలోని ప్రఖ్యాత రాజ్యలక్ష్మీ సమేతశ్రీనరసింహస్వామి దేవాలయం నందు వైభవంగా కార్తీకదీపోత్సవం నిర్వహించారు.వందల మంది విద్యార్థుని విద్యార్థులతో నిర్వహించిన ఈదీపోత్సవం దేవాలయం పరిసర ప్రాంతాలలో ఆధ్యాత్మికశోభను సంతరించుకొంది దాదపుగా పదివేలప్రమిధల



దీపాల వెలుగులతో శ్రీనరసింహస్వామి దేవాలయం దేదీప్యమానంగా వెలుగొందింది ఈసందర్భంగా వివా,వివిఐటి విద్యార్థులతోపాటు కళాశాలఛైర్మన్ వాసిరెడ్డి విద్యాసాగర్,అరుణప్రియ దంపతులు దేవాలయము నందు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వమించారు.ఈకార్యక్రమానికి సహకరించిన దేవాలయ అర్చక బృందమునకు పాలక వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు.

## డాక్టర్స్ ఒలింపియాడ్ టేబుల్ టెన్నిస్‌లో షేక్‌కు కాంస్యం



గుంటూరు విద్య,నవంబర్ 25,ప్రభాతవార్త : ఇండియన్ మెడికల్ అసోసియేషన్ నేషనల్ డాక్టర్స్ ఒలింపియాడ్ 2023టేబుల్ టెన్నిస్ డబుల్స్‌లో గుంటూరు నగరానికి చెందిన ప్రముఖ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ నేషనల్ గ్యాస్ట్రో హాస్పటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వై షేక అత్యంత ప్రతిభ కనబరిచి రన్నర్స్‌గా నిలిచి సిల్వర్ మెడల్ సాధించారు.ఈ సందర్భంగా డాక్టర్ వై షేక్ మాట్లాడుతూ క్రీడల వలన శారీరక మానసిక ఆరోగ్యం కలుగుతుందని క్రీడల ద్వారా పోటీతత్వం పెంపొంది ఒక స్నేహ పూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు.కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు కూడా క్రీడలపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రతి స్కూల్లో చిన్నతనం నుండి పిల్లలకు తప్పనిసరిగా క్రీడలపై ఆసక్తిని పెంపొందించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ వై.షేక్‌ను నగరంలోని పలువురు ప్రముఖ డాక్టర్లు ప్రత్యేకంగా అభినందించారు.

## ఘనంగా ప్రభుత్వ మహిళా కళాశాల దీక్షారంబ్

గుంటూరు కల్చరల్,నవంబర్ 25,ప్రభాతవార్త : స్థానిక సాంబశివపేట ప్రభుత్వ మహిళా కళాశాల్లో (స్వయంప్రతిపత్తి) నూతన విద్యార్థులకు స్వాగతం పలికే దీక్షారంబ్-2023-24 కార్యక్రమం ఉత్సాహంగా,స్ఫూర్తివంతంగా నిర్వహించారు.ముఖ్యఅతిధిగా పాల్గొన్న విద్యావేత్త,కమ్యూనిటి బిల్డర్స్ మేనేజింగ్ డైరెక్టర్ నరేష్ చిగురుపాటి మాట్లాడుతూ అభివృద్ధి చెందుతున్న భారతదేశంలో అన్ని రంగాల్లో తొలి అడుగులు మహిళలవేనని




చెప్పారు.ఒక మహిళ విద్యావంతురాలు అయితే మూడు తరాలు అభివృద్ధి చెందుతాయన్నారు.స్ఫూర్తిదాయకులైన మాజీ రాష్ట్రపతి ఏపిజే అబ్దుల్ కలాం,ప్రస్తుత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము లను ఆదర్శంగా తీసుకోవాలని కోరారు.అవాంతరాలను అధిగమిస్తూ,అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ అనుకున్న లక్ష్యాలను సాధించాలని తెలియజేశారు.విశిష్ట అతిధిగా పాల్గొన్న సుప్రీంకోర్టు న్యాయవాది,మన్నవ ఆర్‌కెఎం షోడేకర్ మాట్లాడుతూ సామాజికి మాధ్యమాలకు దూరంగా తమ ముందున్న బాధ్యతలను గుర్తెరిగి రాణించాలని చెప్పారు.ప్రత్యేక అతిధిగా పాల్గొన్న 7వ అడిషనల్ సెషన్స్ కోర్టు అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏ.జోత్స్న మాట్లాడుతూ ఘన చరిత్ర కలిగిన ప్రభుత్వ మహిళా కళాశాల తనలాంటి వేలాదిమంది జీవితాల్లో వెలుగులు నింపిందని తెలిపారు.సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ విఆర్ జ్యోత్స్నకుమారి మాట్లాడుతూ తమ కళాశాల్లో డిగ్రీ,పిజీ స్థాయిలో ఉద్యోగాల సాధనే పరమావధిగా నిష్ణాతులైన అధ్యాపకులచే ఉన్నత ప్రమాణాలతో విద్యాబోధన అందిస్తున్నట్లు వివరించారు.సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి.కార్యక్రమంలో స్టూడెంట్ యూనియన్ కన్వీనర్ కె.సుబ్బరత్నం,స్టూడెంట్ యూనియన్ ప్రెసిడెంట్ కె.ప్రియశ్రీ, డాక్టర్ పి.విజయలక్ష్మీ, డి.ఉమా,టి.ప్రణయజ,ధాత్రి,అధ్యాపకులు సీనియర్,జూనియర్ విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

**బహిరంగ ప్రకటన**

బాపట్ల జిల్లా కొల్లూరు మండలం, పెసర్లంక గ్రామ వాస్తవ్యుడు వెలివల నాంచారయ్య గారి కుమారుడు వెలివల ముత్తయ్య వ్రాయించి ఇచ్చినది ఏమనగా.

నేను బాపట్ల జిల్లా కొల్లూరు మండలం, ఈపూరు శివారు ఈపూరులంక గ్రామమునకు చెందిన సర్వే నెం.450-4రు, నండు య.0-39సెంట్లున్నూ, సర్వే నెం.449-1రు నందు య.0-11సెంట్ల శేరీ మెరక భూమినీ కొనుగోలు చేసి ది.24-9-2018వ తేదిన శ్రీ కొల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలములో ద.నెం.1669-2018రుగా రిజిష్టరు చేయించుకొని నేను స్వాధీనపరచుకొని అనుభవించుచున్నాను. దీనికి సంబంధించిన లింకు డాక్యుమెంటు శ్రీ కొల్లూరు సబ్ రిజిస్ట్రారు వారి కార్యాలయములో ద.నెం.1148-2010రు, ద.నెం. 1155-2010రు కలవు. నేను ఆవుల వారిపాలెం గ్రామము నందలి గాజుల్లంక సొసైటీ బ్యాంకు నందు లోను చెల్లించి సదరు డాక్యుమెంట్లు వారి నుండి ది.13-11-2023వ తేదిన తీసుకొని పెసర్లంక గ్రామములోని మా ఇంటికి వెళ్ళుచుండగా సదరు డాక్యుమెంట్లలో ద.నెం.1669-2018రు. ద.నెం.1148-2010రు, ద.నెం.1155-2010రు గల ఒరిజనల్స్ కనిపించలేదు. దారి పొడవునా బ్యాంకునందు విచారించగా తెలియరాలేదు.

కావున సదరు డాక్యుమెంట్ల ద్వారా అందుగల భూములకు ఏ విధమైన విక్రయ, తనఖా లావాదేవీలు జరిపిన నాకు బాధ్యత లేదు. కావున తెలియపర్చడమైనది.

## కొనసాగుతున్న ప్రత్తిపాటి ఫౌండేషన్ అన్నక్యాంటీన్ సేవలు



చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త: పట్టణంలో ప్రత్తిపాటి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న అన్నక్యాంటిన్ సేవలు పేదలకు, ఎంతోమంది అభాగ్యులకు అండగా నిలుస్తున్నాయి. శనివారం కళామందిర్ సెంటర్‌లో ఎర్పాటుచేసిన అన్నక్యాంటిన్ ద్వారా 645 మంది పేదలకు, కార్మికులకు అన్నదానం చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు షేక్ కరిమ్, తిరుమలశెట్టి శ్రీనివాసరావు, జవ్వాజి బుచ్చిబాబు, అద్దంకి ఉదయ్‌శంకర్ సింగ్ తదితరులు పాల్గొని తమ సేవలను అందచేశారు.

## ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్యశిబిరం

చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త: మండలంలోని మురికిపూడి గ్రామంలో ప్రముఖ స్వచ్ఛంద సేవాసంస్థ ఓయాసిస్ వేల్ఫేర్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో శ్రీమతి శారదాంబ జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. వైద్య శిబిరంలో 700మంది విద్యార్థిని, విద్యార్థులకు వైద్యంలో వివిధ విభాగాలలో నిష్ణాతులైన వైద్యులచే ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి రూ 50వేల విలువచేసే మందులు అందచేశారు. ఈ సందర్బంగా ఓయాసిస్ వెల్ఫేర్ ఆర్గనైజేషన్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమళ్ల జయమ్మ మాట్లాడుతూ విద్యార్థులు ఆరోగ్యం పట్ల శ్రద్ద వహిస్తూ, విద్యలో రాణించాలని తెలిపారు. ఆరోగ్యం బాగుంటే బాగా చదువుకోగలరని, అభివృద్ధిలోకి రాగలరని విద్యార్థులకు తెలియచేశారు.



డాక్టర్ శారదాంబ మాట్లాడుతూ విద్యార్థులు మంచి పోషక విలువలు కలిగిన ఆహారం తీసుకోవాలన్నారు. డాక్టర్ వై మధులత మాట్లాడుతూ ఒత్తిడి లేకుండా చదువుకుంటే మంచి మార్కులు సాధించవచ్చునని తెలిపారు. ఈ సందర్బంగా స్కూల్ అసిస్టెంట్ హెడ్‌మాష్టర్ ఓయాసిస్ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఓయాసిస్ సెక్రటరీ కరణం విజయలక్ష్మి, డాక్టర్ కందిమళ్ల వాసుదేవ అంకమ్మ చౌదరి, డాక్టర్ బొంతా శ్వేత, సిబార్ డెంటల్ కాలేజి డాక్టర్లు, యండి కరీమా, చెరుకుపల్లి నిర్మల, సంధ్య, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు, కొత్తమాసు పూర్ణచంద్రరావు తదితరులు పాల్గొని విద్యార్థులకు అన్ని వైద్య పరీక్షలు నిర్వహించి, ఆరోగ్యానికి సంబందించిన సూచనలు, సలహాలు అందచేశారు.

## పేట రోటరీక్లబ్ ఆధ్వర్యంలో మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవం

చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త: మండలంలోని పోతవరం కస్తూర్బా గాంధి బాలికల గురుకుల పాఠశాలలో శనివారం చిలకలూరిపేట రోటరిక్లబ్ ఆధ్వర్యంలో మహిళలపై హింస నిర్మూలన అంతర్జాతీయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్బంగా రోటరిక్లబ్ డైరక్టర్, విశ్రాంత ప్రిన్సిపల్ తోటకూర వేంకటనారాయణ మాటాల్డుతూ అధునిక సమాజంలో మహిళలపై జరుగుతున్న హింసను ప్రతి ఒక్కరూ ఖండించాలని అన్నారు. భారతీయ సమాజంలో స్త్రీ, పురుషుల మద్య ఉన్న అసమానతలను, చెడు సాంప్రదాయాలను రాజా రామ్మో హన్‌రాయ్, జ్యోతిరావుపూలే, రామస్వామి నాయకర్, డాక్టర్ అంబేద్కర్ తీవ్రంగా ధిక్కరించారని తెలిపారు. వారు చేసిన కృషిని ఆయన విద్యార్ధినిలకు వివరించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు కాపు వెంకట్రావు, కార్యదర్శి వేమనరెడ్డి, ఇన్‌చార్జి ప్రిన్సిపల్ వెంకటలక్ష్మి, రోటరిక్లబ్ సభ్యులు పాల్గొన్నారు.



## 'ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు' కార్యక్రమం

చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి విడదల రజిని ఆధ్వర్యంలో నియోజకవర్గంలో పలు సచివాలయాల పరిధిలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నాలుగున్నర సంవత్సరాల కాలంలో నియోజకవర్గంలోని వివిధ నియోజకవర్గాలలో లబ్దిదారులకు ప్రత్యక్షంగా, పరోక్షంగా అందించిన లబ్ది వివరాలను వారు తెలియచేశారు. మండలంలోని మురికిపూడి సచివాలయ పరిధిలో రూ 17కోట్ల 49లక్షలు, యడ్లపాడు, యడ్లపాడు2 పరిధిలో రూ30కోట్ల 28 లక్షలు, పట్టణంలోని 11వ వార్డు మానుకొండవారిపాలెం సచివాలయ పరిధిలో రూ15కోట్ల 13లక్షలు, 6వ వార్డు సచివాలయ పరిధిలో 27కోట్ల 69 లక్షలు లబ్దిదారులకు పంపిణీ చేసినట్లే వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, వైస్ చైర్మన్ కొలిశెట్టి శ్రీనివాసరావు, మార్కెట్ యార్డ్ చైర్మన్ తోట రాజేంద్రప్రసాద్, మున్సిపల్ వైస్ చైర్మన్లు, మాజీ సొసైటీ అధ్యక్షుడు తోట బ్రహ్మస్వాములు, వైసిపి మున్సిపల్ కౌన్సిలర్లు, నాయకులు, కార్యకర్తలు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, జెసిఎస్ కన్వీనర్లు, సచివాలయ కన్వీనర్లు, గృహసారధులు, పట్టణ, మండల, సొసైటీ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.



## డప్పు కళాకారుడు 'దావులూరు' కుటుంబానికి రూ. లక్ష ఆర్థికసాయం

నాదెండ్ల, నవంబర్25, ప్రభాతవార్త: ఇటీవల రోడ్డుప్రమాదంలో మరణించిన మండలానికి చెందిన డప్పు కళాకారుడు దావులూరు ప్రసన్నకుమార్ కుటుంబానికి అమరావతి పరిరక్షణ సమితి గుంటూరు జెఎసి నేత పివి మల్లిఖార్జునరావు, ప్రజా గాయకుడు, అమరావతి సాంస్కృతిక చైతన్యవేదిక ప్రధాన కార్యదర్శి పివి రమణ నేతృత్వంలో లక్ష రూపాయిల ఆర్థిక సహాయాన్ని చెక్కు రూపంలో ప్రసన్నకుమార్ సతీమణి దావులూరు ఝాన్సీకి వారు శనివారం అందించారు. ఈ సందర్బంగా మల్లిఖార్జునరావు, పివి రమణలు మాట్లాడుతూ ప్రజా ఉద్యమాలలో, అమరావతి ఉద్యమంలో ప్రసన్నకుమార్ తన డప్పు శబ్దం ద్వారా తన ఆట, పాటల ద్వారా ప్రజలను చైతన్యం చేశారని వారు కొనియాడారు. ఆయన మరణం కళా రంగానికి తీరనిలోటని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పి నీలిమ, కల్పనా, లెనీనా, చల్లపల్లి కిన్నర్, బిల్లా నాగరాజు, నవీన్ కళాకారులు తదితరులు పాల్గొన్నారు.



## 10వ వార్డులో పైప్‌లైన్‌కు మరమ్మతులు



చిలకలూరిపేట టౌన్, నవంబర్25, ప్రభాతవార్త: పట్టణంలోని 10వ వార్డులో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి ఆధ్వర్యంలో గ్యాస్‌గూడెం పక్క బజారులో నీటి సరఫరా సరిగా లేకపోవడంతో ఇంటర్ కనెక్షన్ల నిమత్తం రిపేర్ పనులను మున్సిపల్ సిబ్బంది నిర్వహించారు. షేక్ ఖాజావలి, ట్యాప్ ఇన్‌స్పెక్టర్ ప్రకాష్, నాని, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## భాజపా చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షునిగా పిచ్చయ్య



చిలకలూరిపేట, నవంబర్25, ప్రభాతవార్త: బిజెపి చిలకలూరిపేట రూరల్ మండల అధ్యక్షుడిగా గోరంట్ల పిచ్చయ్య నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం ఆయనకు పార్టీ పల్నాడుజిల్లా అధ్యక్షుడు ఆలోకం సుధాకరబాబు నియామకపత్రాన్ని అందచేశారు. ఈ సందర్బంగా పిచ్చయ్య మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషిచేస్తానని తెలిపారు.

# పల్నాడు జిల్లా వార్త



## ప్రభుత్వానికి అండగా నిలవండి : ఎమ్మెల్యే గోపిరెడ్డి

నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానికి ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి విజ్ఞప్తి చేశారు. శనివారం మండలంలోని యల్లమంద గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలకు భూమిపూజ నిర్వహించి గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. అదే విధంగా స్థానిక కాలనీలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. అనంతరం ఎమ్మెల్యే గోపిరెడ్డి మాట్లాడుతూ గ్రామంలోని రెండు కాలనీలలో గడిచిన నాలుగున్నరేళ్ళ కాలంలో అన్ని వీధులలో సి.సి.రోడ్లు నిర్మించామన్నారు. అదే విధంగా విద్యుత్ సరఫరా సమస్యలకు సంబంధించి కొత్త లైన్లు ఏర్పాటు చేసేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందన్నారు. త్వరలోనే ఈ పనులు ప్రారంభం అవుతాయని విద్యుత్ సమ్యలకు పరిష్కారం చూపుతామన్నారు. సిఎం జగన్ ప్రభుత్వం అన్ని వర్గాల పట్ల చూపుతున్న ప్రేమాభిమానాలను గుర్తు పెట్టుకోవాలన్నారు మతపెద్దలు ఎంతో ప్రేమతో ఈ కార్యక్రమానికి ఆహ్వానించి ప్రథమంగా సెమీ క్రిస్మస్ వేడుకలను నిర్వహించడం సంతోషమని ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.



## ప్రాథమిక విధులపై అవగాహన కల్పించాలి : కలెక్టర్ ఆదేశాలు

నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : ప్రతి పౌరునికి రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక విధులపై అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ అధికారులకు ఆదేశాలిచ్చారు. శనివారం ఆయన తన కార్యాలయంలో మాట్లాడారు. మిషన్ శోభకృత్ కార్యక్రమంలో భాగంగా భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆయన సూచనలు చేశారు. ఆదివారం తన కార్యాలయంతో పాటు ప్రతి ప్రభుత్వ కార్యాలయంలో, ప్రభుత్వ పాఠశాలల్లో రాజ్యాంగ పీటిక, ప్రాథమిక విధులపై బోర్డులను ఏర్పాటు చేయాలన్నారు. ఉదయం ఆ బోర్డుల ఎదుట నిలబడి అధికారులు ప్రతిజ్ఞ చేయించాలన్నారు. రాజ్యాంగంలోని అంశాలను, ప్రాథమిక విధులను అర్థం చేసుకొని దానికి అనుగుణంగా నిబద్ధతతో వాటిని పాటించాలన్నారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగించాలని జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ కోరారు.




## వైకాపా బిసిలకు వ్యతిరేక ప్రభుత్వం : డాక్టర్ అరవింద్‌బాబు

నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ బీసీలకు వ్యతిరేకమని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం బిసిల వెన్నువిరుస్తున్న జగన్ అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు పాల్గొన్నారు. వివరాలను డాక్టర్ అరవింద్‌బాబు తెలియజేశారు. టిడిపి కేంద్ర కార్యాలయంలో ఈ పుస్తకాన్ని ఆవిష్కరించినట్లు తెలిపారు. మాజీ మంత్రి కొల్లు రవీంద్ర, బుద్దా వెంకన్న తదితరులు హాజరైనట్లు తెలిపారు. టిడిపి హయాంలో బిసిల అభివృద్ధికి అనేక చర్యలు తీసుకున్నారని తెలిపారు. జిల్లాలో బిసి భవన్‌లు అప్పటి ప్రభుత్వం నిర్మించిందన్నారు. ప్రస్తుతం పదవుల్లో బీసీలు ఉన్నప్పటికీ ఒక సామాజిక వర్గమే అసలైన అధికారాన్ని అనుభవిస్తుందని విమర్శించారు. న్యాయస్థానాలు ప్రభుత్వానికి సలహాదారులు వద్దని చెప్పినా నియామకాలు జరుగుతున్నాయన్నారు. ప్రభుత్వ సలహాదారులుగా బిసిలు ఉండరా అని డాక్టర్ అరవింద్‌బాబు ప్రశ్నించారు. రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశాన్ని అధికారంలోకి వచ్చేందుకు బీసీలు కృషి చేయాలని డాక్టర్ అరవింద్‌బాబు పిలుపునిచ్చారు.



## 'కృష్ణవేణి కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ గుర్తింపు హర్షణీయం'

నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : కృష్ణవేణి డిగ్రీ కళాశాలకు న్యాక్ ఏ గ్రేడ్ రావడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ వైస్ చైర్మన్ ప్రొఫెసర్ కె.రామ్మోహన్‌రావు శనివారం కళాశాల ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లుకు అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు. కళాశాలలో మౌలిక వసతులు, బోధన, బోధనోపకరణాలను క్షుణ్ణంగా పరిశీలించి న్యాక్ బృందం ఏ గ్రేడ్‌ను ఇవ్వడం జరిగిందన్నారు. కళాశాల యాజమాన్యం దూరదృష్టితో పాటు విద్యాబోధనలో నాణ్యత, నైపుణ్యం కలిగి ఉందన్నారు. అదే విధంగా ఎంఎన్‌సి కంపెనీలలో విద్యార్థులకు ఉత్తమ ఉద్యోగాల కల్పన, క్రీడలలో అత్యుత్తమ ప్రతిభ కృష్ణవేణి డిగ్రీ కళాశాల చూపుతుందని ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు తెలియజేశారు.



## కోటప్పకొండ గిరి ప్రదక్షిణ మార్గానికి నిధులు మంజూరు పట్ల కృతజ్ఞతలు

నరసరావుపేట, నవంబర్ 25 ప్రభాతవార్త : మండలంలోని ప్రముఖ శైవక్షేత్రమైన కోటప్పకొండ గిరి ప్రదక్షిణ మార్గానికి రూ.3 కోట్ల నిధులు మంజూరు చేయడంలో కృషి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డికి గిరిప్రదక్షిణ భక్త బృందం కృతజ్ఞతలు తెలిపింది. శనివారం ఈ బృందంలోని సభ్యులు కేసరి శ్రీనివాసరెడ్డి, పిల్లుట్ల వెంకట రమణమూర్తి, కామిరెడ్డి నాగిరెడ్డి, పోలా నాగేశ్వరరావు, గడ్డం మురళీకృష్ణ, అంభవరపు వెంకటేశ్వరరెడ్డి, కామిరెడ్డి సుధాకరరెడ్డి, మధుసూదనప్రసాద్, శ్రీనుబాబు, చంద్రశేఖర్‌రెడ్డి, చంద్రశేఖర్‌గుప్తా మాట్లాడారు. గత తొమ్మిది సంవత్సరాల నుండి కోటప్పకొండ చుట్టూ ఉన్న గిరి ప్రదక్షిణ కార్యక్రమానికి క్రమం తప్పకుండా వందలాది మంది భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో తమిళనాడు లారీ క్లీనర్ మృతి

యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త : జాతీయ రహదారి వంకాయలపాడు గ్రామ సమీపంలోని ఎన్ఎస్ఎల్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి సమయంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తమిళనాడు చెందిన లారీ క్లీనర్ తంబిదొరై(43) మృతి చెందిన సంఘటన చోటుచేసు కుంది. సంఘటనకు సంబంధించి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎన్ఎస్ఎల్ సమీపంలో బట్టల సబ్బుల లోడుతో గుంటూరు వైపు నుండి కడప వెళుతున్న లారీ అగి అక్కడ కాలకృత్యాలు తీర్చుకొని తిరిగి ప్రయాణించుతున్న తరుణంలో వెనుక నుండి ఉప్పుడు బియ్యంలోడుతో వచ్చిన తమిళనాడుకు చెందిన లారీ ఢీకొనటం జరిగిందని, ఈ ప్రమాదంలో లారీ క్లీనర్ సంఘటనా స్థలంలోనే మృతి చెందటం జరిగిందన్నారు. ఇతనిది తమిళనాడు రాష్ట్రము మధురై ప్రాంతానికి చెందిన వ్యక్తిగా తెలిపారు. మృత దేహాన్ని చిలకలూరిపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించి భద్రపర్చటం జరిగిందన్నారు. మృతుల బంధువులు వచ్చిన తదుపరి కేసు నమోదు చేసుకొని పోస్టుమార్టమ్ నిర్వహించి బంధువులకు అప్పగించటం జరుగు తుందన్నారు.



## గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో దీక్షా స్వాములకు సద్ది వితరణ



వినుకొండ, నవంబర్25, ప్రభాతవార్త: స్థానిక పాత శివాలయంలో అయ్యప్పస్వామి అన్నదాన కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన సద్ది వితరణ కార్యక్రమం 18వ రోజుకు చేరుకుంది. శనివారం దీక్షా స్వాములకు గంగినేని ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంగినేని రాఘవరావు, రమణమ్మ దంపతులు సద్ది వితరణ చేశారు. ఈ సందర్బంగా కమిటీ సభ్యులు గంగినేని రాఘవరావు రమణమ్మ దంపతులను పూలమాలలు, శాలువాతో ఘనంగా సన్మానించి మెమెంటో అందజేశారు. తెదేపా పట్టణ అధ్యక్షులు ఆయూబ్‌ఖాన్ ముఖ్య అతిథిగా హాజరై స్వాములకు సద్ధి వడ్డించారు. గంగినేని ఫౌండేషన్ సేవలు అభినందనీయమని కొనియాడారు.

## 'జీవి హయాంలోనే వినుకొండ పట్టణంలో అభివృద్ధి'



వినుకొండ, నవంబర్25, ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో పట్టణంలోని 20వ వార్డు నందు బాబు షూరిటి-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా వార్డులోని ఇంటింటికి నాయకులు వెళ్లి కరపత్రాలు పంపిణీ చేశారు. యూనిట్ ఇంచార్జి ఎస్.కె.జానీ మాట్లాడుతూ వైకాపా దుర్మార్గపు పాలన చేస్తుందన్నారు. ఇసుక, రేషన్, మద్యం మాఫి యాలతో వైకాపా నాయకులు ప్రజలను దోచుకుతిన్నారన్నారు. వినుకొండ పట్టణంలో అభివృద్ధి జీ.వీ హయాంలోనే జరిగిందన్నారు. బొల్లా ఎమ్మెల్యేగా ప్రజా సమస్యలను తీర్చడంలో విఫలమయ్యారని విమర్శించారు. త్వరలోనే తెదేపా, జనసేన ఉమ్మడి ప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు. కార్యక్రమంలో నాయకులు రాములు, చౌడమ్మ, లచ్చుమ్మ, శివకుమారి తదితరులు పాల్గొన్నారు.

## ములకలూరులో ఆయుష్ వైద్య శిబిరం



నూజెండ్ల, నవంబర్25, ప్రభాతవార్త: మండలంలోని ములకలూరు గ్రామంలో డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యలో ఉచిత ఆయుష్ వైద్య శిబిరం శనివారం నిర్వహించారు. ప్రతి ఇంటా ఆయుర్వేదం అనే కార్యక్రమంపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. సమతుల్య ఆహారాన్ని క్రమం తప్పకుండా తీసుకోవాలన్నారు. ఆకుకూరలు, పండ్లు, కూరగాయలు అధికంగా వాడాలన్నారు. అనంతరం గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుష్ మందులు పంపిణీ చేశారు. గ్రామ పెద్దలు సుబ్బారావు, వెంకటేశ్వర్లు, మహాలక్ష్మి, ఏఎన్ఎం మరియమ్మ, ఆశ, గంగమ్మ, ఆయుష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## 'బీజేపీ పథకాలను వైకాపా పథకాలుగా మార్చడం సమంజసం కాదు'

వినుకొండ, నవంబర్25, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వంలో ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పథకాలను రాష్ట్రంలో వైకాపా తమ పథకాలుగా తప్పుడు ప్రచారం చేయడం సమంజసం కాదని పల్నాడు జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి మేడం రమేష్ అన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత నెల 17వ తేదిన ప్రధాని నరేంద్రమోడీ జన్మదిన సందర్బంగా ప్రారంభించిన విశ్వకర్మ కళ్యాణ యోజన పథకంకు రాష్ట్ర ప్రభుత్వానికి సంబంధం లేదన్నారు. వినుకొండ నియోజకవర్గంలోని గ్రామాల్లో వైకాపా నాయకులు ఇది వైకాపా ప్రవేశపెట్టిన పథకంగా తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. గతంలో కూడా ప్రధాని ప్రవేశపెట్టిన వీధి వ్యాపారులకు రూ. 10వేలు అందజేసే పథకంను వైకాపా జగనన్న తోడుగా మార్చి ప్రచారం చేసి అందించారని విమర్శించారు. విశ్వకర్మ పథకం పట్ల ప్రజలు అప్రమత్తంగా వ్యవహరించి ఎవరైనా డబ్బులు అడిగితే బీజేపీ నాయకులను సంప్రదించాలన్నారు. చేతివృత్తులను బలోపేతం చేసేందుకు రూ. 3500 కోట్లు విశ్వకర్మ పథకానికి ప్రధాని కేటాయించారని చెప్పారు. బీజేపీ పథకాలను వైకాపా తమ పథకాలుగా ప్రచారం చేయడాన్ని మానుకోవాలని హెచ్చరించారు. ఇంకా సమావేశంలో పలువురు బీజేపీ నాయకులు మాట్లాడారు. సమావేశంలో బీజేపీ నాయకులు యార్లగడ్డ లెనిన్, సుజాత, వి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అక్రమంగా మద్యం తరలిస్తున్న మహిళ అరెస్ట్



వినుకొండ, నవంబర్25, ప్రభాతవార్త: పట్టణంలోని హనుమాన్‌నగర్ 6వ లైన్‌లో అక్రమంగా ద్విచక్రవాహనంపై మద్యం తరలిస్తున్న ఓ మహిళను వినుకొండ సెబ్ అధికారులు అరెస్ట్ చేశారు. ఆమె వద్ద గల తెలంగాణకు చెందిన 34 మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేశారు. ఈ మేరకు స్థానిక మేజిస్ట్రేట్ ఎదుట ముద్దాయి దాసరి రేణుకను హాజరుపర్చగా 15 రోజులు రిమాండ్ విధించడం జరిగిందని సెబ్ ఇన్స్‌పెక్టర్ తెలియజేశారు.


## మిట్టపల్లిలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలు ప్రారంభం



యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త : మిట్టపల్లి కాలేజ్ అఫ్ ఇంజనీరింగ్ కళాశాల నందు భారత ప్రభుత్వ అదేశాల కనుగుణంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ గోపి కృష్ణ పర్యవేక్షణ మరియు ఎన్ఎస్ఎస్ సేవా సమితి అధ్వర్యంలో జాతీయ రాజ్యాంగ దినోత్సవ వేడుకలను ఘనంగా విద్యార్థులకు అవగాహన సదస్సు ప్రారంభించటం జరిగింది. ఈ వేడుకలను ఉద్దేశించి కళాశాల సెక్రటరీ ఎమ్‌బివి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ మిట్టపల్లి కిషోర్‌కుమార్ భారత రాజ్యాంగ విశిష్టత మరియు దినోత్సవ వేడుకల అవశ్యకతను వివరించారు. తదుపరి కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థి వాలంటీర్లు పవర్ పాయింట్ ప్రజంటేషన్ ద్వారా భారత రాజ్యాంగ విశిష్టతను వివరించారు. జాతీయ స్థాయి నేషనల్ యూత్ ఫెస్టివల్‌లో పాల్గొని, వివిధ విభాగాల్లో జాతీయ స్థాయి పోటీలలో ప్రశంశా పత్రాలు అందుకున్న 13మంది విద్యార్థినీ, విద్యార్థులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ అఫీసర్ జయరావు మిరియాల, ఎవో సిహెచ్ శ్రీనివాసరావు, వివిధ విభాగాధిపతులు పాల్గొన్నారు.

## 'కుటుంబాల్లో మార్పు వస్తే సమాజంలో మార్పు'

యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త : తల్లిదండ్రులు వారి సంతానమైన అమ్మాయి కాని అబ్బాయికాని ఇరువురిని సమానంగా చూడాలని, ఇద్దరికీ సమానంగా విద్యాఅవకాశాలు కల్పించాలని, మన కుటుంబంలో మార్పు వస్తే మన సమాజంలో మార్పు వస్తుందని తద్వారా దేశంలో మార్పు వస్తుందని ఎంపీపీ పిడతల ఝాన్సీసాగర్ పేర్కొన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో శనివారం నిర్వహించిన జెండర్ అధారిత హింసకు వ్యతిరేకంగా మండల సమాఖ్య అధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో అమె ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. తదుపరి గ్రామంలో నిర్వహించిన ర్యాలీకి జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా అమె మాట్లాడుతూ విద్యను అభ్యసించటానికి పేదరికం అడ్డుకాదని, నేడు ప్రభుత్వం విద్యపై ప్రత్యేక శ్రద్ద వహించి విద్యాదీవెన, అమ్మఒడి కార్యక్రమాలు నిర్వహించుతుందని, విద్య ద్వారా తమ కుటుంబం కూడా పేదరికం నుండి పైకి వచ్చిందని, ఉన్నతమైన స్థితిలో ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమాలు నేటి నుండి డిసెంబర్ 23వ తేది వరకు సెలవు దినాలు మినహాయించి ప్రతి గ్రామ పంచాయితీలలో అవగాహన సదస్సులు నిర్వహించటం జరుగుతుందని ఏపిఎం ఏ జగ్జీవన్‌రావు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సమైఖ్య అధ్యక్షురాలు అర్ సెల్ఫీ, సెక్రటరీ ఏ లక్ష్మీ, వివోఏలు అందరూ జెండర్ ప్రతిజ్ఞచేయటం జరిగింది.



## 'జగనన్న గోరుముద్ద పథకం అమలులో అలక్ష్యం వహిస్తే చర్యలు'

యడ్లపాడు, నవంబర్ 25, ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టి నిర్వహించుతున్న జగనన్న గోరుముద్ద పథకం అమలులో ఎలాంటి అలక్ష్యం వహించిన చర్యలు తప్పవని ఎంఈవో ఒన్ నాగరత్నం పేర్కొన్నారు. మండల పరిధిలోని వంకాయలపాడు పంచాయితీ పరిధిలోని ఉప్పరపాలెం గ్రామంలోని ప్రాథమిక పాఠశాలను అమె శనివారం అకస్మిక తనిఖీనిర్వహించారు. విద్యార్థులకు అందుతున్న మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు.



## రాజ్యాంగ దినోత్సవ వేడుకలు

పొన్నూరు,నవంబరు 25 ప్రభాతవార్త: నవంబరు 26 రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మన జైభీం నిడుబ్రోలు పొన్నూరు ఆధ్వర్యంలో శనివారం జెడ్‌పిహెచ్‌స్కూలు నిడుబ్రోలులో విద్యార్థులందరికీ రాజ్యాంగ పీఠిక ముద్రించిన పాంప్లెట్స్ పంచారు.ఉదయం స్కూలు అసెంబ్లీలో పీఠికను



విద్యార్థులందరికీ పంచి చదివించి వివరించిన శ్యామ్యుల్‌రాజ్ ఉన్నత లక్ష్యాలు ఆశయాలు వివరించారు.ఈ ఆర్యక్రమంలో జైభీం సమూహుర్తం నిర్వాహకులు వేముల నిరీక్షణరాజు,యడ్ల వందనం,చల్లపల్లి ఆనంద్,జంగా రాజేష్ తెలిపారు.

## 'చట్టవ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు'

రేపల్లె, నవంబర్ 25, ప్రభాతవార్త :చట్టవ్యతిరేక కార్యకలాపాలను అరికట్టేందుకే జిల్లా ఎస్పీ వకూల్‌జిందాల్ ఆదేశాల మేరకు పట్టణంలోని 24వ వార్డులో కార్డన్ అండ్ సెర్చ్ నిర్వహించినట్లు డిఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. శనివారం స్థానిక 24వ వార్డులో పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో నేతాజి నగర్‌లో కార్డన్ అండ్ సెర్చ్ జరిగింది. పట్టణ సి.ఐ నజీర్‌బేగ్ నిజాంపట్నం, నగరం, వేమూరు,



కొల్లూరు, బట్టిప్రోలు పోలీస్‌స్టేషన్ల ఎస్సైలు డివిజన్‌పరిధిలోని 78 మంది పోలీస్ సిబ్బంది సెర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా 22 ద్విచక్రవాహనాలను, ఒక ఆటోను సరైన పత్రాలు లేనికారణంగా వాటిని సీజ్ చేశారు. డిఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ అసాంఘిక కార యకలాపాలను కట్టడి చేసే ఉద్దేశంతో జిల్లా ఎస్ప ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. వార్డులో కొత్త వ్యక్తులు వచ్చినా, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడినా సంబంధిత పోలీస్‌స్టేషన్లకు తెలియచేయాలన్నారు. డయిల్ 100, 112లకు కాల్ చేసి సమాచారాన్ని అందించాలన్నారు. సమాచారం తెలిపినవారి వివరాలను గోప్యంగా ఉంచబడతాయన్నారు.

## ఎఐటియుసి మహాధర్నాను జయప్రదం చేయాలి

రేపల్లె, నవంబర్ 25, ప్రభాతవార్త :కార్మిక వర్గం పోరాడి సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరికి నిరసనగా ఈ నెల 27, 28వ తేదీలలో విజయవాడ జింఖానా గ్రౌండ్‌లో జరుగు కారి ్మక మహాధర్నాను జయప్రదం చేయాలని ఎఐటియుసి బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల సామ్యేలు అన్నారు. శనివారం పట్టణంలోని సివిల్ సప్లయ్ గౌడౌన్ల వద్ద అమాలి



కార్మిక యూనియన్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమాలి కార్మికులకు దసరా కానుక ఇంతవరకు విడుదల చేయకపోవటం సిగ్గుచేటన్నారు. దేశవ్యాప్తంగా సంఘటిత, అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న కార్మికులు ప్రభుత్వ నిర్లక్ష్యంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలియచేశారు. ఉద్యమాల ద్వారా కార్మికులు సాధించుకున్న హక్కులను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హరించివేస్తున్నాయని తెలియచేశారు. మహాధర్నాకు కార్మిక సంఘాలు పెద్ద సంఖ్యలో హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి కౌన్సిలర్ సభ్యులు బెజ్జం ముఖర్జీ, కర్రా రవిబాబు, ఉమామహేశ్వరరావు, వేమూరి విజయ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## వన్నెకుల క్షత్రియ డైరెక్టర్ చెన్నులక్ష్మణరావుకు మాతృవియోగం

రేపల్లె, నవంబర్ 25, (ప్రభాతవార్త) : పట్టణంలోని 13వార్డులో నివాసముంటున్న వన్నెకుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ చెన్నులక్ష్మణరావుకు శనివారం మాతృవియోగం జరిగింది. మృతదేహాన్ని స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ కట్టామంగా, వైస్ చైర్మన్ జి.ప్రశాంతకుమార్, టికెవిప్రసాద్, వైసిపి పట్టణ కార్యదర్శి గద్దం రాధాకృష్ణమూర్తి, వైసిపి కౌన్సిలర్లు, అభిమానులు చెన్నులక్ష్మణరావు, కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేశారు. రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు ఫోన్ ద్వారా లక్ష్మణరావు కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియచేశారు.

## అంతర్ జిల్లాల వాలీబాల్ పోటీల్లో జెఎంజెకు ప్రథమ స్థానం


తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త : ఆచార్య నాగార్జున యూనివర్సిటీ అంతర్ కళాశాలల మహిళా వాలీబాల్ పోటీలు శుక్ర, శనివారాలు జెఎంజె కళాశాల ప్రాంగణంలో పోటా పోటీగా నిర్వహించారు. శనివారం యూనివర్సిటీ పరిధిలోని వివిధ ప్రాంతాలకు చెందిన కళాశాలల క్రీడాకారిణులు పాల్గొన్నారు ఈ పోటీలు జెఎంజె కళాశాల టీమ్ ట్రోఫీని కైవసం చేసుకుని ప్రథమ స్థానంలో నిలిచింది. ద్వితీయ స్థానం



ఒంగోలుకు చెందిన డి.ఎస్.గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు లభించింది. యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ మూడవ స్థానం సాధించింది. నాల్గవ స్థానం గుంటూరు గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు లభించింది. కార్యక్రమంలో జెఎంజె కళాశాల కరస్పాండెంట్ సిస్టర్ తెరెస్సమ్మ, వైస్ ప్రిన్సిపల్ మేరీశరత్, ఫిజికల్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## సాహిత్య కృషీవలుడు డాక్టర్ విజయ్ కోగంటి

గుంటూరు కల్చరల్,నవంబర్ 25,(ప్రభాతవార్త) : కళాశాల విద్యారంగంలో రాణిస్తూ ఆంగ్ల,తెలుగు భాషా సాహిత్య రంగాల్లో తనదైన ముద్ర వేసుకుంటున్న డాక్టర్ విజయ్ కోగంటి ద్విభాషా సాహిత్య కృషీవలుడని కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహీత డాక్టర్ పాపినేని శివశంకర్



పేర్కొన్నారు.శనివారం స్థానిక అరండల్‌పేట లోని అవగాహన సంస్థ కార్యాలయంలో అభ్యుదయ రచయితల సంఘం అవగాహన సామాజిక సాంస్కృతిక వేదిక సంయుక్తాధ్వర్యంలో ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ విజయ్ కోగంటి రచించిన పైనాపిల్ జామ్ (కథలు) పుస్తకాన్ని డాక్టర్ పాపినేని శివశంకర్,"ది స్పారో అండ్ ది కెనాన్" (ది కలెక్షన్ ఆఫ్ పోయెమ్స్) పుస్తకాన్ని రావెల సాంబశివరావు ల చేత ఆవిష్కరించారు.సాహిత్య వేత్త కాట్రగడ్డ దయానంద్ పుస్తక సమీక్ష చేయగా నాకు నచ్చిన కథల గురించి పెనుమాక నాగేశ్వరరావు,రావెల సాంబశివరావు ముచ్చటించారు.సభకు అధ్యక్షత వహించిన అరసన జాతీయ అధ్యక్షుడు పెనుగొండ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ సాహిత్యరంగంలో డాక్టర్ విజయ్ కోగంటి ప్రత్యేక ముద్ర వేసుకున్నాడని తెలియజేశారు.కార్యక్రమంలో అవగాహన కార్యదర్శి కొండా శివరామిరెడ్డి,అరసం రాష్ట్ర కార్యదర్శి ఆనంద్,జిల్లా రచయితల సంఘం కార్యదర్శి ఎస్‌ఎం సుభాని,పలువరు రచయితలు,సాహిత్యవేత్తలు,కవులు తదితరులు పాల్గొన్నారు.

# మంగళగిరి చేనేతకు ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు

### --రాజ్యసభ సభ్యుడు ఆళ్ల ఆయోధ్య రామిరెడ్డి

మంగళగిరి,నవంబర్ 25,ప్రభాతవార్త : మంగళగిరి చేనేతకు ప్రపంచ వ్యాప ్తంగా గుర్తింపు తీసుకురావాలన్నదే ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ధ్యేయమని రాజ్యసభ సభ్యులు ఆళ్ళ ఆయోధ్యరామిరెడ్డి అన్నారు.మంగళగిరి-తాడేపల్లి కార్పొరేషన్ పరిధి చినకాకాని వై జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన నేతన్న సర్కిల్,నేతన్న విగ్రహాన్ని శనివారం ఆయన ఎమ్మెలీ ్స మురుగుడు హనుమంతరావు,ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి తో కలసి ఆవిష్కరించారు.అనంతరం ఎంపి ఆళ్ళ అయోధ్య రామిరెడ్డి విలేకరులతో మాట్లాడుతూ ఆంధ్రరా ష్ట్రంలోనే మంగళగిరి చేనేతకు ఒక ప్రత్యేక



గుర్తింపు ఉందని,వృత్తిలో కొనసాగుతున్న ప్రతి ఒక్కరూ గర్వపడే విధంగా సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు లు అందరి సహకారంతో నేతన్న సర్కిల్ ను తీర్చిదిద్దడం ఎంతైనా అభినందనీయమని కొనియాడారు.ప్రతి నేతన్నకు గుర్తింపు రావాలని తాము కోరుకుంటున్నట్లు తెలిపారు.ఎమ్మెల్యే ఆర్కే,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు,గంజి చిరంజీవి లతో పాటు అధికార యంత్రాంగం చాలా చక్కగా పనిచేసు ్తన్నారన్నారు.కొద్ది సేపటి క్రితం తాడేపల్లి ప్రకాశం బ్యారేజి వద్ద టంగుటూరి ప్రకాశం పంతులు విగ్రహాని ్న ఆవిష్కరించడం జరిగిందన్నారు. అటు విలువలు,విశ్వసనీయత పద్దతులు ఒకవైపు,ఇటు శ్రామికుడు,కష్టం,గురి ్తంపు ఒకవైపు అనే విధంగా ప్రకాశం పంతులు విగ్రహాన్ని,నేతన్న విగ్రహాన్ని తన చేతుల మీదుగా ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఎమ్మెల్యే ఆళ్ళ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ దేశంలోనే వ్యవసాయం తర్వాత అతిపెద్ద వృత్తి చేనేత వృత్తి అని ఇది ఒక గొప్ప కళ అన్నారు.మంగళగిరిలో ఒకప్పుడు 10వేల మగ్గాలు ఉండేవని,నేడు కేవలం రెండువేల మగ్గాలకు పరిమితమైన నేటి తరుణంలో చేనేత వృత్తిని,కళను బ్రతికించుకుని ప్రపంచానికే తెలియజేయాలన్నదే తమ ధ్యేయమన్నారు.ఆయా కార్యక్రమాల్లో వైసీపీ చేనేత విభాగం రాష్ట్ర అధ్యక్షుడు గంజి చిరంజీవి,మునగాల మల్లేశ్వరరావు,బుర్రముక్కు వేణుగోపాల స్వామిరెడ్డి,ఈదులమూడి డేవిడ్‌రాజు,మార్కెట్‌యార్డు చైర్‌పర్సన్ మునగాల భాగ్యలక్ష్మీ,నగర కమీషనర్ నిర్మల్‌కుమార్,అడిషనల్ కమీషనర్ హేమమాలిని,అసిస్టెంట్ కమీషనర్ లక్ష్మీపతి రావు,డీఈ కృష్ణారెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ శనైశ్చరస్వామికి శని త్రయోదశి పూజలు

మంగళగిరి,నవంబర్ 25,ప్రభాతవార్త : మంగళగిరి శ్రీగంగా భ్రమరాంభ సమేత మల్లేశ్వరస్వామి దేవస్థానం ఆవరణలోని నవగ్రహ మండపంలో శ్రీ శనైశ్చరస్వామికి కార్తీక శని త్రయోదశి పర్వదినాన్ని



పురస్కరించుకొని శనివారం భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుండే శ్రీ శనైశ్చరస్వామి వారికి భక్తులు హోమాలు, తైలాభిషేకం,అర ్చనలు నిర్వహించి పురోహితులచే జపాలు చేయించి నువ్వులు దానాలు సమర్పించారు.దీంతో నవగ్రహ మండపం భక్తులతో కిటకిట లాడింది.అనంతరం మల్లేశ్వరునికి అభిషేకాలు,అమ్మవారికి కుంకుమార్చనలు నిర్వహించారు. మంగళగిరికి చెందిన పలువురు ప్రముఖులు,భగీరథ ట్రస్ట్ చైర్మన్ పొందేటి సాంబశివరావు ఇతరులు పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.

## లోకేష్ యువగళం విజయవంతం కావాలని కోరుతూ పూజలు

గుంటూరు,నవంబర్ 25,ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఈనెల 27వ తేది నుంచి చేపట్టనున్న యువగళం పాదయాత్ర విజయవంతం కావాలని కోరుతూ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు,ఏపి బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవాధ్యక్షులు డాక్టర్ నిమ్మల శేషయ్య ఆధ్వర్యంలో టిడిపి కార్యకర్తలు స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.శ్రీవేంకటేశ్వరస్వామి కి ప్రత్యేకంగా పూజలు నిర్వహించి లోకేష్ పాదయాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా డాక్టర్ నిమ్మల శేషయ్య మాట్లాడుతూ నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర విజయవంతం



కావడంతో మతి భ్రమించి వైసీపి ప్రభుత్వం వేదింపులకు గురిచేసిందన్నారు.తూరు ్ప గోదావరి జిల్లా రాలోలు నుంచి చేపట్టనున్న పాదయాత్ర తొలి విడత కంటే మరింత విజయవంతం కావడం తధ్యమని ఆయన ధీమా వ్యక్తంచేశారు.లోకేష్ పాదయాత్రతో తూర్పు గోదావరి,విశాఖ జిల్లాల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీ నామరూపాలు లేకుండా పోవడం తధ్యమన్నారు.లోకేష్ పాదయాత్రతో టిడిపి శ్రేణుల్లో మరింత ఉత్సా హం పెంపొందడం ఖాయమన్నారు.లోకేష్ యువగళం పాదయాత్రకు ఎలాంటి ఆటంకాలు లేకుండా విజయవంతం కావాలని కోరుతూ శ్రీవేంకటేశ్వరస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందని డాక్టర్ నిమ్మల శేషయ్య పేర్కొన్నారు.తొలుత యువగళం యాత్రకు మద్దతుగా గుజ్జనగుండ్లలోని తన కార్యాలయం నుండి పెద్దఎత్తున టిడిపి కార్యకర్తలతో కలసి శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం వరకు డాక్టర్ శేషయ్య పాదయాత్ర నిర్వహించారు.

## వృద్ధులకు దుప్పట్లు పంపిణీ

గుంటూరు విద్య,నవంబర్ 25,ప్రభాతవార్త : సామాజిక సేవ దృక్పథంతో సమాజంలో బడుగు,బలహీన వర్గాలను ఆపదలో ఉన్న వారిని అనాథలను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో త్వరలో ఒక



ఫౌండేషన్ ఏర్పాటుచేసి సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తృతం చేయనున్న నేపథ్యంలో భాగంగా శనివారం గుంటూరు నగరానికి చెందిన షేక్ సుభాని గుంటూరులోని అమ్మ ఆశ్రమంలో పేద వృదు ్ధలకు దుప్పట్లు పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న రోజుల్లో తనకు వచ్చే ఆదాయంలో కొంతపేత ప్రజలకు ఖర్చుచేస్తానని రానున్న రోజుల్లో ఫౌండేషన్ ఏర్పాటు చేసి పలు కార్యక్రమాలు ఏర్పాటు చేస్తానని తెలిపారు.సమాజానికి సేవ చేయాలనే ఉద్దేశ్యంతో సమాజంలో అనేకమంది వృద్ధులు,అనాథలను ఆదుకొని వారికి ఒక చేయూత ను అందించాలని అనే దృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలిపారు.దీనిలో భాగంగానే గుంటూరు నగరంలోని వృద్ధాశ్రమలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని తెలిపారు.

## సంపద సృష్టించి సంక్షేమం పంచే విధానాన్ని స్వాగతించండి: 'ఆలపాటి'

తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త : రాష్ట్రంలో నవరత్నాలు, సంక్షేమం అంటూ పాలకులు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ సంక్షేమం మాటున సంక్షోభంలోకి రాష్ట్రాన్ని నెట్టివేశారని రమారమి లక్ష కోట్లకు అప్పుల ఊబిలోకి రాష్ట్రాన్ని నెట్టేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డికే చెల్లుతుందని సంపదను సృష్టించి సంక్షేమాన్ని పంచే విధానాన్ని స్వాగతించే సమయం దగ్గర పడిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేం ద్రప్ర సాద్ అన్నారు. బాబు షూరిటీ భవిష్యత్ గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా మండలంలోని కొలకలూరు గ్రామంలో మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ పార్టీ శ్రేణులతో కలసి ప్రతి ఇంటికి వెళ్ళి ప్రస్తుత



రాష్ట్ర పరిస్థితులను వివరిస్తూ, రాష్ట్ర భవిష్యత్తు కోసం సరికొత్త నిర్ణయం దిశగా ప్రజలను చైతన్య వంతులను చేసే కార్యచరణను వివరించారు. సూపర్ 6పదకాల ద్వారా మహిళలకు, యువతకు వనగూరే ప్రయోజనాన్ని, రైతుల సంక్షేమం కోసం తీసుకునే విధానాలను విపులీకరింగా వివరించారు. ప్రతి ఇంటికి వెళ్ళి బాబు షూరిటీ ఉమ్మడి ఏజెండా బాండును అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కేసన కోటేశ్వరరావు, కొలకలూరు గ్రామ టిడిపి నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## 'కుష్ఠువ్యాధి శాపం కాదు మందులతో నయమవుతుంది'

తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త : కుష్ఠు వ్యాధి శాపం కాదని తగు జాగ్రత్తలు పాటిస్తూ మందులు వాడటం ద్వారా పూర్తిగా నివారించుకోవచ్చునని కుష్ఠువ్యాధి పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన పెంచుకోవాలని డిప్యూటీ పారా మెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ అన్నారు. స్థానిక చెంచుపేటలోని కోగంటి శివయ్య మున్సిపల్ ఉన్నత పాఠశాలలో పారా మెడికల్ విభాగం ఆధ్వర్యంలో విద్యార్థినులకు శనివారం కుష్ఠు వ్యాధి పట్ల అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమానుద్దేశించి డిప్యూటీ ఫారా మెడికల్ ఆఫీసర్ జంగం శ్యామ్ మాట్లాడుతూ కుష్ఠు వ్యాధి వచ్చే ముందు శరీరంలో చోటు చేసుకునే లక్షణాలను వివరించారు. చర్మంపై రాగి వర్ణం కలిగిన స్పర్శలేని



మచ్చలు ఉన్నట్లయితే వెంటనే దగ్గరలోని వైద్య సిబ్బందికి తెలియజేయాలన్నారు. వైద్య పరీక్షల అనంతరం ఉచితంగా ప్రభుత్వం లక్షణాలను గుర్తించి మందులు పంపిణీ చేస్తుందని తెలిపారు. కుష్ఠు వ్యాధికి బహుళ ఔషద చికిత్స ద్వారా ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్యం అందుబాటులో ఉందని వివరించారు. యుఎల్‌బి ఆరోగ్య విస ్తరణాధికారి అందెబాల చంద్రమౌళి చర్మసంబంధమైన సమస్యలు వాటి నివారణ గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రధానోపాధ్యాయులు కె.రాజారెడ్డి, క్రీడా ఉపాధ్యాయులు జె.రమేష్, వెలగా సుభాష్‌చంద్రబోస్ తదితరులు పాల్గొన్నారు.

## 'మరణం తరువాత అవయవదానం మరి కొందరికి ప్రయోజనం'

తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త : అనుకోని రీతిలో ప్రమాదం సంభవించి బ్రెయిన్ డెడ్‌తో జీవత్స వమై మరణం తరువాత ఆ వ్యక్తి అవయవాలను దానం చేసేందుకు కుటుంబ సభ్యులు చూపిన ఔదార్యం ప్రశంసనీయమని ఆ విధంగా అవయవదాత కొఠారు గోపిని స్మరించుకుంటూ అన్నదాన సేవలను ఏర్పాటు చేసిన తీరును ప్రశంసనీయమని సత్యం, శివం, సుందరం సామాజిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు తన్నీరు శివశంకర్ అన్నారు. శనివారం అత్తోట గ్రామానికి చెందిన అవయవదాత కొఠారు గోపి సంస్మరణ కార్యక్రమం సందర్భంగా నందులపేట ఎస్టీ కాలనీలో



కుటుంబ సభ్యులు అన్నదాన సేవలను సత్యం, శివం, సుందరం సంస్థ నిర్వహణలో ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ తెనాలి అధ్యక్షులు యక్కల రామమోహనరావు అన్నదాన సేవలను ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ప్రమాదంలో బిడ్డదూరమైన బాదను దిగమింగుకుని అవయవదానం చేయకమే కాకుండా ప్రతి సంవత్సరం అతని పేరిట అన్నదాన సేవలను నిర్వహిస్తున్న తల్లిదండ్రులు సమాజానికి స్పూర్తి అని అన్నారు. ఈ కార్యక్రమంలో పేటేటి రవికుమార్, ప్రసన్న, భవాని, గీత, తదితరులున్నారు.

## 'ప్రకృతి వ్యవసాయంతో చేనుకు చేవ-పంటల ద్వారా పరిపూర్ణ ఆరోగ్యం'

తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త : ప్రకృతి వ్యవసాయాన్ని మహిళా సంఘాల ద్వారా ముందుకు తీసుకువెళుతున్న నేపథ్యం మంచి ఫలితాలను ఇస్తుందని ఈ విధానం ద్వారా పొలానికి బలం చేకూరి లభించే పంట ద్వారా ఆహారంలో కూడా పోషక విలువలు మెండుగా ఉంటాయని తద్వారా అనారోగ్య సమస్యలకు అవకాశం లేకుండా మంచి ఆహారాన్ని చేరువ చేయడం జరుగుతుందని రైతు సాధికార సంస్థ సిఈవో డి.రామారావు అన్నారు. మండలంలోని ఎరుకలపూడి గ్రామంలో రైతు సాధికార సంస్ధ ప్రకృతి వ్యవసాయ



కార్యక్రమాలు గ్రామ సంఘాల సభ్యులతో చర్చా కార్యక్రమాలను శనివారం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా తొలుత ప్రకృతి వ్యవసాయ రైతు రంగయ్య వ్యవసాయంలో అవలంభిస్తున్న నూతన పద్ధతులను పరిశీలించారు. పొలంలో ఎలాంటి మార్పులు, ఆదాయ వేయాల దిగుబడి, నేల బలం, తద్వారా ప్రకృతి వ్యవసాయం ద్వారా పండిన పంటకు పరిపూర్ణత అనే అంశాలను వివరించారు. వ్యవసాయ క్షేత్రం పొలం గట్లపై వేసిన 32రకాల కూరగాయలు, ఆకు కూరలు, పండ్ల మొక్కలు, తీగజాతులను సందర్శించి సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రకృతి వ్యవసాయం చేపడుతున్న రంగయ్య ద్వారా మరి కొంత మంది స్ఫూర్తిని పొంది ఈ విధానాన్ని అవలంభించాలని మహిళా సంఘాల సభ్యురాలు తాడిబోయిన విజయలక్ష్మికి సీఈవో సూచించారు. గ్రామంలో ఏర్పాటైన తిరుపతమ్మతల్లి ప్రకృతి వ్యవసాయ మహిళా సంఘం పనితీరును తెలుసుకున్నారు. మహిళా సంఘంలో ప్రకృతి వ్యవసాయం ఎంత మంది చేస్తున్నారు, వారి జీవన విధానంలో వచ్చిన మార్పుల గురించి మహిళలు వివరించారు. ప్రకృతి వ్యవసాయం అంటే వాతావరణంలో వచ్చే మార్పులు, సీతోష్ణతిలో వచ్చే మార్పులకు అనుగుణంగా పంటలు పండించటమేనని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, వెలుగు సిబ్బంది, సమన్వయంతో వ్యవసాయాన్ని ముందుకు తీసుకువెళుతున్నట్లు వివరించారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ విభాగం అధికారిణి కె.రాజకుమారి మాట్లాడుతూ భూమిలేని నిరుపేదలు సంఘం నుంచి తీసుకున్న రుణంతో ఐదుగురు సభ్యులు కలసి ఒక ఎకరం విస్తీర్ణంలో ప్రకృతి వ్యవసాయ పద్ధతుల ద్వారా ఆదాయ వనరులు పెంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నందివెలుగు స్వచ్ఛ ఆహార్ ఎఫ్‌పిఓ డైరెక్టర్ ఎం.రామకృష్ణ, ఎట వెంకట్రావు, డిఎల్‌ఎఫ్‌పి సత్యనారాయణ, వెలుగు సిసి సుబ్బారావు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

## బంగారు ఆభరణాల వ్యాపారానికి తెనాలికి అనుబంధం: ఎమ్మెల్యే 'అన్నాబత్తుని'

తెనాలి, నవంబర్ 25, ప్రభాత వార్త : విభిన్న రంగాల్లో విశిష్టతను సంతరించుకున్న తెనాలి పట్టణంలో బంగారు నగల వ్యాపారానికి ఓ ప్రాధాన్యత ఉందని ఆ దిశగా వ్యాపార రంగంలో గోకుల్ సిగ్నేచర్ జ్యూయలర్స్ వినియోగదారుల ఆదరాభిమానాలతో మెరుగైన సేవలు అందిస్తూ రాణించాలని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ అన్నారు. స్థానిక కొత్తపేటలోని ట్రావెలర్స్ బంగళా రోడ్డులో



నూతనంగా నెలకొల్పిన గోకులం సిగ్నేచర్స్ జ్యూయలర్స్ ప్రారంభ కార్యక్రమం శనివారం ఘనంగా నిర్వహించారు. ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్ దంపతులు ఆత్మీయ అతిధులుగా పాల్గొని షోరూమ్ ప్రారంభ కార్యక్రమానికి వన్నె తెచ్చారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యాపార వేత్త మునగాల శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## చిన్నారికి మంత్రి 'అంబటి' అభినందన

సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త : స్థానిక జెడ్పీ బాలికల హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థిని టి.నాగసాయి మహేశ్వరిని రాష్ట్ర జలవనరులశాఖామంత్రి అంబటి రాంబాబు అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతీయ ఫుట్‌బాల్ పోటీలకు మహేశ్వరి ఎంపిక కావడం సంతోషమన్నారు. స్థానిక శివసాయి ఫుట్‌బాల్ క్లబ్‌లో మహేశ్వరి శిక్షణ పొందుతుందని తెలిపారు. భవిష్యత్తులో చిన్నారి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వాణిజ్య విభాగం అధ్యక్షులు అమృత శివప్రసాద్, నాయకులు నరసింహారావు, కోవ్ పాలవర్తి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## నాగార్జున యాదవ్‌కు అభినందన

సత్తెనపల్లి, నవంబర్ 25 ప్రభాతవార్త : ఏపీఈడబ్ల్యూఐడీసి చైర్మన్ యనమల నాగార్జునకు మంత్రి అంబటి రాంబాబు శుభాకాంక్షలు తెలిపారు. అబ్బూరు గ్రామంలో నాగార్జున గృహంలో నిర్వహించిన సత్యనారాయణస్వామి వ్రతానికి ఆయన హాజరయ్యారు. నూతన వధూవరులను ఆశీర్వదించారు. మంత్రి అంబటి వెంట మాజీ ఎమ్మెల్యే యర్రం వెంకటేశ్వరరెడ్డి, నియోజకవర్గ నాయకులు సూరిబాబు, వాణిజ్య విభాగం అధ్యక్షులు అమృత శివప్రసాద్, వ్యవసాయశాఖ సలహా మండలి సభ్యులు కళ్లం విజయభాస్కరరెడ్డి, ట్రేడ్ యూనియన్ ప్రెసిడెంట్ వల్లెం నాగేశ్వరరావు, ఉల్లంగుల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## పాఠశాలలను సందర్శించిన కాంప్లెక్స్ చైర్మన్

పెదకూరపాడు, నవంబర్ 25 ప్రభాతవార్త : మండలంలోని 75 తాళ్ళూరు స్కూల్ కాంప్లెక్స్‌లోని కాశిపాడు, తమ్మవరంలోని పాఠశాలలను కాంప్లెక్స్ చైర్మన్ అన్నపురెడ్డి శ్రీనివాసరెడ్డి శనివారం సందర్శించారు. విద్యార్థుల వర్క్‌బుక్స్, కరెక్షన్, నోట్ బుక్స్, స్టార్ట్ టేబిల్లు, బంగారు తల్లి పథకం, మధ్యాహ్న భోజనం, అకడమిక్ అంశాలను పరిశీలించారు. విద్యా ప్రమాణాలను మెరుగుపరిచి విద్యార్థుల సంఖ్యను పెంచాలని చైర్మన్ శ్రీనివాసరెడ్డి కోరారు.



## దిడుగులో 'బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ'

పెదకూరపాడు, నవంబర్ 25 ప్రభాతవార్త : మండలంలోని దిడుగు గ్రామంలో బాబు ష్యూరిటీ - భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన గ్రామంలోని ఇంటింటికి వెళ్లి సూపర్




సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. రానున్న ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించాలని కోరారు. ప్రస్తుత పాలనలో అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, రానున్న 2024 ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని గెలిపించి చంద్రబాబునాయుడును ముఖ్యమంత్రిగా నిలబెట్టుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## అమరావతిలో ర్యాలీ

అమరావతి, నవంబర్ 25 ప్రభాతవార్త : అమరావతిలో జరిగిన జండర్ ఆధారిత హింసకు వ్యతిరేకంగా శనివారం ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ఎంపిపిల సంఘం అధ్యక్షులు, అమరావతి ఎంపిపి మేకల హనుమంతరావు, వెలుగు సిబ్బంది పాల్గొన్నారు. వెలుగు సిబ్బంది సదాశివరావు, పలువురు యానిమేటర్లు పాల్గొని మాట్లాడారు.



## మహాధర్నాను జయప్రదం చేయండి'

పెదకూరపాడు, నవంబర్ 25 ప్రభాతవార్త : మహాధర్నాను జయప్రదం చేయాలని నాయకులు మునుగోటి శ్రీనివాసరావు అన్నారు. ఈ నెల 27,28 తేదీలలో విజయవాడ జింకానా గ్రౌండ్స్‌లో




మహాధర్నా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. పెదకూరపాడులో సిపిఐ ఆధ్వర్యంలో కరపత్రాలు పంపిణీ చేశారు. భవణ నిర్మాణ కార్మికుల శ్రమకు తగిన వేతనం అందించాలన్నారు. రాడ్ బెడ్డింగ్ అధ్యక్షులు ఆశీర్వాదం మాట్లాడుతూ చనిపోయిన వారి కుటుంబాలను ఆర్థికంగా ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజారత్నం, సుధాకర్, చిన్న నాగేశ్వరరావు, యాకోబు, ఏడుకొండలు, పురుషోత్తం పాల్గొన్నారు.

## 'ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండితేనే వివాహం చేయాలి'

కొల్లిపర,నవంబరు 25 ప్రభాతవార్త: ఆడపిల్లలకు 18 సంవత్సరాలు నిండిన తరువాత మాత్రమే వివాహం చేయాలని..బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని ఎంపీడీఓ విజయలక్ష్మి అన్నారు.శనివారం మండల పరిధిలోని తూములూరులో జెండర్ అధారిత హింసకు వ్యతిరేకంగా ప్రజాప్రతినిధులు..అధికారులు ర్యాలీ నిర్వహించారు.ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ



చిన్నవయస్సులో వివాహం చేస్తే అ నేక ఇబ్బందులకు గురికావాల్సి వస్తుందన్నారు.డీఆర్‌డీఏ ఏపీఎం ప్రియదర్శిని మాట్లాడుతూ గృహ హింసను అరికట్టాలన్నారు.మగపిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలన్నారు.కార్యక్రమంలో ఈవోపిఆర్‌డి పూర్ణశంకరరావు,ఎంపీటీసీలు మర్రెడ్డి మాధవి,అవుతు బసవపున్నారెడ్డి,గ్రామ పెద్దలు మర్రెడ్డి బ్రహ్మారెడ్డి,బి.శ్రీనివాసరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం

### నియోజకవర్గాన్ని రూ. 3471 కోట్లతో అభివృద్ధి చేశాం: గురజాల ఎమ్మెల్యే మహేష్‌రెడ్డి

పిడుగురాళ్ల, గురజాల, నవంబర్ 25 ప్రభాతవార్తః వైసీపీ అధినేత, రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతి వాగ్ధానాన్ని నిలబెట్టుకొని రాష్ట్రాన్ని అభివృద్ధిపథంలో నడిపిస్తున్నారని ఎమ్మెల్యే కాసు మహేష్‌రెడ్డి అన్నారు. శనివారం స్థానిక ఆర్‌అండ్‌బి బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గురజాల నియోజకవర్గాన్ని



రూ. 3471 కోట్లతో అభివృద్ధి చేశామన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక 70 యేళ్లలో నియోజకవర్గంలో ఇంతవరకు జరగని పనులను తాము చేసి చూపించామన్నారు. పిడుగురాళ్ల మండలం బ్రాహ్మణపల్లి సమీపంలో రూ. 500 కోట్లతో ప్రభుత్వ వైద్యశాల, మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తున్నామని, అది పూర్తయితే సుమారు 3 వేల మందికి వైద్య సేవలు అందుతాయన్నారు. దీని ద్వారా గురజాల నియోజకవర్గంతోపాటు నరసరావుపేట పార్లమెంట్ పరిధిలోని అన్ని నియోజకవర్గాల ప్రజలకు వైద్య సేవలందుతాయన్నారు. గత టీడీపీ ప్రభుత్వం ఒక్క గ్రామానికి కూడా తాగునీరు అందించలేకపోయిందని, వైసీపీ అధికారంలోకి రాగానే వైసీపీ అధికారంలోకి వచ్చాక పిడుగురాళ్ల పట్టణంతోపాటు నియోజకవర్గంలోని అన్ని గ్రామాలకు తాగునీటిని అందించబోతున్నామని చెప్పారు. 22 వేల మందికి 63 జగనన్న కాలనీల్లో నివేశన స్థలాలు అందించామన్నారు. ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా నిర్మించామన్నారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో సీసీ రోడ్డు, సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు, ఆర్‌అండ్‌బి రహదారులు పూర్తి చేశామని, గత ప్రభుత్వాల హయాంలో చేయని అభివృద్ధిని వైసీపీ అధికారంలోకి వచ్చాక చేసి చూపి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నామని అన్నారు. సచివాలయాలను నిర్మించిన ప్రజల వద్దకే పాలన, ప్రభుత్వ పథకాలను నేరుగా లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందించామని అన్నారు. గత ప్రభుత్వాల్లో ప్రతి చిన్న పనికి ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వచ్చేదని, ఇప్పుడు ఆ పరిస్థితి లేదని, ప్రజలంతా సంతోషంగా ఉన్నారని అన్నారు. అందుకే రాష్ట్ర ప్రజలు మరలా జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రి కావాలని కోరుకుంటున్నారన్నారు. ఈ సమావేశంలో రాష్ట్ర ఇన్‌ఫర్‌మేషన్ యాక్ట్ చైర్మన్ రేపాల శ్రీనివాసరావు, పిడుగురాళ్ల మున్సిపల్ చైర్మన్ కొత్త వెంకట సుబ్బారావు, మార్కెట్‌యార్డు చైర్మన్ కొమర వెంకటేశ్వర్లు, మున్సిపల్ చైర్మన్లు కొమ్ము ముక్కంటి, బిలాలుద్దీన్, మార్కెట్‌యార్డు మాజీ చైర్మన్ ఎండీ గాఫర్, మాజీ జడ్పీటీసీ వీరభద్రుని రామిరెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు చల్లా పిచ్చిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ లోక్ అదాలత్‌పై సమీక్షా సమావేశం

గురజాల, నవంబర్ 25 ప్రభాతవార్తః మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన స్థానిక కోర్టులో ఎస్ఈబీ, పోలీసు అధికారులకు సీనియర్ సివిల్ జడ్జి బీఎల్వీ శేషాద్రి ఆధ్వర్యాన జాతీయ లోక్



అదాలత్‌పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో న్యాయాధికారి శేషాద్రి మాట్లాడుతూ పది లీటర్ల వరకు లిక్కర్, బీరు పట్టుబడ్డ కేసుల్లో మూడు నుంచి ఐదు రెట్లు చెల్లించి కేసులను రాజీమార్గం ద్వారా కక్షిదారులు పరిష్కరించుకోవాలన్నారు. ఈ మార్గం సద్వినియోగం చేసుకునేందుకు కక్షిదారులకు అవగాహన కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి షర్మిల, ప్రెసిడెంట్ జానీబాషా తదితరులు పాల్గొన్నారు.

## సీడీపీవో కార్యాలయంలో న్యాయ అవగాహన సదస్సు

గురజాల, నవంబర్ 25 ప్రభాతవార్తః మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన శనివారం స్థానిక సీడీపీవో కార్యాలయంలో వరకట్న వ్యతిరేక దినోత్సవాన్ని పురస్కరించుకొని న్యాయ




అవగాహన సదస్సు నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జానీబాషా, న్యాయవాధి ప్రభుదాసు, జ్ఞానసుందరిలు వరకట్న వ్యతిరేఖ చట్టం, మనోవర్తి చట్టం, బాల్య వివాహాల నిరోధక చట్టం, ఉచిత న్యాయ సహాయం లోక్ అదాలత్ తదితర చట్టాలపై అవగాహన కల్పించారు.

## ఓటర్లు అధైర్య పడొద్దు: ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి



గురజాల, నవంబర్ 25 ప్రభాతవార్తః ఓటర్లు ఎవరూ అధైర్య పడొద్దని ఆర్డీవో రమణకాంత్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని తన కార్యాలయంలో శనివారం ఆయన విలేకరులతో మాట్లాడారు. నియోజకవర్గం లోని ఓటర్ల జాబితాలో సుమారు 2 వేల మంది ఓటర్ల వివరాలలో డబుల్ ఎంట్రీలు, ఫోటో మార్పు గుర్తించామని చెప్పారు. వీరందరిని వివరణ కోరుతూ నోటీసులు జారీ చేశామన్నారు. నిర్ణీత గడువులోగా వివరణలను పోస్టు లేదా ఈమెయిల్ ద్వారా సమాచారం అందించాలన్నారు. బీఎల్‌వోలు మిమ్మల్ని సంప్రదించే సమయంలో అందుబాటులో ఉండాలన్నారు. నోటీసులు ఇచ్చిన ఓటర్ల ఓట్లను తక్షణమే తొలగించడం లేదన్నారు. వారి వివరణ తీసుకున్నాకే తుది నిర్ణయం ఉంటుందన్నారు. ఆయన వెంట తహసీల్దార్ మీసాల దానియేలు ఉన్నారు.

## 'సంక్షేమం పేరుతో పేదలను మోసం చేస్తున్న వైసీపీ'

కొల్లిపర,నవంబరు 25 ప్రభాతవార్త: వైసీపీ ప్రభుత్వం సంక్షేమం పేరుతో పేదప్రజలను మోసం చేస్తున్నట్లు టీడీపీ మండల అధ్యక్షుడు భీమవరపు చిన కోటిరెడ్డి అన్నారు.శనివారం మండల కేంద్రం కొల్లిపరలో టీడీపీ నాయకులు భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రభుత్వ



వైఫల్యాలను ముద్రించిన కరపత్రాలను పంపిణీ చేసారు.తెలుగుదేశం పార్టీ తీసుకువచ్చిన మేనిఫేస్టోలోని పథకాలను ప్రజలకు వివరించారు.ఈ సందర్భంగా చిన కోటిరెడ్డి మాట్లాడుతూ చంద్రబాబునాయుడు పాలనలోనే రాష్ట్రం అన్ని విధాల అభివృద్ధి చెందిందన్నారు.కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆరిమండ మల్లిఖార్జునరెడ్డి,బొంతు చంద్రిక,షేక్ రఫీ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు : వైకాపా నేతలు

మాచర్ల, నవంబర్ 25 ప్రభాతవార్తః రాష్ట్రంలో ఇంతకు ముందెన్నడూ లేని విధంగా అర్హుల ఇంటి వద్దకే సంక్షేమ పథకాలు వస్తున్నాయని, ఈ ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వైసీపీ నేతలు అన్నారు. మండలంలోని పశువేములలో శనివారం వైసీపీ నేతలు ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలంటే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసీపీ నేతలు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాలకు అధికారం అందించిన ఘనత ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు.



అన్ని వర్గాలకు సమన్యాయం వైసీపీతోనే సాధ్యమన్నారు. గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బూడిద శ్రీనివాసరావు, జడ్పీటీసీ మల్లుస్వామి, గొర్రెల పెంపకందారుల యూనియన్ చైర్మన్ బూడిద సైదులు, మండల పార్టీ కన్వీనర్ శేర్రెడ్డి వీరారెడ్డి, ఓరుగంటి జయభారత్‌రెడ్డి, కిన్నెర దేవదానం, మట్టపల్లి బ్రహ్మం, పండ్ల అంజయ్య, ఎంపీటీసీ గోవిందునాయక్, నారాయణ, రామకృష్ణ, సత్యనారాయణ, వెంకట్రావు, చిన రంగయ్య, మనోహర్, కోటయ్య, బ్రహ్మంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వ్యాయామ విద్య ఉపాధ్యాయ దినోత్సవం

మాచర్ల, నవంబర్ 25 ప్రభాతవార్తః పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం వ్యాయామ విద్య ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యాయామ



ఉపాద్యాయుడు మూఢావత్ అంజినాయక్‌ను దుశ్శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ హనుమంతురావు, డైరెక్టర్ హరీష్‌చంద్ర, డాక్టర్ సదాశివరాజు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వరి రైతులకు అధికారుల సూచనలు

బెల్లంకొండ, నవంబర్ 25 ప్రభాతవార్త : మండలంలోని చంద్రాజుపాలెం గ్రామంలో వరి పైరు సాగు రైతులకు వ్యవసాయ అధికారి డి.కృష్ణయ్య శనివారం పలు సూచనలు చేశారు. అగ్గితెగులుకు సంబంధించి నూలుకండె ఆకారం మచ్చలు, ఆకులపై గమనించామన్నారు. ఆకు చివరలు బ్యాక్టీరియా



ఆశించి ఎండిపోతున్నాయన్నారు. నివారణకు ట్రై సైక్లోజోలు 120 గ్రాములు, 20 గ్రాముల స్ట్రెప్టోసైక్లిన్ ఎకరాకు పిచికారి చేసుకోవాలన్నారు. నత్రజని ఎరువుల వాడకం తాత్కాలికంగా ఆపాలన్నారు. పూత దశలో ఉన్న వరిలో రసాయనాలు పిచికారి చేయవద్దని డి.కృష్ణయ్య సూచించారు. కార్యక్రమంలో డి.రజిని, సహాయకులు పాల్గొన్నారు.

## ఓటర్ల సవరణపై రెవెన్యూశాఖ కసరత్తు

కారంపూడి, నవంబరు 25 ప్రభాతవార్త: ఓటర్ల సవరణపై రెవెన్యూ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు బీఎల్‌ఓలతో సమావేశాలు నిర్వహించి గ్రామాలలో నూతన ఓటర్ల చేర్పులు, తొలగింపు, డబల్ ఓటర్లపై పూర్తి స్థాయిలో నివేదికను తయారు చేస్తున్నారు. మండలంలో ఓటర్ల జాబితాను తయారుచేసి ఎన్నికల కమిషన్‌కు పంపే దిశగా అడుగులు వేస్తున్నారు.




2024 ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఆయా గ్రామ సచివాలయాల్లో ఓటర్లకు అందుబాటులో ఉండే విధంగా జాబితాను తయారు చేస్తున్నారు. మండలంలోని మొత్తం ఓటరఘ్లు 46,383 మంది జనవరి 6వ తేదీ 2023 నాటికి ఉన్నట్లు తెలిపారు. ఫాం-7 క్రింద తొలగింపులు 1123, ఫాం-6 క్రింద నూతన ఓటరఘ్లు 2400 ఉండగా తుది జాబితా తయారు చేసి 46,383 మంది ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా రెవెన్యూశాఖ పూర్తిస్థాయిలో జాబితాను తయారు చేశారు. గ్రామాలలో ఓటు హక్కు ఉండి వేరే ప్రాంతంలో కూడా ఓటు ఉన్నవారికి పోస్టు ద్వారా లేఖలు కూడా పంపడానికి సిబ్బంది తయారు చేస్తున్నారు. ఓటు ప్రాథమిక హక్కు అని ఒకరికి రెండుచోట్ల ఉండకూడదనే ఆలోచనతో ఎన్నికల కమిషన్ తీసుకున్న నిర్ణయానికి అధికార యంత్రాంగం పూర్తిస్థాయిలో ఎన్నికల విధుల్లో నిమగ్నమైనట్లు తెలుస్తుంది. ఎన్నికలు ఎప్పుడు నిర్వహించినా ఓటర్ల జాబితాతో సిద్ధంగా ఉండాలనే ఆలోచనతో రెవెన్యూ శాఖ అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఎప్పటికప్పుడు బూత్‌లెవల్ అధికారులతో సమావేశాలు నిర్వహిస్తూ అవగాహన కూడా కల్పిస్తున్నారు.

## కార్తీక పౌర్ణమి సందర్భంగా దీపోత్సవం

విజయపురిసౌత్, నవంబరు 25 ప్రభాతవార్త: స్థానిక శ్రీసీతారామాలయంలో కార్తీక పౌర్ణమిని పురస్కరించుకొని ఈ రోజు సాయంత్రం కార్తీక దిపోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ప్రతి ఏడాదిలాగే ఈ సంవత్సరం కూడా ఘనంగా కార్తీక పౌర్ణమి నాడు కార్తీక దీపోత్సవం నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామన్నారు. కార్తీక దీపోత్సవం అనంతరం సాయంత్రం




7.30కు ఆలయానికి విచ్చేసిన భక్తులకు అన్నదానం నిర్వహించనున్నట్లు కమిటీ తెలిపింది. కార్యక్రమంలో ప్రెసిడెంట్ కోలా వసంత్‌కుమార్‌రెడ్డి, సెక్రటరీ ఎం.రామాంజనేయులు కె.సత్యనారాయణ, సత్తిబాబు, జీవీటీ, టి.జె.మూర్తి, జూలూరి కృష్ణ, శివ, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# 75 డ్రోన్లతో ఉక్రెయిన్‌పై రష్యా అతిపెద్ద దాడి!



**కీవ్, నవంబరు 25:** ఉక్రెయిన్‌పై రష్యా విరుచుకుపడింది. ఆ దేశంపై ఏకంగా 75 డ్రోన్లను ప్రయోగించింది. 2022 ఫిబ్రవరిలో సైనిక చర్య మొదలు మాస్కో జరిపిన అతిపెద్ద డ్రోన్ దాడి ఇదేనని ఉక్రెయిన్ బలగాలు వెల్లడించాయి. దేశ రాజధాని 'కీవ్' ప్రధాన లక్ష్యంగా ఈ దాడి జరిగినట్లు ఉక్రెయిన్ వాయుసేన కమాండర్ మైకోలా ఒలేష్‌చుక్ తెలిపారు. మొత్తం 75 ఇరానియన్ ఆత్మాహుతి డ్రోన్లలో 71 డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ ధ్వంసం చేసినట్లు చెప్పారు. కీవ్ తోపాటు సుమీ, ద్నిప్రోపెట్రోవ్స్క్, జపోరియా, మైకోలైవ్ తదితర ప్రాంతాలపైనా రష్యా సేనలు డ్రోన్ దాడులు జరిపాయన్నారు.

కీవ్‌పైకి ప్రయోగించిన 60కిపైగా డ్రోన్లను తమ గగనతల రక్షణ వ్యవస్థ కూల్చేసినట్లు నగర పాలనాయంత్రాంగం తెలిపింది. స్థానిక కాలమానం ప్రకారం తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 10 గంటల వరకు ఈ డ్రోన్లు వెల్లువెత్తినట్లు అధికారులు చెప్పారు. ఫలితంగా 77 నివాస భవనాలు, 120 కార్యాలయాల్లో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడినట్లు వెల్లడించారు. డ్రోన్ల ద్వారా కీవ్‌పై రష్యా జరిపిన అతిపెద్ద దాడి ఇదేనని పేర్కొన్నారు. ఈ దాడుల్లో దాదాపు ఐదుగురు పౌరులు గాయపడినట్లు కీవ్ మేయర్ విటాలి క్లిట్ష్కో చెప్పారు. బాధితుల్లో 11 యేళ్ల బాలిక కూడా ఉన్నట్లు ఆయన తెలిపారు.

1932-33లో ఉక్రెయిన్‌లో లక్షలాది మంది మరణానికి కారణమైన కరవు విషాదాన్ని గుర్తుచేసుకునే 'హోలోదోమోర్ సంస్మరణ దినం' రోజునే ఈ దాడి జరిగింది. 'మన సైనికులు చాలా వరకు డ్రోన్లను కూల్చివేశారు. కానీ, కొన్ని ప్రయత్నాలు విఫలయ్యాయి' అని అధ్యక్షుడు జెలెన్స్కీ తెలిపారు. గగతలం రక్షణను మరింత పటిష్టంచేసి, మరిన్ని లక్ష్యాలను నేలకూల్చుతామని చెప్పారు. అంతకుముందు రష్యా ఆక్రమిత క్రిమియా ద్వీపకల్పంపై ఉక్రెయిన్ సైతండ్రోన్లతో దాడి చేసింది. గత 21నెలల్లో ఉక్రెయిన్ చేపట్టిన అతిపెద్ద డ్రోన్ దాడుల్లో ఇదొకటని మాస్కో పేర్కొంది.

## కాంగ్రెస్ విక్టరీ ఖాయం ఓటు వేసిన సిఎం

**జైపూర్, నవంబర్ 25:** రాజస్థాన్ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మళ్లీ గెలిచి అధికారంలోకి రావడం ఖాయమని ముఖ్యమంత్రి అశోక్‌గెహ్లాట్ అన్నారు. రాష్ట్రంలోని 199 అసెంబ్లీ స్థానాలకు శనివారం ఉదయం 7 గంటలకు పోలింగ్ మొదలుకావడంతో సర్దార్‌పూర్ అసెంబ్లీ నియోజకవర్గంలో సిఎం తన ఓటు హక్కును వినియోగించుకున్నారు.



అనంతరం మీడియాతో మాట్లాడుతూ, ఇది మోడీజీ ఎన్నికలు కాదని తాము ఇక్కడి వాళ్లమని, ఇక్కడే ఉంటామని, అభివృద్ధి గురించే మాట్లాడతామని చెప్పారు. మోడీ ప్రసంగంలో ఏ మాత్రం పసలేదని కొట్టి పారేశారు. రాజస్థాన్‌లో కాంగ్రెస్ మరోసారి గెలుస్తుందని, బిజెపి నేతలు ఈరోజు తర్వాత మళ్లీ కనిపించరని, ఫలితాల అనంతరం మళ్లీ అయిదేళ్ల తర్వాత వాళ్లు కనిపిస్తారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఏడు ఎన్నికల వాగ్దానాలు ప్రజల్లోకి దూసుకెళ్లాయని చెప్పారు. బిజెపి చాలా నెర్వస్‌తో ఉందని, కాంగ్రెస్ మెజారిటీ సాధిస్తుందని అశోక్ గెహ్లాట్ తనయుడు వైభవ్ గెహ్లాట్ తెలిపారు. సర్దార్‌పూర్‌లో ఓటు వేసిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత అయిదేళ్లు ప్రజల కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం అంకితభావంతో పని చేసిందని, రెడ్ డైరీ ఆరోపణలపై మాట్లాడుతూ అవన్నీ కట్టుకథలని, అది ఫ్యాబ్రికేటెడ్ డైరీ అని అభివర్ణించారు. దీని గురించి ఆ దేవుడికే తెలుసునన్నారు. రాజస్థాన్‌లోని మొత్తం 200 స్థానాలకుగాను 199 స్థానాల్లో శనివారం పోలింగ్ జరుగుతోంది. సాయంత్రం 6గంటలతో పోలింగ్ ముగుస్తోంది. కాంగ్రెస్‌అభ్యర్థి గుర్మీత్‌సింగ్ కూనర్ ఇటీవల మరణించడంతో కరణ్‌పూర్ నియోజకవర్గం ఎన్నికలు వాయిదా పడ్డాయి. డిసెంబర్ 3నరాజస్థాన్ అసెంబ్లీ ఫలితాలు వెలువడతాయి.



## ఎంపి మహువా కేసులో సిబిఐ విచారణ!

**న్యూఢిల్లీ, నవంబర్ 25:** తృణమూల్ ఎంపి మహువా మొయిత్రా డబ్బుకు ప్రశ్నల స్కామ్ కేసు కొత్త మలుపు తిరిగింది. లోక్‌పాల్ మార్గదర్శకాల మేరకు ఈ స్కామ్‌లో సిబిఐ ప్రాథమిక విచారణ ప్రారంభించినట్లు సమాచారం. మొయిత్రాపై కేసు నమోదు చేయాలా లేదా అనే అంశాన్ని తేల్చడానికి ప్రాథమిక విచారణ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ కేసులో సుప్రీంకోర్టు అడ్వకేట్ జై అనంత్ దేహదారి ఫిర్యాదు మేరకు సిబిఐ ప్రాథమిక విచారణ ప్రారంభించిందని సమాచారం. పార్లమెంట్‌లో ప్రశ్నలు అడగడానికిగాను ప్రముఖ వ్యాపారవేత్త దర్శన్ హీరానందాని వద్ద నుంచి మహువా డబ్బులు తీసుకున్నారని ఫిర్యాదులో దేహదారి ఆరోపించారు. దేహదారి ఇదే విషయమై బిజెపి ఎంపి నిషికాంత్ దూబేకు లేఖ రాశారు. దీంతో ఆయన స్పీకర్ ఓంబిర్లాకు ఫిర్యాదు చేశాడు. ఓంబిర్లా ఈ అంశాన్ని ఎథిక్స్ కమిటీకి రిఫర్‌చేసిన విషయం తెలిసిందే. దూబే ఇంతటితో ఆగకుండా మహువాపై లోక్‌పాల్‌కు కూడా మరో ఫిర్యాదు చేశారు. అయితే సిబిఐ ప్రాథమిక విచారణలో నిందితులను అరెస్టు చేసే వీలుండదు. కానీ నిందితులను ప్రశ్నించే వెలుసుబాటుతో పాటుకేసుకు సంబంధించిన డాక్యుమెంట్లను పరిశీలించే వీలుంటుంది. సిబిఐ మహువా కేసులో ప్రారంభించిన ప్రాథమిక విచారణ నివేదికను లోక్‌పాల్‌కు అందచేయాల్సి ఉంటుంది. డబ్బుకుప్రశ్నల కేసులో ఇప్పటికే పార్లమెంట్ ఎథిక్స్ కమిటీ ముందు విచారణకు హాజరైన మహువాను పార్లమెంట్ నుంచి సస్పెండ్ చేయాలని కమిటీ స్పీకర్‌కు నివేదించింది. అయితే ఈ విషమై తుది నిర్ణయం స్పీకర్ తీసుకోవాల్సి ఉంది. తనకు ఎంపి మహువా తన ఈ మెయిల్ ఐడి పంపించారని, తద్వారా ఆమెకు ప్రశ్నలు పంపితే వాటిని ఆమె పార్లమెం టులో లేవనెత్తారని వ్యాపారవేత్త దర్శన్ హీరా నందాని పార్లమెంటుకు ఇచ్చిన అఫిడవిట్‌లో తెలిపారు.





### ప్రధాని మోడీ పర్యటనలో భద్రతా వైఫల్యం

## బటిండా ఎస్‌పిపై సస్పెన్షన్ వేటు

**ఛండీగఢ్, నవంబరు 25:** ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 2022 జనవరి 5న పంజాబ్‌లో జరిపిన పర్యటన భద్రతా లోపంపై బటిండా ఎస్‌పి గుర్వీందర్‌సింగ్ సంఘాను సస్పెండ్ చేశారు. పంజాబ్ హోంమంత్రిత్వశాఖ శనివారం ఈ విషయం తెలిపింది. ఫెరోజ్‌పూర్‌లో ఎస్పీ ఆపరేషన్స్ కోసం నియమించిన గుర్వీందర్‌సింగ్ విధుల నిర్వహణలో నిర్లక్ష్యంగా వ్యవహరించిన ఆరోపణలపై ఈ చర్య తీసుకున్నట్టు పేర్కొంది.

**భద్రతా వైఫల్యం ఇలా..** ప్రధానమంత్రి 2022 జనవరి 5న ఫెరోజ్‌పూర్ నుంచి హుస్సైనివాలా వెళ్తుండగా భద్రతా లోపం తలెత్తింది. ఉదయం 5 గంటలకు బటిండా చేరిన ప్రధాని అక్కడి నుంచి హుస్సైనివాలలోని జాతీయ అమరవీరుల స్మారకం వద్దకు హెలికాప్టర్‌లో వెళ్లాల్సి ఉంది. వాతావరణం అనుకూలించకపోవడంతో రోడ్డు మార్గంలో మోడీ ప్రయాణించారు. అమరవీరుల స్మారకానికి 30 కి.మీ. దూరంలో ఒక ఫ్లైఓవర్ దగ్గరకు ఆయన కాన్వాయ్ వచ్చేసరికి కొందరు ఆందోళనకారులు రోడ్డును దిగ్బంధం చేశారు. దీంతో ఫ్లై ఓవర్‌పైని ప్రధాని 15 నుంచి 20 నిమిషాలపాటు ఉండిపోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో ఆయన ముందుగా అనుకున్న కార్యక్రమానికి, ర్యాలీకి హాజరుకాకుండానే పంజాబ్ నుంచి వెనక్కి తిరిగి వచ్చేశారు. 2022 జనవరిలో కాంగ్రెస్ నేత చరణ్‌సింగ్‌సింగ్ చన్ని పంజాబ్ ముఖ్యమంత్రిగా ఉన్నారు. ప్రధాని పర్యటనలో జరిగిన భద్రతా వైఫల్యంపై పలువురు రాష్ట్ర అధికారులను సుప్రీంకోర్టు నియామక కమిటీ తప్పుపట్టింది. 22 నెలల తర్వాత దీనిపై పంజాబ్ సర్కార్ చర్య తీసుకుంటూ బటిండా ఎస్‌పిని సస్పెండ్ చేసింది.



## మళ్లీ ఆగిపోయిన ఉత్తరాఖండ్ టన్నెల్ ఆపరేషన్

**డెహ్రాడూన్, నవంబర్ 25:** ఉత్తరాఖండ్‌లోని ఉత్తరకాశీలోని సొరంగంలో చిక్కుకున్న 41 మంది కార్మికులు ఇప్పట్లో బయటికి వచ్చే ఛాన్స్ కనిపించడంలేదు. దీంతో కేవలం లోపల చిక్కుకున్న వారికి పైప్‌లైన్ ద్వారా అధికారులు ఆహారం, ఆక్సిజన్ పంపిణీ చేస్తున్నారు. నిన్న సొరంగం నుంచి 41మందిని బయటకు తీసుకువస్తున్నామని హడావుడి చేసిన ప్రభుత్వం చివరికి సైలెంట్ అయ్యారు. తాజాగా సీనియర్ అధికారులు మీడియాతో మాట్లాడుతూ సొరంగంలో చిక్కుకున్న నిర్మాణ కార్మికుల దగ్గరకు వెళ్లేందుకు కేవలం 10 నుంచి 12 మీటర్ల డ్రిల్లింగ్ మాత్రమే మిగిలి ఉందన్నారు. కానీ గ్రౌండ్ పెనెట్రేటింగ్ రాడార్ తదుపరి అయిదు మీటర్లలో ఎలాంటి ముఖ్యమైన లోహ అడ్డంకులను గుర్తించలేదని వారు పేర్కొన్నారు. కూలిపోయిన సొరంగం కింద చిక్కుకున్న 41 మంది కార్మికులను చేరుకోవడానికి సొరంగం పై భాగంలో నేడు బోర్ చేయడానికి మరొక డ్రిల్లింగ్ యంత్రాన్ని సైట్‌కు తీసుకొచ్చారు. ఇక, సొరంగంలోకి డ్రిల్లింగ్ మెషిన్ వెళ్లినప్పుడు ఉక్కు పైపు ఆరు మీటర్ల విభాగాలు కలిసి వెల్డింగ్ చేయనున్నారు. అలాగే, ఇరుకైన సొరంగ మార్గంలోకి వీటిని పంపించనున్నారు. స్టీల్ చ్యూట్ ఏర్పాటు తర్వాత కొత్తగా తవ్విన సొరంగం ద్వారా కార్మికులను సేఫ్‌గా తీసుకువచ్చేందుకు చక్రాల స్ట్రెచర్‌లను వాడాలని చూస్తున్నారు. డ్రిల్లింగ్ మెషిన్ చెక్కిన మార్గం ద్వారా డ్రిల్ బిట్‌ను వెనక్కి తీసుకుంటున్నట్లు నిన్నసాయంత్రం రెస్క్యూ ఆపరేషన్ సిబ్బంది తెలిపింది. రెండు రోజుల్లో ఎదురైన రెండు ఎదురు దెబ్బలు చాలా రోజులుగా సొరంగం వెలుపల వేచి చూస్తున్న కార్మికుల బంధువుల్లో మరింత ఆందోళన పెంచుతున్నది.

## అతిపెద్ద ఐస్‌బర్గ్ 40యేళ్ల తర్వాత కదిలింది


**అంటార్కిటికా, నవంబర్ 25:** ప్రపంచంలోనే అతిపెద్ద ఐస్‌బర్గ్, పేరు ఎ 23ఎ. విస్తీర్ణం ఏకంగా 4వేల చదరపు కిలోమీటర్లు. మరోలా చెప్పాలంటే పరిమాణంలో గ్రేటర్ లండన్‌తో పోలిస్తే రెండింతలకు పై చిలుకే. అంతటి విస్తీర్ణంతో, ఏకంగా 400 మీటర్ల మందంతో భారీ సైజులో అలరారుతూ చూసేందుకు ఓ మంచు ద్వీపకల్పంలా కనిపించేది. అలాంటి ఐస్‌బర్గ్ దాదాపు 40 యేళ్ల తర్వాత కదలడం మొదలుపెట్టింది. ఈ పరిణామం పర్యావరణ నిపుణులను ఆందోళన పరుస్తోంది. గ్లోబల్ వార్మింగ్ తాలూకు దుష్పరిణామాలకు దీన్ని తాజా సంకేతంగా వారు భావిస్తున్నారు. ఎ23ఎ ఐస్‌బర్గ్ అప్పుడెప్పుడో 1985 చివరలో అంటార్కిటికా తీరం నుంచి విడిపోయింది. అంటార్కిటికా తాలూకు అతి పెద్దదైన ఫిల్‌నర్ మంచు ఫలకం నుంచి విడిపోయిన భారీ ఐస్‌బర్గ్‌ల్లోకెల్లా పెద్దదిగా ఇది రికార్డులకెక్కింది. అప్పటికే ఎ23ఎపై సోవియట్ యూనియన్ ఒక పరిశోధన కేంద్రం కూడా ఏర్పాటు చేసుకుంది. అందులోని సామగ్రినంతటినీ అది హుటాహుటిన తరలించడం మొదలుపెట్టింది. కానీ కొద్దిపాటి ప్రయాణం అనంతరం 1986కల్లా అంటార్కిటికా పరిధిలోని వెడెల్ సముద్రంలో ఐస్‌బర్గ్ నిశ్చలంగా నిలిచిపోయింది. ఒకరకంగా సముద్రం తాలూకు అడుగుభాగంతో కలిసిపోయి అలా నిలబడి



పోయింది. ఇంతకాలం నిశ్చలంగా ఉన్నది కాస్త ఎ23ఎ ఇప్పుడు మరోసారి కదులుతోంది. దీనికి కారణాలపై సైంటిస్టులంతా దృష్టి సారించగా, ఇది అంటార్కిటికా సముద్రజలాల ఉష్ణోగ్రత క్రమంగా పెరుతున్న ఫలితమేననితేలింది. దాదాపు 40 యేళ్ల కాలగమనంలో ఐస్‌బర్గ్ పరిమాణంలో కుంచించుకుపోయింది. దానికి గ్లోబల్ వార్మింగ్ తోడైందని బ్రిటిష్ అంటార్కిటిక్ సర్వే రిమోట్ సెన్సింగ్ నిపుణులు డాక్టర్ ఆండ్రూ ఫ్లెమింగ్ తెలిపారు. వాస్తవానికి ఎ23ఎలో 2020లోనే అతి తక్కువ స్థాయిలోకదలికలు మొదలయ్యాయని చెప్పుకొచ్చారు. సముద్రపవనాల హోరు, ప్రవాహాల జోరుకు ఇప్పుడు వేగం పుంజుకుందున్నారు. ఇప్పుడది క్రమంగా అంటార్కిటికా ద్వీపకల్పపు ఉత్తరారగంకేసి కదులుతోంది. చివరికది ఐస్‌బర్గ్‌ల క్షేత్రంగా పిలిచే అంటార్కిటికా దక్షిణ ప్రాంతానికి చేరేలా కనిపిస్తోంది. ప్రపంచంలోకెల్లా అతి పెద్దదైన ఐస్‌బర్గ్ ఇలా శరవేగంగా కరుగుతుండటం, కదిలిపోతుం డడం ప్రమాద సూచికేనని నిపుణులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

# యుద్ధ లక్ష్యాల్లో ఇదీ ఒకటి: నెతన్యాహు

**జెరూసలెం,నవంబరు 25 :** హమాస్ చెరనుంచి బందీల విడుదలపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజిమన్ నూతన్యాహు స్పందించారు. ఇజ్రాయెల్ కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం హమాస్ మొదటి విడతలో 24మంది బందీలకు విముక్తి కల్పించింది. బందీల విడులపై ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహు ఎక్స్ వేదికగా స్పందించారు. హమాస్ వద్ద బందీలుగా ఉన్న పౌరులను తిరిగి తీసుకురావడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. యుద్ధ లక్ష్యాల్లో ఇది కూడా ఒకటన్నారు. ఇక మొదటి దశలో విడుదలైన బందీల వెంట ఐడీఎఫ్ దళాలు ఉన్నాయి. ప్రస్తుతం విడుదలైన వారు చికిత్స పొందుతున్నట్లు ఇజ్రాయెల్ వెల్లడించింది. ఆస్పత్రుల వద్ద వారిని కుటుంబాలకు అప్పగిస్తామని ఇజ్రాయెల్ సైన్యం తెలిపింది. మరోవైపు తమ పౌరుల విడుదలపై చర్చలు జరిపిన ఇజ్రాయెల్‌కు థాయ్‌లాండ్ ప్రభుత్వం ధన్యవాదాలు తెలిపింది. హమాష్ మెరుపు దాడిలో మరణించాడని భావించిన తన ప్రియుడు



బతికే ఉన్నాడని తెలిసి థాయ్‌లాండ్‌కు చెందిన ఓ యువతి ఆనందం వ్యక్తం చేసింది. థాయ్‌లాండ్‌కు చెందిన విచాయ్ అనే యువకుడు పనిపై ఇజ్రాయెల్‌కు వచ్చాడు. అక్టోబరు 7న హమాస్ ఉగ్రవాదులు ఇజ్రాయెల్ పౌరులపై దాడి చేయడంతోపాటు 240 మందిని బందీలుగా మార్చుకున్నారు. వీరిలో విచాయ్ కూడా ఉన్నారు. థాయ్‌లాండ్‌లో ఉంటున్న అతడి ప్రేయసి కిట్టియా తుయెంగ్సాంగ్‌కు హమాస్ దాడిలో విచాయ్ చనిపోయాడని సమాచారం అందింది. అయితే ఇటీవల హమాస్ విడుదల చేసిన బందీల్లో అతనూ ఉండడంతో ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి. ఇజ్రాయెల్ -హమాస్ మధ్య ఒప్పందం ప్రకారం నాలుగు రోజుల్లో హమాస్ 50 మంది బందీలను, అందుకు బదులుగా ఇజ్రాయెల్ 150మంది పాలస్తీనా ఖైదీలను విడిచిపెట్టాల్సి ఉంది. ఒప్పందంలో లేకపోయిన ప్పటికీ 10మంది థాయ్‌లాండ్ పౌరులకు, ఓ ఫిలిప్పీన్ దేశస్థుడికి హమాస్ విముక్తి ప్రసాదించింది. ఇజ్రాయెల్ కూడా 39 మంది పాలస్తీనా ఖైదీలను విడుదల చేసింది. ఇప్పటికే మానవతా సాయం కూడా గాజాలోకి ప్రవేశించడం ప్రారంభమైంది.

## దర్యాప్తు చేయకుండానే నిందలా?: నిజ్జర్ కేసులో కెనడాపై భారత్ ఆగ్రహం



**న్యూఢిల్లీ,నవంబరు 25:**నిజ్జర్ హత్యకేసు దర్యాప్తునకు సహకరించాలని భారత్‌ను కెనడా అడుగుతోంది. దీనిపై భారత దౌత్యవేత్త మీడియాతో మాట్లాడారు. ఖలిస్థానీ ఉగ్రవాది హర్‌దీప్ సింగ్ నిజ్జర్ హత్యవెనుక భారత్ ఏజెంట్ల హస్తం ఉండొచ్చని కెనడా ప్రధాని జస్టిస్ ట్రూడో చేసిన వ్యాఖ్యలు రెండు దేశాల సంబంధాలపై ప్రభావం చూపుతున్నాయి. ఈ కేసు విషయంలో కెనడా తీరుపై భారత దౌత్యవేత్త సంజయ్ కుమార్ వర్మ ఫైర్ అయ్యారు. దర్యాప్తు కొలిక్కిరాకముందే భారత్‌ను దోషిని చేశారంటూ మండిపడ్డారు. ఈ మేరకు ఓ మీడియా ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఈ సందర్భంగా ట్రూడో చేసి ఆరోపణల గురించి ప్రశ్నించగా.. ఇక్కడ కొన్ని విషయాలను గమనించాలి హత్యకేసులో దర్యాప్తు ఒక కొలిక్కి రాకముందే భారత్‌ను దోషిగా నిర్ధారణ చేశారు. ఇదేనా చట్ట పాలనా..? అని సంజయ్ కుమార్ వర్మ అన్నారు. 'భారత్‌ను విచారణకు సహకరించమని అడుగుతున్నారు. క్రిమినల్ టర్మినాలజీ గమనిస్తే.. ఎవరినైనా విచారణకు సహకరిం చమని అడిగితే, వారు అప్పటికే దోషి అని అర్థం అని వ్యాఖ్యానించారు. అలాగే ఈ ఆరోపణలను సమర్థించే ఆధారాలు ఇవ్వాలని ఇప్పటికే తాము పలుమార్లు కెనడాను అడిగామని గుర్తు చేశారు. వాటిని పరిశీలించడానికి భారత ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఇదివరకు కూడా సంజయ్ వర్మ కెనడా ఉన్నతాధికారులను ఉద్దేశించి తీవ్ర వ్యాఖ్యలు చేశారు. జూన్‌లో నిజ్జర్ హత్యతర్వాత కెనడా పోలీసులు చేపట్టిన దర్యాప్తును ప్రభావితం చేసేలా ఆ దేశ అత్యున్నత స్థాయిలో అధికారులు బహిరంగ ప్రకటనలు చేశారని ఆరోపించారు. 'కేసు దర్యాప్తు మొత్తాన్ని తారు మారు చేశారు. ఈ హత్యలో భారత్ ఏజెంట్ల హస్తం ఉన్నట్లు చెప్పాలని కెనడాలోని అత్యున్నత స్థాయి అధికారులు నుంచి సూచనలు జారీ అయ్యాయి' అని ఘాటుగా స్పందించారు.

### దేశం వీడుతున్న శరణార్థులను సైతం వదలని పాకిస్థాన్

## ఎగ్జిట్ ఛార్జీల విధింపు

**ఇస్లామాబాద్, నవంబరు 25:** ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్న పాకిస్థాన్ కొత్త ఆదాయ మార్గాన్ని ఎంచుకున్నట్టు కనిపిస్తోంది. పాక్‌ను వీడుతున్న అఫ్గానిస్థాన్ శరణార్థుల నుంచి ఎగ్జిట్ ఛార్జీలను వసూలు చేయాలని నిర్ణయం తీసుకుందని మీడియా కథనాలు వెల్లడించాయి. దీనిపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. పాశ్చాత్య దేశాలు, ఐరాస పాక్ చర్యలను ఖండించాయి. 2021లో అఫ్గానిస్థాన్‌లో పౌర ప్రభుత్వాన్ని కూలదోసి, తాలిబన్లు అధికారం చేపట్టిన సంగతి విదితమే. వారి మునుపటి అచారక పాలనలో అనుభవిస్తున్న కష్టాలతో బెంబేలెత్తిన అఫ్గాన్ వాసులు పొట్ట చేతపట్టుకొని పలు దేశాలకు శరణార్థులుగా వలస వెళ్లారు. 2023 వరకు 64.3 లక్షల మంది శరణార్థులుండగా.. వారిలో 34.3 లక్షల మంది ఇరాన్‌ను ఆశ్రయం కోరారు. 21.3 లక్షల మంది పాకిస్థాన్‌కు వెళ్లారు.

అయితే పాక్ ఆర్థిక సంక్షోభంతో సతమతమవుతోన్న నేపథ్యంలో సరైన అనుమతులు లేకుండా పాకిస్థాన్‌లో నివసిస్తోన్న అఫ్గానీ యులను వారి స్వదేశానికి పంపించేస్తున్న విషయం తెలిసిందే. ఈ నెల 1వ తేదీ నాటికే దేశం విడిచిపోవాలని ఆదేశించిన పాక్ అధికారులు ఇంకా ఇక్కడే ఉన్నవారిపై ప్రస్తుతం చర్యలు తీసుకుంటున్నారు. ప్రస్తుతం గడువు ముగిసిన



నేపథ్యంలో స్థానిక పోలీసులు ఇంటింటి తనిఖీలు చేపడుతున్నారు. ఇంకా ఇక్కడే అక్రమంగా నివసిస్తోన్న వారికి ప్రత్యేక కేంద్రాలకు తరలిస్తున్నారు. ఈ క్రమంలో పాక్ అనూహ్య చర్యలు ప్రారంభించింది. పునరావాస పథకాల ద్వారా పాశ్చాత్య దేశాలకు వెళ్లేందుకు ఎదురుచూస్తున్న వారు పాక్‌ను వీడేందుకు 830 డాలర్లు (సుమారుగా రూ. 69వేలు) చెల్లించేలా విధానాన్ని తీసుకువచ్చింది. ఒక్కో వ్యక్తి ఈ మొత్తాన్ని కట్టాల్సి ఉంటుంది. మొదట అసలు ఆ మొత్తాన్ని 10 వేల డాలర్లు అనుకున్నారట. అయితే తర్వాత దాన్ని 830 డాలర్లకు తగ్గించారట. అయితే ఈ చర్యను పలు దేశాలు ఖండిస్తున్నాయి. పాక్ ఆర్థికంగా క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పటికీ శరణార్థుల నుంచి డబ్బు వసూలు చేయడం ఎబ్బెట్టుగా ఉందని వ్యాఖ్యానించాయి. అయితే ఈ విధానాన్ని మార్చుకునే ఉద్దేశం ఏదీ లేదని పాక్ విదేశాంగ మంత్రిత్వ శాఖ వెల్లడించడం గమనార్హం.





## కరాచీ షాపింగ్ మాల్‌లో అగ్ని ప్రమాదం: 11 మంది మృతి


**కరాచీ,నవంబరు 25 :** పాకిస్థాన్‌లోని కరాచీలో ఘోర అగ్ని ప్రమాదం సంభవించింది. నగరంలోని ఓ షాపింగ్ మాల్ రెండవ అంతస్తులో మంటలు చెలరేగాయి. ఈ ప్రమాదంలో11 మంది ప్రాణాలు కోల్పోయారు. మరో ఆరుగురు తీవ్రంగా గాయపడానడరు. ఈ దుర్ఘటన శనివారం ఉదయం చోటుచేసుకొంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఉదయం 7గంటల సమయంలో స్థానికంగా ఉన్న షాపింగ్ మాల్‌లోని రెండో అంతస్తులో మంటలు చెలరేగాయి. పైన ఉన్న మరో మూడు అంతస్తులకు మంటలు వేగంగా వ్యాపించాయి. సమాచారమందుకున్న పోలీసులు, అగ్ని మాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. ఈ ప్రమాదంలో 11మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. మరో ఆరుగురికి తీవ్ర గాయాలైనాయి. క్షతగాత్రులను స్థానిక ఆసుపత్రికి తరలించారు. వీరి పరిస్థితి మిషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ రిస్క్యూ ఆపరేషన్‌ల్లో మొత్తం 42 మందిన ప్రాణాలతో రక్షించారు. భవనంలో మరి కొందరు చిక్కుకొని ఉండొచ్చని భావిస్తున్న అధికారులు చర్యలు కొనసాగిస్తున్నారు. అయితే , ఈ ప్రమాదం జరగడానికి గలకారణాలు మాత్రం తెలియాల్సి ఉంది. షాపింగ్ సెంటర్లు, కాల్‌సెంటర్లు, కాల్ సెంటర్లు, సాఫ్ట్‌వేర్ హౌస్‌లతో ఉన్న ఈ భవనం ఆ ప్రాంతంలో ఎత్తైనది. గతంలో ఇదే షాపింగ్ మాల్‌లో విద్యుత్‌ఘాతంతో చిన్న ప్రమాదం చోటు చేసుకుంది.

## జర్నలిస్ట్ సౌమ్యా విశ్వనాథన్ హత్యకేసులో దోషులకు జీవితఖైదు

**న్యూఢిల్లీ,నవంబరు 25 :**జర్నలిస్ట్ సౌమ్యావిశ్వనాథన్ హత్యకేసులో ఢిల్లీ కోర్టు సంచనల తీర్పు వెలువరించింది. ఈ కేసు దోషులైన నలుగురికి జీవిత ఖైదు విధిస్తూ తీర్పు ఇచ్చింది. మరో నిందితుడికి మూడేళ్ల జైలు ఖరారు చేసింది. హెడ్‌లైన్స్ టుడే న్యూస్ ఛానెల్‌లో జర్నలిస్టుగా పనిచేసిన 25 ఏళ్ల సౌమ్యావిశ్వనాథన్ 2008 సెప్టెంబర్30న హత్యకు గురైంది. ఆఫీసుముగించుకుని కారులో ఇంటికి వెళ్తుండగా దుండగుల కాల్పులు జరిపి హత్యచేశారు. దక్షిణ ఢిల్లీలోని తొలుత రోడ్డు ప్రమాదంగా భావించారు. ఫొరెన్సిక్ నివేదిక వచ్చిన తర్వాత తలకు బుల్లెట్ గాయం వల్ల ఆమె చనిపోయినట్లు తెలిసింది. సీసీ టీవీ ఫుటేజ్ కూడా నిర్ధారించింది. ఈఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు రవికుమార్, మిత్ శుక్లాను అరెస్టు చేశారు. వారిని ప్రశ్నించగా నేరం అంగీకరించారు. ఈ నేపథ్యంలో మిగితా నిందితులైన బల్జీత్ మల్లిక్, అక్షయ్ కుమార్‌తోపాటు సహకరించిన అజయ్ సేథీని ఢిల్లీ పోలీసులు అరెస్టు చేశారు. 2010 జూన్‌లో ఈ కేసుపై చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో 15 ఏళ్ల పాటు విచారణ జరిపిన ఢిల్లీలోని సాకేత్ కోర్టు ఈ ఏడాది అక్టోబర్‌లో ఐదుగురు రవికపూర్, అమిత్ శుక్లా, బల్జీత్ మల్లిక్ అక్షయ్ కుమార్, అజయ్ సేథాని దోషులుగా నిర్ధారించింది.

## చివరిదశకు ఆదిత్యఎల్1 జనవరి 7నాటికి తుది విన్యాసాలు

**తిరువనంతపురం,నవంబరు 25 :** ఆదిత్య ఎల్1 ఉపగ్రహం తన చివరి దశకు చేరుకుంటోందని ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ వెల్లడించారు. సూర్యుడిని అధ్యయనం చేసేందుకు ఉద్దేశించిన 'ఆదిత్య ఎల్1' తన ప్రయాణంలో చివరి దశకు చేరుకుంటోంది. భారత అంతరిక్ష పరిశోధన సంస్థ చైర్మన్ ఎస్.సోమనాథ్ ఈ విషయాన్ని ఏడాది జనవరి 7వ తేదీ




నాటికి పూర్తవతాయని తెలిపారు. భారత్ నుంచి తొలి రాకెట్ ప్రయో గానికి 60ఏళ్లు పూర్తయిన సందర్భంగా తిరువనం తపురంలోని విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్‌లో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సోమనాథ్ పాల్గొని మాట్లాడారు. ఆదిత్యఎల్1 అంతరిక్ష నౌక తన మార్గంలో దూసుకెళ్తోంది. దాదాపు తన చివరి దశకు చేరుకుందని భావిస్తున్నా. దాన్నిఎల్1 పాయింట్ కక్ష్యలోకి ప్రవేశపెట్టేందకుగానూ చివరి సన్నాహాలు ప్రస్తుతం జోరుగా సాగుతున్నాయి. దీనికి సంబంధించి బహుశా వచ్చేఏడాది జనవరి7 నాటికి తుది విన్యాసాలు పూర్తి చేస్తా అని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ ఓ వార్తా సంస్థకు వివరించారు. ఇదిలా ఉండగా.. చంద్రయాన్-3 విజయం తర్వాత సెప్టెంబరు 2నే ఆదిత్య ఎల్1ను ఇస్రో ప్రయోగించింది. పీఎస్‌ఎల్‌వీ సీ-57 వాహకనౌక ద్వారా ఈ ఉపగ్రహ ప్రయోగాన్ని చేపట్టారు. సౌర వాతావరణాన్ని లోతుగా అధ్యయనం చేయడం ఆదిత్య ఎల్1 లక్ష్యం. భారత్ తరఫున సూరుయడిని పరిశోధించేంకదు ఇస్రో చేపట్టిన తొలి మిషన్ ఇదే. భూమి నంఉచి 15 లక్షల కి.మీ. దూరంలో ఉన్న లగ్రాంజ్ పాయింట్-1 చేరాక. దాని కక్ష్యలో పరిభ్రమిస్తూ అధ్యయనం మొదలు పెడుతుంది. ఈ వ్యోమనౌక మొత్తం ఏడు పేలోడ్లను మోసుకెళ్లింది. సౌరవాతావణం,సౌర జ్వాలలు, కరోనల్ మాస్ ఎజెక్షన్ తదితర విషయాలను అధ్యయనం చేసేందకు ఇవి కీలకమైన సమాచారాన్ని అందించనున్నారు.

## వైమానిక రంగంలో నూతన స్టార్టప్‌లకు బెంగళూరు టెక్ సమ్మిట్: ప్రియాంక్ ఖర్గే

**బెంగళూరు,ప్రభాతవార్త ప్రతినిధి నవంబర్ 25:** వైమానిక రంగంలో నూతన స్టార్టప్‌లను ప్రోత్సహించేందుకు కర్ణాటక ఐటీ రంగాన్ని ఉత్తేజపరచేందుకు ఈనెల 29నుంచి బెంగళూరు టెక్ సమ్మిట్ 2023 ప్రారంభం కానుందని రాష్ట్ర ఐటీ బిటిశాఖ మంత్రి ప్రియాంక్ ఖర్గె చెప్పారు. ఆయన శనివారం బెంగళూరులో విలేకరులతో మాట్లాడారు. ఈసారి బ్రేకింగ్ బౌండరీస్ పేరిట టెక్ సమ్మిట్ ఏర్పాటవుతుందన్నారు. టెక్‌నిపుణులు, స్టార్టప్ కంపెనీలు, టెక్నాలజీ ఇన్నోవేషన్స్ నాయకులు దీంట్లో పాల్గొంటారు. సిఎం దీనిని ప్రారంభిస్తారు. చంద్రయాన్ 3 ఇస్రో పెవిలియన్ కూడా సమ్మిట్‌లో ప్రత్యేక ఆకర్షణగా ఉంటుంది. టెక్నాలజీ బెంగళూరు శిఖరాగ్ర సమావేశంలో సిఎస్ఐఆర్ మాజీ డైరెక్టర్ ఆర్ఎ.మషెల్కర్ ప్రారంభిస్తారు. ఇన్ఫోసిస్ మెంటార్ నారాయణమూర్తి పాల్గొంటారు. సభలో 30దేశాల ప్రతినిధులు పాల్గొంటారు. ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర పెవిలియన్లు ఏర్పాటు చేస్తారు.

# పథకాల వెల్లువలో టిడిపి, జనసేన పార్టీలు కొట్టుకుపోవడం ఖాయం

## - రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి



**అనంతపురం, నవంబర్ 25 ప్రభాతవార్త బ్యూరో** అనంతపురం జిల్లా రాప్తాడు నియోజకవర్గంలో శనివారం వివిధ కార్యక్రమాల్లో రాప్తాడు ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డి సుడిగాలి పర్యటించారు. రాప్తాడు మండలంలోని వివిధ గ్రామాల్లో పర్యటించి రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించి రాష్ట్రంలో మళ్లీ సీఎంగా జగన్ అయ్యేందుకు ఆశీర్వదించాలని ప్రజలు కోరారు. అనంతపురంలోని రహదారులు భవనాల శాఖ అతిథి గృహంలో రాత్రి పొద్దుపోయే వరకు క్రియాశీలక కార్యకర్తలతో ప్రధాన సమస్యలు చర్చించి దిశానిర్దేశం చేశారు. రాప్తాడు నుంచి అయ్యవారి పల్లి, బుక్కచెర్ల మీదుగా తోపుదుర్తి గ్రామం వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వాన్ని ప్రజల వాకిట్లోకి తీసుకొచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డిదేనని రాప్తాడు ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి అన్నారు. రాప్తాడు నుంచి అయ్యవారి పల్లి, బుక్కచెర్ల మీదుగా తోపుదుర్తి గ్రామం వరకు 2 కోట్ల 40 లక్షల రూపాయలతో నిర్మించిన బిటి రోడ్డును శనివారం ప్రారంభించారు. అనంతరం అయ్యవారిపల్లి, బుక్కచెర్ల గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. 6 వేల ఓట్లు కలిగిన ప్రసన్నాయపల్లి పంచాయితీకి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాల ద్వారా దాదాపు 75 కోట్ల రూపాయలు నేరుగా లబ్దిదారుల ఖాతాల్లో జమా చేశారు. సచివాలయాలను ఏర్పాటు చేసి వాలెంటీర్ల ద్వారా సంక్షేమ పథకాలను నేరుగా ఇంటింటికీ అందిస్తున్నారు. పట్టాలు లేని వారికి పట్టాలు, ఇంటి స్థలాలు లేని వారికి ఇంటి స్థలాలు ఇస్తున్నామన్నారు. మన ముఖ్యమంత్రి తీసుకొచ్చిన సచివాలయాలు, వాలెంటీర్ల వ్యవస్థలను దేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలూ చూస్తున్నాయి. తమిళనాడు రాష్ట్రంలో పైలెట్ ప్రాజెక్ట్ కింద 600 సచివాలయాలు ఏర్పాటు చేస్తున్నారు. మన రాష్ట్రంలో 15వేల సచివాలయాల ద్వారా సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు చేపడుతున్నా మన్నానరు. మధ్య వర్తులు లేకుండా నేరుగా లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లోకే వివిధ పథకాల సొమ్మును జమ చేస్తున్నామన్నారు. నాడునేడు కార్యక్రమం ద్వారా చిన్న చిన్న ప్రభుత్వ స్కూళ్లను సైతం కార్పోరేట్‌స్థాయి స్కూల్లుగా మార్చేశారన్నారు. ఇవన్నీ ప్రజలు గమనిస్తున్నారన్నారు. ఏకపక్షంగా రాజన్న బిడ్డను మళ్లీ సీఎం కావాలని కోరుకుంటున్నారన్నారు. పథకాలు కావాలంటే స్థానికంగా ఉండే సర్పంచుల వద్దకుగాని, జన్మభూమి కమిటీల సభ్యుల వద్దకుగాని వెళ్లాల్సిన పరిస్థితి ఉండేది. పరిటాల సునీత, మురళీ ఇళ్ల వద్దకు వెళ్లి కాచుకోవాల్సి ఉండేది. కండువా వేసుకుంటేనే పథకాలు వచ్చేవి. ఈరోజు ఎవ్వరి వద్దకు వెళ్లాల్సిన పనిలేదు. ప్రభుత్వమే మీ ఇంటి వద్దకు వచ్చిన ఏ పథకానికి అర్హులే చెబుతూ దరఖాస్తు చేయించి అమలయ్యేలా చూస్తున్నారు. ప్రజలను గుండెల్లో పెట్టుకుని చూసుకుంటున్నారు ముఖ్యమంత్రి అని ఆయన పేర్కొన్నారు.

# తునిలో సామాజిక సాధికార బస్సు యాత్రకు నీరాజనం

## ప్రభుత్వం కల్పిస్తున్న సామాజిక న్యాయాన్ని వివరించిన మంత్రులు



తునిలో జరిగిన సామాజిక సాధికార సభలో మాట్లాడుతున్న మంత్రి వేణు

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో,నవంబరు 25,ప్రభాతవార్త** రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన సాధికార బస్ యాత్రకు తునిలో ఘనస్వాగతం లబించింది. కాకినాడ జిల్లా తునిలో నియోజకవర్గంలో మంత్రి దాడిశెట్టి రాజా ఆద్వర్యంలో శనివారం చేపట్టిన సాధికార బస్ యాత్ర ప్రజలు బ్రహ్మరథం పట్టారు. రాజా కాలేజీ గ్రౌండ్‌లో చేపట్టిన సాధికార యాత్రలో జిల్లా ఇన్‌ఛార్జిమంత్రి సిదిరి అప్పలరాజు, రెవన్యూశాకామంత్రి ధర్మాన ప్రసాదరావు, ఈసీ సంక్షేమం, సమాచార శాఖామంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణు గోపాలకృష్ణ, కాకినాడ ఎంపీ వంగా గీతావిశ్వనాథ్‌తో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి వేణుగోపాలకృష్ణ మాట్లాడుతూ అన్ని రాజకీయ పదవుల్లో బీసీలకు పెద్దపీట వేసి సామాజిక న్యాయం అనే పదానికి అసలైన నిర్వచనం చెప్పి ప్రజా నాయకుడు సీఎం జగన్మోహన్‌రడ్డి అని అన్నారు. ఆష్ట్రంలో ఈరోజు బీసీలు, ఎస్సీలు, ఎస్టీలు తలత్తుకు గౌరవంగా బ్రతుకుతున్నారంటే సీఎం జగన్, ఆయన పథకాలేనన్నారు. మాట తప్పనని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలు చేయడంతో పాటు, చెప్పని అభివృద్ధి కార్యక్రమాలు అనేకం చేసారన్నారు. దేశంలో ఏ రా ష్ట్రంలో కూడా చేయని విదంగా అందిస్తున్నారని, మనమందించే పథకాలను గతంలో అవహేళన చేసిన చంద్రబాబు ఇప్పుడు ఇంతకన్నా క్కువ పథకాలు ఇస్తానని అంటున్నారని, ఆవి పేదలకు అందించే పథకాలను ఇప్పుడు తెలిసాయాని ప్రశ్నించారు. మంత్రి ధర్మాన మాట్లాడుతూ ఓ రోడ్డు వేస్తేనో, బిల్డింగ్ కట్టిస్తేభివృద్ధి కాదని, పేదవాడి జీవన ప్రమాణాలు పెంచి వారు ఆర్థికంగా దిగినప్పుడే అభివృద్ధి జరిగినట్లు అన్నారు. మరో మంత్రి రాజా మాట్లాడుతూ సీఎం జగన్ పేదల అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేసారని, బీసీ, ఎస్సీ, ఎస్టీలకు చంద్రబాబు కనీస గుర్తింపు ఇవ్వకపోయినా ఆయన వద్ద ఆ వర్గాల నాయకులు ఎందుకు బానిసత్వం చేస్తున్నారో చెప్పాలన్నారు. బడుగు, బలహీన వర్గాలను భుజాలకెత్తుకుని, రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని ,రాబోయే ఎన్నికల్లో జగన్‌ను మరోసారి ముఖ్యమంత్రిని చేయాలని ప్రజలను కోరారు. సాంఘిక సంక్షేమమంత్రి మేరుగ నాగార్జున, ఎంపి వంగా గీత, మాజీమంత్రి కురసాల కన్నబాబు, ఎమ్మెల్సీలు కర్రి పద్మశ్రీ, దవులూరి దొరబాబు, పిఠాపురం ఎమ్మెల్యేలు దొరబాబు, అనిల్‌కుమార్ యాదవ్, అల్ల రాజబాబులు ప్రశంగించారు. తొలుత దివంగత నాయకుడు వైఎస్ రాజశేఖర్‌రడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.

# మైనింగ్‌తో సంబంధంలేని కంపెనీలకు ఇసుక కాంట్రాక్టులు

## - టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు



**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** తెర వెనుక తన తమ్ముడిని పెట్టి సిఎం జగన్‌రెడ్డి ఇసుక దోపిడీకి పాల్పడతున్నారని, మైనింగ్‌తో సంబంధం లేని కంపెనీలకు ఇసుక కాంట్రాక్టులు ఎలా కట్టబెడతారని టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యుడు నక్కా ఆనంద్‌బాబు ధ్వజమెత్తారు.. శనివారం తెదేపా జాతీయ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.. ఇసుక టెండర్లలో పెద్దఎత్తున అక్రమాలు చోటుచేసుకున్నాయన్నారు. దీనివెనుక సిఎంఒ ప్రమేయం ఉందన్నారు. ఎపిఎండిసిని కాదని కోల్‌కతా కంపెనీతో టెండర్లు నిర్వహించటం ఏంటి? అని ప్రశ్నించారు.. టెండర్‌లో ఏముందో తెలుసుకోవాలంటే రూ.29.5 లక్షల కట్టాలంట. బిడ్ సెక్యూర్టీ రూ.120 కోట్ల నుంచి రూ.77 కోటలకు తగ్గించారన్నారు.. టెండర్ రిజర్వు ధర రూ.15.29 కోట్లకే పరిమితం చేశారన్నారు.. దీని వెనుక సిఎంఒ కుట్ర దాగిఉందన్నారు.. జెపి వెంచర్స్‌కు మేనెలలోనే అగ్రిమెంట్ కాలపరిమతిదాటిందని, నెటికీ ఏ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారన్నారు. కొత్త టెండర్ పిలిచే వరకు జెసి వెంచర్స్‌కు అనుమతులు పొడిగిస్తున్నట్టు మంత్రి పెద్దిరెడ్డి నోటి మాటగా చెప్పారు తప్ప అందుకు ఏమైనా ఆదేశాలిచ్చారా? అని ఆనంద్‌బాబు ప్రశ్నించారు. పొడిగించినట్టు ఆధారాలు ఏవీ? అని నిలదీశారు. అడ్డగోలుగా వైకాపా నేతలు ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని దుయ్యబట్టారు. 110 రీచ్‌లలో అనుతులుంటే , 500కు పైగా రీచ్‌లలో అక్రమంగా ఇసుక తవ్వకాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. ఎన్విరాన్‌మెంట్ క్లియరెన్స్ లేకుండా తవ్వకాలు జరుపుతున్నారని పేర్కొన్నారు. వే బిల్లులు లేకుండా ఇసుక తవ్వకాలు జరుపుతుంటే కలెక్టర్లు ఏంచేస్తున్నారని ప్రశ్నించారు.. సెంట్రల్ సర్వీసులో ఉన్న వెంకటరెడ్డిని డిప్యూటీషన్‌పై తీసుకొచ్చి ఎపి ఎండిసి డైరెక్టర్‌గా నియమించి, అక్రమ ఇసుక దోపిడీ చేస్తున్నారని దుయ్యబట్టారు. మేం అడిగిన ప్రశ్నలకు వెంకటరెడ్డి సమాధానం చెప్పేదాకా వదలిపెట్టమని అన్నారు.. ఇపుడు ఇసుకలో దోచుకుంటున్న వారి నుంచి తిన్నదంతా టిడిపి అధికారంలోకి రాగానే కక్కిస్తామని ఆనంద్‌బాబు హెచ్చరించారు.

# ఇంద్రకీలాద్రిలో నేడు కోటి దీపోత్సవం



సహస్ర లింగార్చనలో శ్రీ స్వామివారి అలంకారం

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 25, ప్రభాతువార్త' :** అమ్మలగన్న అమ్మ దుర్గమ్మ ఆలయంలో పవిత్ర కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా ఆదివారం నాడు కోటి దీపోత్సవం నిర్వహించటానికి అన్ని ఏర్పాట్లు చురుకుగా జరుగుతున్నాయి. ఇఓ కెఎస్ రామారావు ఇప్పటికే అధికారులకు ఏర్పాట్లు పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో భక్తులు విశేష సంఖ్యలో పాల్గొని దీపోత్సవ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఈ సందర ్భంగా పౌర్ణమి పర్వదినాన ఆలయంలో విశేష పూజలు నిర్వహిస్తామన్నారు. అలాగే 27 సోమవారం ఉదయం 7 గంటలకు గిరి ప్రదక్షిణ వుంటుందన్నారు.

**- శనివారం మాలధారణ భక్తుల రద్దీ:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో భవానీ మాలధారణకు వచ్చే భక్తుల సందడి పెరిగింది. 3వ రోజు శనివారం పెద్దఎత్తున తరలి వచ్చి భవానీ మాలధారణలు చేస్తున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర భ్ంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్చనను శనివారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు. ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు. అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

**- నిత్యాన్నదానానికి లక్ష విరాళం** దుర్గమ్మ ఆలయంలో జరిగే నిత్యాన్న దాన పథకానికి విజయవాడకు చెందిన డి దేవేంద్ర కుమార్, చాముండేశ్వరిలు రు.1,00,116లను శనివారం విరాళంగా అధికారులకు అందజేశారు. వారికి దుర్గమ్మ దర్శన ఏర్పాట్లు చేసిన అనంతరం వేదాశీర్వచనం, ప్రసాదం, శేషవస్త్రం, మెమొంటోలను అందజేశారు.

# బోట్లు కోల్పోయిన బాధితులకు టిడిపి ఆర్థికసాయం: అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** విశాఖలో ఫిషింగ్ హార్బర్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో బోట్లు కోల్పోయిన బాధితులకు ఆర్థికసాయం చేయాలని టిడిపి నిర్ణయించింది.. ఈమేరకు పూర్తిగా బోట్లు కోల్పోయిన వారికి రూ.లక్ష చొప్పున అందించాలని పార్టీ నిర్ణయం తీసుకుంది.. అంతేకాకుండా పాక్షికంగా బోట్లు పాడైపోయిన వారికి రూ.50వేలు , బోటు కలాశీలకు రూ.5 వేల చొప్పున పార్టీ ఆర్థికసాయం అందించనుంది.. ఫిషింగ్ హార్బర్‌లో బోట్లు కోల్పోయిన బాధితులను పూర్తిగా ఆదుకోవటంలో ఈ ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని రాష్ట్ర టిడిపి అధ్యక్షుడు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.. చేసే సాయానికి కూడ అంతశాతం ..ఇంత శాతం అంటూ కొర్రీలు విధించిందని ఆరోపించారు.. బాధితులకు బాసటగా నిలబడేందుకే ఆర్థికసాయం అందించేందుకు టిడిపి ముందుకు వచ్చిందన్నారు. టిడిపి-జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే బాధితులకు కొత్తబోట్లు అందించటంతోపాటు అన్నివిధాలా ఆదుకుంటామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# బిసిలపై ఊచకోత: వారికి రక్షణగా టిడిపి

## టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు

**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** బిసిల వెన్ను విరుస్తున్న జగన్' పుస్తకాన్ని శనివారం టిడిపి రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు.. 1982లో టిడిపి పెట్టిన తర్వాత ఆంధ్ర రాష్ట్రంలోని బడుగు, బలహీనవర్గాల ప్రజలకు ఒక స్వర్ణయుగం ప్రారంభమైందన్నారు... బలహీనవర్గాల ప్రజలకు ఆర్థికంగా సామాజికంగా , రాజకీయంగా అవకాశాలను టిడిపి కల్పించిందన్నారు. అధికారంలో ఉన్నా , ప్రతిపక్షంలో ఉన్నా నిరంతరం బలహీనవర్గాలవారికి అండగా ఉన్న ఏకైక పార్టీ టిడిపి అన్నారు.. అందుకే వారంటే వైఎస్ రాజశేఖరరెడ్డినుంచి నేటి జగన్‌రెడ్డి వరకు కోపం అన్నారు..వైఎస్ కుటుంబం ఉక్కుపాదంతో బలహీనవర్గాల ప్రజలను అణచివేస్తోందన్నారు.. బలహీన వర్గానికి చెందిన జింకా వెంకట నరసయ్యను చంపి అతనికి సంబంధించిన మైన్స్‌ను స్వాధీనం చేసుకుని ఆర్థికంగా బలపడి, వారి పునాదులపైన పుట్టిన కుటుంబమే వైఎస్ కుటుంబం అన్నారు.. భూటకపు మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన వెంటనే బలహీనవర్గాలపై ఊచకోత ప్రారంభించారన్నారు. 74 మంది బలహీనవర్గాల వారు హత్యగావించబడ్డారన్నారు.. నాతో కవించి దాదాపు 800 మంది పైనా బలహీనవర్గాలవారిపై అక్రమ కేసులు బనాయించారన్నారు.. 3వేల మందిపై దాడిచేసి ఇబ్బందులు పెడతున్నారన్నారు.. జగన్‌రెడ్డి అరాచకాలు,. అక్రమాలు, దోపిడీలను మేం ప్రశ్నిస్తుంటే మాపై అక్రమ కేసులు పెడుతున్నారన్నారు..టిడిపిలో బలంగా ఉన్న బలహీనవర్గాల వారిపై ఇబ్బడి ముబ్బడిగా తప్పుడుకేసులు పెట్టి ఇబ్బందులు పెడుతున్నారని ప్రజలు గ్రహించాలన్నారు. బలహీనవర్గాల వారిని ఆర్థికంగా మెరుగుపర్చాలని నాడు అధునాతన పనిముట్టు కొన్నామని, అందులో కొన్ని పంపిణీ చేసామని తెలిపారు. ఎన్నికల కోడ్ వల్ల కొన్ని చేయలేకపోయామన్నారు.. మిగిలిన పనిముట్లను బలహీనవర్గాలకు పంచటానికి మనసు రాని జగన్‌రెడ్డి ఏం ముఖం పెట్టుకుని నా బిసిలు అంటున్నారని ఎద్దేవా చేశారు. బిసిలకు రిజర్వేషన్ లేని ఆంధ్ర రాష్ట్రంలో 24శాతం రిజర్వేషన్‌ను ఎన్టీఆర్ కల్పిస్తే దానికి ఇంకో 10 శాతం పెంచి 34 శాతం రిజర్వేషన్‌ను చంద్రబాబు కల్పించారన్నారు.. కానీ జగన్‌రెడ్డి బిసిలకు 10శాతం రిజర్వేషన్‌ను తగ్గించటంతో 16వేల రాజకీయ పదవులు కోల్పోవాల్సి వచ్చిందన్నారు.. 36 రెసిడెన్షియల్ స్కూల్స్ ఉన్న రాష్ట్రంలో నియోజకవర్గానికి ఒకటి చొప్పున మొత్తం 175 రెసిడెన్షియల్ స్కూల్స్‌ను ఒకే జీవోతో మంజూరు చేసింది చంద్రబాబు ప్రభుత్వమే అన్నారు.. స్టడీ సర్కిల్స్ పెట్టామని, బలహీనవర్గాల విద్యార్థులను విదేశీ విద్య పంపించామన్నారు.. బిసి కార్పొరేషన్‌ను నేనే పెట్టాను అన్నట్టుగా జగన్‌రెడ్డి మాట్లాడటం జగన్‌రెడ్డికి వైకాపా బిసి నాయకులు భజనలు చేయటం చూస్తుంటే నాకు ఆవేదన కలుగుతోందని అన్నారు. బిసిలకు ఆరనఇథక పరిపుష్టికై ఫెడరేషన్లు పెట్టి నిధులు డిపాజిట్ చేస్తే వాటిని కూడ జగన్‌రెడ్డి దోపిడీ చేశారన్నారు.. టోల్‌ఫీజు కట్టకుండా ఉండటానికి కార్లకు పెద్ద బోర్డులు తగిలించుకుని కార్పొరేషన్ చైర్మన్లు తిరగటం తప్పా, ప్రజలకు న్యాయం చేసేందే లేదన్నారు.. రూ.5 కోట్లు ఖర్చు పెట్టి అన్ని జిల్లాల హెడ్ క్వార్టర్స్‌లో బిసిలకు భవనాలు మంజూరు చేశారని, కానీ వాటిలో ఒక్కటి కూడ కట్టలేదన్నారు. టిడిపి హయాంలో టిటిడి వో కానీ, చైర్మన్ కానీ, బలహీనవర్గాలకు చెందిన వారు ఉండేవారన్నారు.. ప్రతి రంగంలో బిసిలకు చంద్రబాబు పెద్దపీట వేశారన్నారు. కానీ అన్ని పదవులు నీ సొంత వర్గానికి చెందిన వారికి కట్టబెట్టారని సిఎం నుద్దేశించి పేర్కొన్నారు. కోర్టు వదన్నా కూడ సలహాదారులగా నీ సొంత వర్గాల వారినే పెట్టాకున్నార్నారు. ఐదు ముక్కలుగా చేసి నీ ఇంట్లోవారికి పంచావని, బిసిల ఓట్లను తొలగించటానికి వలంటీర్ల ద్వారా జనగణన చేస్తున్నారనాననరు. ఈ ప్రభుత్వం వెంటిలేటర్ మీద ఉందని, బిసిలకు ఎపుడూ తాముఅండగా ఉంటామని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

# స్కూలు బస్సుకు తృటిలో తప్పిన ప్రమాదం



జగ్గయ్యపేట, నవంబర్ 25, ప్రభాతవార్త : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట పట్టణంలోని క్రిష్టియన్‌పేట వద్ద శనివారం ఉదయం శ్రీచైతన్య స్కూలు బస్సుకు తృటిలో అగ్నిప్రమాదం తప్పింది. సేకరించిన సమాచారం ప్రకారం జగ్గయ్యపేట మండలంలోని జె అన్నవరం, బలుసుపాడు గ్రామాల నుండి విద్యార్థులను జగ్గయ్యపేట స్కూలుకు తీసుకువస్తుండగా పట్టణంలోకి ప్రవేశించే క్రిష్టియన్‌పేట వద్దకు వచ్చేసరికే బస్సు గేర్ రాడ్ పక్కనుండి పొగలు రావటం గమనించి డ్రైవర్ వెంటనే విద్యార్థులందరిని బస్సునుండి కిందికి దించారు. స్థానికులు గమనించి పొగవస్తున్న చోట నీళ్ళు చల్లి మంటలు రాకుండా జాగ్రత్తపడ్డారు. ఇంజన్‌లో సార్క్‌సర్క్యూట్ కారణంగా పొగలు వచ్చివుంటాయని పట్టణ ఎస్ఐ రామారావు తెలిపారు. ప్రమాదంలో జరిగిన సమయంలో దాదాపు 40 మంది బాలలు బస్సులో ఉన్నట్లు సమాచారం. అయితే ఎవరికి ఎలాంటి హాని వాటిల్లకపోవటంతో పోలీసులు, స్కూలు యాజమాన్య ఊపిరి పీల్చుకుంది.

# రైళ్ల భద్రతపై కార్యాచరణ ప్రణాళిక



**గుంతకల్లు రైల్వే, నవంబర్ 25 ప్రభాతవార్త** రైళ్ల నిర్వహణ, భద్రతా అంశాలను మరింత సమర్థవంతంగా నిర్వహించేందుకు భద్రతను పెంపొందించేందుకు ప్రతి పక్షం రో జులకొకసారి ప్రత్యేక కార్యచరణ ప్రణాళికను రూపొందించుకుని ముందుకు వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందని రైల్వే శాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు. శనివారం రైళ్ల నిర్వహణ భద్రతా అంశాలపై రైల్వే బోర్డు చైర్‌పర్సన్, ఆర్‌డిఎస్ఓ డైరెక్టర్ జనరల్, రైల్వే బో ర్డుకు చెందిన ఆయా కీలక విభాగాల ఐఆర్ఎంఎస్ సభ్యులు, భారతీయ రైల్వే జోన్లకు చెందిన జనరల్ మేనేజర్లు, డిఆర్ఎంలు, డివిజన్లకు చెందిన ఉన్నతాధికారులతో సమగ్ర సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఆటోమేటిక్ సిగ్నలింగ్, రైల్వే సిబ్బంది సుదీర్ఘ పనిగంటలు, రైల్వే స్టేషన్ యార్డుల పనితీరు, భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా మౌలిక సదుపాయాల కల్పన అంశాలపై తొలి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు.

# క్రీమీలేయర్‌తో అంధకారం-27న కందుకూరులో బిసి సభ


## - ఊపిరి ఉన్నంతవరకు బిసిల సంక్షేమానికి పోరాటం
## - ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు



**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సమాజంలో వెనుకబడిన తరగతుల వారు సామాజిక సమానత్వం సాధించేందుకు కృషిచేయాల్సిన కేంద్ర ప్రభుత్వమే అందుకు నడుచుకోవటం లేదని ఎపి బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు కేసన శంకరరావు ఆవేదన వ్యక్తం చేశారు..ఈనెల 27వ తేదీన నెల్లూరు జిల్లా కందుకూరులో బిసి సభను నిర్వహిస్తున్నావ ఎన్నారు. విద్యా, ఉద్యోగాల్లో ఓబిసిలకు అమలు చేస్తున్నామంటున్న రిజర్వేషన్ గండి పడేలా కేంద్ర ప్రభుత్వం ఇధానాలను అమలు పరుస్తోందన్నారు. ఇందులో ప్రధానంగా క్రిమిలేయర్ పద్ధతిలో రూ.12 లక్షల ఆదాయం ఉన్న కుటుంబాలు రిజర్వేషన్‌ను కోల్పోతున్న విషయాన్ని వివరించారు. క్రిమిలేయర్‌ను పూర్తిగా తొలగించాలని, లేకుంటే తమకు సంవత్సరానికి రూ.30లక్షల ఆదాయం పరిమితి ఇవ్వాలని డిమాండ్ చేశారు.. అమల్లో ప్రభుత్వ వైఖరి చాలా దారుణంగా ఉందన్నారు. ఈనెల 27నుంచి జరిగే కులగణనలో ఎటువంటి అవకతవకలు జరిగిన ప్రాంతాల్లో పెద్దఎత్తున ఉద్యమిస్తామని ఆయన తెలిపారు.

# ప్రతిపక్షాలపై తప్పుడు కేసులు పెట్టటమే అజెండాగా సిఎం పాలన

## మీడియా సమావేశంలో టిడిపి నేత బోండా ఉమామహేశ్వరరావు



**అమరావతి, నవంబర్ 25, ప్రభాతవార్త ప్రతినిధి:** సిఎం జగన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల నుంచి అభివృద్ధి, సంక్షేమం గాలికొదిలేసి ప్రతిపక్షాలపై అక్రమ కేసులు పెట్టటమే ధ్యేయంగా పనిచేస్తోందని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యుడు బోండా ఉమామహేశ్వరారవు మండిపడ్డారు. శనివారం ఆయన తెదేపా జాతీయ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. టిడిపి హయాంలో జరిగిన విధాన పరిమైన మద్యం పాలసీపై చంద్రబాబు , కొల్లు రవీంద్రపై అక్రమ కేసులు పెట్టటం సిగ్గుచేటన్నారు. కోర్టులు ఎన్ని సార్లు చీవాట్లు పెట్టినా సిగ్గులేకుండా అక్రమ కేసులు పెడుతూనే ఉన్నారన్నారు. ప్రివిలేజ్ ఫీజు రద్దుచేయటం వలన ప్రభుత్వానికి రూ.1300 కోట్లు నష్టం వచ్చిందని విజయసాయిరెడ్డి , సజ్జల , జే గ్యాంగ్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. 2015-16 సంవత్సరానికి సంబంధించి మద్యం పాలసీని రూపొందించేటపుడు మూడు పర్యాయాలు కేబినేట్ సమావేశాలు నిర్వహించి క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే పాలసీని రూపొందించారన్నారు. 2015-16 సంవత్సరానికి మద్యం విధానం నిర్ణయం కోసం అప్పటి కమిషనర్ నరేష్, ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అజయ్ కల్లాం కలిసి ప్రభుత్వానికి నోట్ పంపించారన్నారు. అందులో వారు చెప్పిన విషయాలు క్షుణ్ణంగా పరిశీలించి విధివిధానాలను రూపొందించినట్టు తెలిపారు. మద్యం షాపుల్లోఎక్కడా డిజిటల్ పేమెంట్స్‌లేవన్నారు. నేడు జగన్‌రెడ్డి నాసిరకం మద్యం అమ్ముతూ, ప్రజల ప్రాణాలతో చెలగాటం అడుతున్నారన్నారు. మద్యం షాపుల్లో ఎక్కడా డిజిటల్ పేమెంట్స్‌లేవని , ఈ డబ్బంతా తాడేపల్లి ప్యాలెస్‌కు వెళ్తోందన్నారు.. జగన్‌రెడ్డి నాలుగు న్నరేళ్లలో మద్యంలో లక్ష కోట్లు దోచేశారన్నారు.

# సీమ రైల్వే డివిజన్ తనిఖీలకై రూ.4.5 కోట్లతో రూపొందించిన స్పీక్ పరక్ కార్

**గుంతకల్లు రైల్వే, నవంబర్ 25 ప్రభాతవార్త** రాయలసీమలోని గుంతకల్లు రైల్వే డివిజన్‌లో ఉన్నతాధికారులు ఆకస్మిక తనిఖీల నిర్వహణకై వినియోగించేందుకై దక్షిణ మధ్య రైల్వే స్పిక్ పరక్ పేరిట ప్రత్యేక కార్ బోగీని కేటాయించింది. గతంలో ఎప్పుడో ఆంగ్లేయుల కాలంలో రూపొం దించిన బోగీల్లో అధికారులు ప్రత్యేక తనిఖీలకు వెళ్లేవారు. ఈ బోగీకై ప్రత్యేకంగా డీజిల్ ఇంజన్‌తో నడిపేందుకు అనుభవజ్ఞులైన ఇద్దరు డ్రైవర్లు, సహాయ డ్రైవర్లు, గార్డులు కావాల్సి వచ్చేది. అయితే కాలానుగుణంగా వచ్చిన టెక్నాలజీతో చెన్నైలోని ఇంటిగ్రెల్ కోచ్ ఫ్యాక్టరీ (ఐసిఎఫ్) బోగీల ఉత్పత్తి కర్మాగారం రూ.4.5 కోట్ల రూపాయల వ్యయంతో అత్యాధునిక, యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞనంతో అత్యంత సుందరంగా రూపొందించిన ఈ స్వీయ చోదక శక్తితో నడిపేందుకు వీలుగా రూపొందించిన ఈ స్పిక్ (సెల్ఫ్-ప్రొపెల్డ్ ఇన్స్‌పెక్షన్ కార్) వాహనానికి పరక్‌గా నామకరణం చేశారు. ఈ స్పిక్ పరక్ క ఆరు గంటకు 80 కిలోమీటర్ల వేగంతో తిరిగు తుందని రైల్వే వర్గాలు తెలిపాయి. ఆంధ్రప్రదేశ్‌లోని రాయలసీమ జిల్లాతోపాటు కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలతో కలిపి గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో రేణిగుంట-వాడి, బళ్లారి-గుంతకల్లు, గుంతకల్లు-డోన్-నంద్యాల-ఎర్రగుంట్ల, గుత్తి-పెండేకల్లు, గూడూరు- తిరుపతి-కాప్పాడి, గుత్తి-ధర్మవరం-పాకాల, గుంతకల్లు-కల్లూరు, కడప-పెండ్లిమర్రి సెక్షన్లు కలిపి మొత్తం 12 సెక్షన్లలో 1448.91 రూట్ కిలోమీటర్లు కలిగి ఉండి, ఈ మార్గాలను సంబంధిత ఉన్నతా ధికారులు నిత్యం తనిఖీలు నిర్వహిస్తుంటారు. ఇందుకు అనువుగా రైల్వే శాఖ ఈ స్పిక్ పరక్ కార్‌ను తొలిసారిగా గుంతకల్లు రైల్వే డివిజన్‌కు కేటాయించడం విశేషం. జర్మనీ దేశపు అత్యాధునిక, యాంత్రిక, సాంకేతిక పరిజ్ఞానంతో వందే భారత్ ఎక్సప్రెస్ రైలుకు ఉండే విధంగా వెడెల్పు గల సైడ్ కిటికీలకు కూలింగ్ గ్లాసెస్‌ను అమర్చారు. రూపొందించిన ఇందులో కార్ డ్రైవర్ సౌలభ్యం నిమిత్తం ఎల్ఈడి డిస్‌ప్లే డిజిటల్ వేగ సూచనను, ఇంజన్ మార్చే (రివర్సల్) అవకాశం లేకుండా నడిపేందుకు, డెమో రైలుకు ఉండే విధంగా స్పిక్ పరక్ కార్‌ను నడిపేందుకు ఇరువైపులా డ్రైవర్, తనిఖీలు నిర్వహించే సంబంధిత అధికారి పరీక్షించే విధంగా ఏర్పాటు చేశారు.

# డబుల్ ఇంజిన్ సర్కార్‌తోనే రాష్ట్రంలో అభివృద్ధి

## తెలంగాణను కెసిఆర్ అప్పల రాష్ట్రంగా మార్చారు

## కాంగ్రెస్, బిఆర్ఎస్ అజెండా ఒక్కటే : యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్



వేదికపై అభివాదం చేస్తున్న యుపి సిఎం యోగి ఆదిత్యనాథ్ తదితరులు

**వేములవాడ, ప్రభాతవార్త:** డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే తెలంగాణలో బుల్లెట్ ట్రైన్ వేగంలా అభివృద్ధి జరుగుతుందని ఉత్తర ప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆధిత్యనాథ్ అన్నారు. ఎన్నికల ప్రచారం సందర్భంగా యోగి వేములవాడలో పర్యటించారు. వేములవాడలో శనివారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో బిజెపి అభ్యర్థి వికాస్ రావుకు మద్ధతుగా ప్రసంగించారు. యోగి సభాస్థలికి చేరుకోగానే యువకులు కేరింతలతో సభాప్రాంగణం మారుమోగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ రాజేశ్వరస్వామిని తలుచుకుంటూ వేములవాడ రావడం గొప్ప అనుభూతిగా ఉందని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను కెసిఆర్ అప్పుల రాష్ట్రంగా మార్చారని మండిపడ్డారు. ముస్లిం ఓట్ల కోసం కెసిఆర్ ఎంఐఎంతో కలిసి నడుస్తున్నారని మాట్లాటడారు. బిఆర్ఎస్ కాంగ్రెస్‌తో కలిసి తెలంగాణ ప్రజలను దోచుకుంటుందని అన్నారు. 60 యేళ్లుగా నీళ్ల, నియామకాలు అనే నినాదంతో తెలంగాణ ప్రజలను అన్ని పార్టీలు మోసం చేశాయని అన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటే బ్రష్టాచార్ పార్టీ అని విమర్శించారు. 2017వ సంవత్సరం కంటే ముందు ఉత్తర ప్రదేశ్‌లో రైతుల ఆత్మహత్యలు జరిగేవని అన్నారు. డబుల్ ఇంజన్ సర్కార్ రాగానే ఆత్మహత్యలు లేవని అన్నారు. యూపిలో రెండు కోట్ల మంది రైతులకు కిసాన్ పథకం ద్వారా అన్ని సదుపాయాలు కల్పించామని అన్నారు. నరేంద్ర మోడీ నిద్రిత ్వంలో నయా భారత్ పేరుతో దేశం అన్ని రంగాల్లో ముందుకు వెళ్తుందని అన్నారు. దేశంలోని ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీలను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. భారత దేశంలో ఎవరిపై దాడులకు దిగేది లేదని, అలాగని దాడులు చేస్తే వదిలేది లేదని అన్నారు. కరోనా టైంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటే ఉచితంగా వ్యాక్సిన్ ఇచ్చేదా అని ప్రశ్నించారు. అదేవిధంగా అయోధ్యలో రామాంజనేయ ఆలయ నిర్మాణం జరిగేదా అని అన్నారు. గత పదేళ్లలో బిఆర్ఎస్ ప్రభుత్వం అన్ని రంగాల్లో విఫమలైందని అన్నారు. వేములవాడ వికాసం కోసం బిజెపి అభ్యర్థి వికాస్ రావును గెలిపించాలని కోరారు. నవంబర్ 30న జరిగే ఎన్నికల్లో వికాస్‌కు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించుకొని అయోధ్య రామ మందిరం ప్రారంభానికి రావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి అభ్యర్థి వికాస్ రావు, జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రాష్ట్ర నాయకులు కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# 28 ఒక్క రోజునే 'రైతు బంధు' పంపిణీ

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ఎన్నికల కమిషన్ గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో తెలంగాణ ప్రభుత్వం రైతు బంధు పెట్టుబడి సాయాన్ని అందించేందుకు సిద్ధమవుతోంది. ఈ నెల 28వ తేదీన సాయంత్రం వరకూ రైతులకు వారి బ్యాంకు ఖాతాల్లో డిబిటి పద్ధతిన నిధులు జమ చేయనుంది. రైతు బంధు సొమ్మును శనివారం నుండి ఇవ్వాలనే ఉద్దేశ్యం ప్రభుత్వానికి ఉన్నా ఈ నెల 25, 26, 27 తేదీల్లో మూడు రోజుల పాటు బ్యాంకులకు సెలవులు రావడంతో అందుకు అవకాశం లేకపోయింది. 25 శనివారం, 26 ఆదివారం, 27 గురునానక్ జయంతితో పాటు, కార్తీక పౌర్ణమి సందర్భంగా బ్యాంకులకు వరుసగా సెలవులు వచ్చాయి. మరోపక్క ఈ నెలాఖరున అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో 29, 30 తేదీల్లో రైతు బంధు సొమ్మును విడుదల చేయవద్దని ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది. ఈ నేపథ్యంలో ఇక మిగిలింది 28వ తేదీన విడుదల చేయాలని నిర్ణయించుకున్నట్లు వ్యవసాయ శాఖ అధికారులు వెల్లడించారు. ఆ రోజున సాయంత్రం వరకూ మాత్రమే బ్యాంకు ఖాతాలకు జమ చేయనుంది. దీనికి సంబంధించి అధికారులు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తున్నారు. రైతుబంధు పథకం ద్వారా యాసంగి సీజనులో 70 లక్షల మంది రైతులకు ప్రయోజనం చేకూరనుంది. ఇందుకు దాదాపు 7,200 కోట్ల రూపాయల వరకూ నిధులు సమకూర్చే పనిలో ఆర్థిక శాఖ ఉంది.

### సోమవారం పొద్దుగాల టింగ్‌టింగ్: మంత్రి హరీశ్‌రావు

కాగా నర్సంపేట్ రోడ్ షోలో పాల్గొన్న ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు మాట్లాడుతూ రైతు బంధు ఇవ్వకుండా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల కమిషన్‌లో ఫిర్యాదు చేశారన్నారు. తెలంగాణ రైతులకు రైతు బంధు దండుగా, రేవంతరెడ్డి అయితే బిచ్చం వేస్తున్నాడు కేసీఆర్ అని రైతులను బిచ్చగాళ్లు అని చిత్రీకరించి అవమానపరచారని విమర్శించారు, కానీ ఎన్నికల కమిషన్ పొద్దనే మీరు రైతు బంధు డబ్బులు వేసుకోవచ్చని చెప్పారని తెలిపారు. దేవుడు మన పక్షాన ఉన్నాడని, రైతులకు డబ్బులు ఇవ్వడం న్యాయమేనని దీవించిండన్నారు. ఈ రోజు శనివారం, రేపు ఆదివారం, ఎల్లుండి సోమ వారం పొద్దుగా చాయ్ తాగి టిఫిన్ తినగానే టింగ్‌టింగ్‌టింగ్ అంటూ మీ ఫోన్లు మోగుతాయని మంత్రి వెల్లడించారు.

# అర్ధరాత్రి దాకా గోయల్ ఇంట్లో సోదాలు

## డబ్బు దొరకలేదని వెళ్లిపోయిన ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** విశ్రాంత ఐఎఎస్ అధికారి, బిఆర్ఎస్ పార్టీ మాజీ సలహాదారు ఎ.కె గోయల్ ఇంట్లో అక్రమ నగదు వుందనే సమాచారంతో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ శుక్రవారం రాత్రి చేబట్టిన సోదాలు అర్ధరాత్రి రెండు గంటల వరకు కొనసాగాయి. బిఆర్ఎస్ పార్టీకి చెందిన అక్రమ నగదు గోయల్ ఇం ట్లో దాచి వుంచారని కాంగ్రెస్ నాయకులు కూడా ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేయడంతో దీనిపై ఎన్నికల సంఘం అధికారులు తమ స్పెషల్ స్క్వాడ్ సిబ్బందితో పా టు స్థానిక పోలీసులు, టాస్క్‌ఫోర్స్ పోలీసుల సహాయంతో రాత్రి ఏడు గంటల సమయంలో సోదాలు చేబట్టడం తెలిసిందే. ఈ సందర్భంగా గోయల్ ఇంటి వద్ద కాంగ్రె స్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలిరావడంతో కొద్దిసేపు ఉద్రిక్తత నెలకొనడం విదితమే. ఈ తరుణంలో జూబ్లీహిల్స్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అజారుద్దీన్, పి సిసి ఉపాధ్యక్షుడు మల్లు రవి అక్కడికి రావడంతో మరింత ఉద్రిక్తత ఏర్పడింది. ఇదే సమయంలో నంబర్ ప్లేట్ లేని ఓ వాహనం గోయల్ ఇంట్లోకి వెళ్లడం, కొద్దిసేపు త రువాత బయటకు వచ్చిన సందర్భంగా కాంగ్రెస్ కార్యకర్తలు ఆ వాహనాన్ని ఆపేందుకు యత్నించగా పోలీసులు లాఠీఛార్జి చేసి వారిని చెదరగొట్టారు. పోలీసుల లాఠీఛా ర్జిని అజారుద్దీన్, మల్లు రవి ఖండించడంతో పాటు గోయల్ ఇంటి వద్ద కార్యకర్తలతో కలిసి కొద్దిసేపు ఆందోళన చేబట్టారు. అయితే పోలీసులు ఆందోళన చేస్తున్న వారిని అక్కడి నుంచి బలవంతంగా వెళ్లగొట్టారు. మరోవైపు గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది అర్ధరాత్రి రెండు గంటల వరకు తనిఖీలు చేసింది. ఆ యన ఇంట్లోని అన్ని గదులను, బీరువాలను స్పెషల్ స్క్వాడ్ సిబ్బంది పరిశీలించారని తెలిసింది. తనిఖీల సమయంలో మీడియా సిబ్బందితో పాటు ఇతరులను కూడా లోపలికి అనుమతించలేదు. తనిఖీలు ముగిసిన తరువాత గోయల్ ఇంట్లో ఎలాంటి డబ్బు దొరకలేదని ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ అధికారులు పోలీసులకు సమా చారం అందించి వెనుదిరిగారు. అయితే గోయల్ ఇంట్లో ఎన్నికల సంఘం స్పెషల్ స్క్వాడ్ అధికారులు నిర్వహించిన సోదాలు అంతా డ్రామాలా కాంగ్రెస్ నాయకులు అ భివర్ణించారు. నంబర్ ప్లేట్ లేని వాహనంలో డబ్బులను ముందుగానే తరలించి, అర్ధరాత్రి వరకు తనిఖీలు చేసినట్లు నటించి ఏమీ లభించలేదని చెప్పడం మరింత పె ద్ద నాటకమని కాంగ్రెస్ నాయకులు శనివారం గోయల్ ఇంటి వద్ద మీడియాతో మాట్లాడుతూ తెలిపారు.

# రాష్ట్రంలో మరో రెండు రోజులు వర్షాలు

## అత్యధికంగా సింగారంలో 60 మిల్లీమీటర్ల నమోదు

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో మరో రెండు రోజులపాటు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం వెల్లడించింది. బంగాళాఖాతలో ఏర్పడిన అల్పపీడనం ప్రభావంతో వర్షాలు పడనున్నాయి. రాష్ట్రంలో ఇగువ టోరోపో ఆవరణలో తూర్పు గాలులు వీస్తున్నాయని తెలిపింది. వీటి ప్రభావంతో రాష్ట్ర వ్యాప్తంగా రెండు రోజుల పాటు తేలిక పాటి నుండి ఒక మోస్తరు వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. ఈ నేపథ్యంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉష్ణోగ్రతల్లో తగ్గుదల చోటు చేసుకుంటుందని అంచనా వేసింది. దీని ప్రకారం కనిష్ట ఉష్ణోగ్రతలు 19 డిగ్రీల సెల్సియస్‌కు పడిపోయే అవకాశం ఉందని పేర్కొంది. కాగా గడచిన 24 గంటల్లో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. రాష్ట్రంలోని సిద్దిపేట్ జిల్లా సింగారంలో 60 మిల్లీ మీటర్లు, ములుగు జిల్లా మేడారంలో 54 మిల్లీ మీటర్లు, నల్లగొండ జిల్లా తేల్దేవరపల్లిలో 43 మిల్లీ మీటర్లు, హన్మకొండ జిల్లా దామెర్లలో 37 మిల్లీ మీటర్లు, నల్లగొండ జిల్లా చందంపేట్‌లో 29 మిల్లీ మీటర్లు, నాగర్‌కర్నూలు జిల్లా వంకేశ్వర్‌లో 28 మిల్లీ మీటర్లు, వరంగల్ జిల్లా నల్లబెల్లిలో 27 మిల్లీ మీటర్లు, మేడిపల్లి, పాలకుర్తిలలో 23 మిల్లీ మీటర్లు చొప్పున వర్షపాతం రికార్డయింది.

# మోడీ, కెసిఆర్ వేర్వేరు కాదు

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తేనే మారనున్న పేదల జీవితాలు

## బన్సీలాల్‌పేట్ సభలో ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే




కార్యక్రమంలో ప్రసంగిస్తున్న ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే

**హైదరాబాద్ (సికిందరాబాద్), నవంబరు 25, ప్రభాతవార్త:** మోడీ, కెసిఆర్‌లు వేర్వేరు కాదని ఎఐసిసి అధ్యక్షుడు మల్లికార్జున్‌ఖర్గే విమర్శించారు. సికిందరాబాద్ బన్సీలాల్‌పేట్ డివిజన్‌లోని సీసీనగర్‌లో నిర్వహించిన కాంగ్రెస్ ఎన్నికల ప్రచారసభలో ఆయన పాల్గొన్నారు. ఈ సంద ర్భంగా ఖర్గే మాట్లాడుతూ బీజేపీ, బీఆర్ఎస్, ఎంఐఎం మూడు పార్టీలు కలిసి సనత్‌నగర్‌లో ఒక మహిళపై పోరాటం చేస్తున్నాయని అన్నారు. పేదలు జీవించాలంటే సాధ్యంకాని పరిస్థితి కల్పించారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉండగా గ్యాస్ ధర రూ. 450 ఉండేదని నేడు వెయ్యి రూపాయలు వెచ్చించాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గ్యాస్ ధరను తగ్గించి కేవలం రూ. 500లకే అందజేస్తామన్నారు. నేడు రాష్ట్రంలో నిత్యవసర వస్తువుల ధరలు పెరిగాయని, వాటిని తగ్గించాలంటే కాంగ్రెస్ అధికారంలోకి రావల్సిందేనని చెప్పారు. కర్నాటకలో ఇచ్చిన హామీలు అన్ని అమలు జరపుతున్నామని, తెలంగాణలో కూడా ఇచ్చిన ప్రతీ హామీని అమలు జరుపుతామన్నారు. మోదీ కేసీఆర్‌లు తోడు దొంగలని, ఒకరు కొట్టినట్లు చేస్తే మరోకరు ఏడ్చినట్లు నటిస్తారని అన్నారు. హైద్రాబాద్‌కు వచ్చిన ప్రతిసారీ కేసీఆర్ అవినీతి పరుడని అంటున్న మోదీ, అమిత్‌షాలు కేసీఆర్‌పై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదో ప్రతి ఒక్కరు ఆలోచించాలన్నారు. ఢిల్లీ లిక్కర్ కేసులో చాలామందిని అరెస్ట్ చేసిన ఈడీ తెలంగాణకు చెందిన వారిని ఎందుకు అరెస్ట్ చేయలేదో గమనించాలన్నారు. పేదల ఖాతాల్లో మోదీ రూ. 15 లక్షలు వేస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెప్పారని వాటిని అమలు జరిపారాని ప్రశ్నించారు. 2కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న మోదీ ఇప్పటి వరకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో చెప్పాలన్నారు. ఆప్ సర్కారుతో తెలంగాణ సీఎం కేసీఆర్ కుమ్మక్కు అయ్యారని, మద్యం స్కామ్ లో పాలుపంచు కున్నారని, కుమార్తె కోసం కేసీఆర్ మోదీతో చేతులు కలిపారని అన్నారు. హైద్రాబాద్‌లో నేహ్రూ కాలంలోనే బీహెచ్ ఇఎల్ వంటి అనేక పరిశ్రమలు వచ్చాయని, వాటిని మోదీ సర్కార్ అమ్ముకుంటోందని విమర్శించారు. కేసీఆర్, మోదీ సర్కార్‌లు ధనికులకే కొమ్ముకాస్తున్నారని అన్నారు. ఇప్పటికైనా పేదల బ్రతుకులు మారాలంటే, వారి పిల్లలకు చక్కటి విద్య, ఉద్యోగాలు కావాలంటే కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని కోరారు. సనత్‌నగర్‌లో కాంగ్రెస్ అభ్యర్థి కోట నీలిమను అత్యధిక మెజారిటీతో విజయం చేకూర్చిపెట్టాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యాక్రమంలో మాణిక్‌థాక్రె. మన్సూర్‌ఖాన్, బీఎం సందీప్, గురుదీప్ సప్పాల్, ప్రనవ్‌జా, అనిల్ యాదవ్, రాజ్‌కుమార్ వెంక ఇతర నేతలు పాల్గొన్నారు.

# అవినీతికి పరాకాష్ట తెలంగాణ రాష్ట్రం

## కుటుంబపాలనగా మారిన కెసిఆర్ హయాం

## సికిందరాబాద్ రోడ్‌షోలో బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా



రోడ్‌షో సందర్భంగా వారాసిగూడలో మాట్లాడుతున్న బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా

**హైదరాబాద్ (సికిందరా బాద్), నవంబరు 25, ప్రభాత వార్త:** తెలంగాణ వచ్చినప్ప టికి పేదల బ్రతులలో ఎలాం టి మార్పులు రాలేదని, తెలంగాణ ఫలాలను కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తోందని బిజెపి జాతీయ అధ్యక్షుడు జెపి నడ్డా అన్నారు. ఒకవైపు నిరుద్యోగులు, రైతులు ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేసీఆర్ కుటుంబ పాలనలో కోట్లు కూడగట్టు కుంటున్నారని ఆరోపించారు. సికిందరాబాద్ నియోజకవర్గం బీజేపీ రోడ్‌షోలో భాగంగా బీజేపీ అభ్యర్థి మేకల సారంగపాణీ భారీ ర్యాలీ నిర్వహించారు. వేలాదిగా తరలివచ్చిన ప్రజలు, బీజేపీ నేతలు, కార్యకర్తల్లో రోడ్లు కాషాయ రంగును పులుముకున్నాయి. తెలంగాణ సంసృతికి అద్దంపట్టే విధంగా బోనాల, కళాకారుల నృత్యాలతో బీజేపీ జాతీయ అధ్యక్షుడు జేపీ. నడ్డాకు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా చిలకలగూడ చౌరస్తా నుండి వారాసిగూడ శివాజీ విగ్రహం వరకు రోడ్‌షో నిర్వహించారు. శివాజీ విగ్రహం వద్ద నడ్డా మాట్లాడుతూ తెలంగాణలో కేసీఆర్ పాలన అవినీతి మయంగా మారిందన్నారు. కేవలం 38వేల కోట్లతో పూర్తి కాల్సిన కాళేశ్వరం ప్రాజెక్టు 1లక్షా 2వేల కోట్లకు చేరిందన్నారు. కేసీఆర్‌కు కాళేశ్వరం ఏటీఎం గా మారిందన్నారు. నిరుద్యోగులు ఉద్యోగ అవకశాలలు లేక ఆత్మహత్యలు చేసుకుంటుంటే కేసీఆర్ కుటుంబ సభ్యులు మాత్రం మంత్రి, ఇతర పదవులను అనుభవిస్తున్నారని అన్నారు. ఏ రంగంలో కేసీఆర్ అవినీతి లేదో చెప్పాలని ప్రశ్నించారు. రియల్ ఎస్టేట్, విద్యా, వైద్య ఇలా ఏ రంగంలో చూసుకున్నా కేసీఆర్ అవినీతి కనిపిస్తుందని తెలిపారు. ప్రజలు ఇకనైనా కళ్ల తెరవకపోతే తెలంగాణ అవినీతి తెలంగాణగానే మిగిలిపో తుందని అన్నారు. 9 సంవత్సరాల కిందట మనచేతుల్లో ఉండే మోబైల్ మేడ్ ఇన్ చైనా అని రాసి ఉండేదని, నేడు మెకిన్ ఇండియాలో భాగంగా మోబైల్‌లు మేడ్ ఇన్ ఇండియా అని ఉంటున్నాయని తెలిపారు. దేశాన్ని ప్రగతిపథం వైపు నడిపించే సత్తా కేవలం బీజేపీకి మాత్రమే ఉందని చెప్పారు. బీజేపీ తెలంగాణలో ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా అమలు జరుపుతామని హామీ ఇచ్చారు.

# మిత్రపక్షాల ధ్యేయం బిఆర్ఎస్ ఓటమి

## టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్‌కుమార్‌గౌడ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** కాంగ్రెస్ మిత్రపక్షాలు సిపిఐ జనసమితి సమన్వయంతో బిఆర్ఎస్ ఓటమితో తెలంగాణలో ప్రజారాజ్యం స్థాపించాలని ప్రయత్నం చేస్తున్నామని టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేశ్ కుమార్ గౌడ్ అన్నారు. గాంధీభవన్‌లో సిపిఐ జాతీయ కార్యవర్గసభ్యులు చాడవెంకటరెడ్డి, కిసాన్‌కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి టిజెఎస్ నాయకులు ప్రొ.విశ్వేరావు తదితరులు కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం కోసం కార్యాచరణ ప్రణాళిక రూపొందించేందుకు సమావేశమైనారు. అనంతరం మిత్రపక్షాల సమన్వయ కమిటీ కన్వీనర్ టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్ విలేఖరులతో మాట్లాడుతూ ప్రజలు మా కలయిను స్వాగతిస్తున్నారని తెలిపారు. రాష్ట్రం అంతా మాకు మద్దతు ఇస్తున్నదని తెలిపారు. మా కలయిక బిఆర్ఎస్ ఓడిస్తుందని ధీమా వ్యక్తంచేశారు. సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడవెంకటరెడ్డి మాట్లాడుతూ బిజెపి బిఆర్ఎస్ గెలుపుకోసమే పనిచేస్తున్నది అని ఆరోపించారు. కొత్తగూడెం సిపిఐ మిగితా ప్రాంతాల్లో కాంగ్రెస్ గెలిపించాలని చాడ కోరారు. దళితబంధు, బిసిబంధు మైనార్టీబంధు అన్ని బంధుచేస్తడని ఆయన ఆరోపించారు. తెలంగాణ సాధించుకున్న లక్ష్యం నెరవేరడానికి కాంగ్రెస్‌ను గెలిపించాలి. తెలంగాణ ఇద్దరు ఎంపిలలతో రాలేదు.జెఎసితో కొట్లాడితే వచ్చింది. సోనియాగాంధీ తెలంగాణ ఇచ్చారని చాడ వెంకటరెడ్డి గుర్తుచేశారు. రాష్ట్రంలో కెసిఆర్ కుటుంబపాలన కొనసాగుతోంది. కాళేశ్వరం అద్భుతం అన్నారు కాంగ్రెస్ హయాంలో కట్టిన ప్రాజెక్టులు కూలలేదు నిరుద్యోగులను ఉద్యోగాలు ఇవ్వకుండా కెసిఆర్ నియంతవలే పాలన చేస్తున్నాడు వీటిని ప్రజలలోకి తీసుకొని వెళ్ళుతాము అనిఆయనతెలిపారు.

# దుబ్బాక అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యం

## బిజెపి అభ్యర్థి, ఎమ్మెల్యే రఘునందన్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**దుబ్బాక, (అక్బర్‌పేట భూంపల్లి), నవంబరు 25, ప్రభాతవార్త:** బిజెపి ఎమ్మెల్యేగా నన్ను గెలిపిస్తే దుబ్బాక నియోజకవర్గన్ని అభివృద్ధి చేస్తాన్నాని బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండల కేంద్రంలోని అక్బర్‌పేట చౌరస్తాలో ఎన్నికల ప్రచారంలో భాగంగా బిజెపి అభ్యర్థి ఎమ్మెల్యే రఘునందన్ రావు కార్నర్ మీటింగ్ శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రఘునందన్ రావు మాట్లాడుతూ 10 యేళ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి శూన్యం మన్నారు. దుబ్బాక నియోజకవర్గంలోని బిజెపి ఎమ్మెల్యేగా నన్ను గెలిపింస్తే దుబ్బాకను మరింత అభివృద్ధి చేస్తాన్నారు. నేను గెలిచాకే దుబ్బాక నియోజకవర్గం లోని అన్ని పనులు పూర్తి చేశానన్నారు. అక్బర్‌పేట భూంపల్లి మండలంగా చేసింది నేనే అని అన్నారు. నేనే అధికారంలోకి వచ్చకే ప్రతి గ్రామాలలో సిసి రోడ్లు, డ్రైనేజీలు కట్టిచానన్నారు. అసెంబ్లీలో కొట్లాడి దుబ్బాకకు నిధులు తీసుకువచ్చానన్నారు. అదే విధంగా మరోసారి అవకాశం ఇస్తే దుబ్బాకను మరింత అభివృద్ధి చేసి రాష్ట్రనికి ఆదర్శంగా తిర్చిదిదుతమన్నారు. బిజెపి అధికారంలోకి వస్తే బిసి బిడ్డను రాష్ట్రనికి ముఖ్యమంత్రిగా మోడి ప్రభుత్వం చేస్తుందన్నారు. ప్రజలు అభివృద్ధి వైపే ఉంటారని, అభివృద్ధి కేవలం బిజెపితోనే సాధ్యంమన్నారు.

# జాతీయ రహదారిపై వాహనాల తనిఖీ

- 635 కిలోల ఎండుగంజాయి స్వాధీనం
- పోలీసుల అదుపులో ముగ్గురు నిందితులు, రెండు వాహనాలు

**సంగారెడ్డి టౌన్, నవంబరు 25, ప్రభాతవార్త:** వాహనాల తనిఖీలో పెద్ద మొత్తంలో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. సంగారెడ్డి రూరల్ పోలీసులు, టాస్క్ ఫోర్స్ సిబ్బంది కలిగి సంగారెడ్డి శివారులోని కింగ్స్ హోటల్ పరిసరాల్లో వాహనాలు తనిఖీ చేస్తుండగా రెండు బొలేరో వాహనాల్లో అక్రమంగా తరలిస్తున్న ఎండు గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు జిల్లా ఎస్పి సిహెచ్ రూపేష్ చెన్నూరి పేర్కొన్నారు. సంగారెడ్డి రూరల్ పోలీసు ఠాణాలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. ఎస్పి కథనం ప్రకారం... శనివారం ఉదయం వాహనాలను తనిఖీ చేస్తున్న తరుణంలో అటుగా వస్తున్న రెండు బొలేరో వాహనాలు (టిఎస్ 08 యుజే 8769), ఎంహెచ్ 27బిఎక్స్ 7748)లలో ట్రాలీ కింది భాగంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ప్రాంతంలో 635 కిలోల ఎండు గంజాయిని స్వాధీనం చేసుకోవడంతో పాటు అక్రమంగా గంజాయిని తరలిస్తున్న బీహార్ రాష్ట్రం బక్సార్ జిల్లా స్టేషన్ రోడ్డు కళ్యాణ్ పూర్‌కు చెందిన డ్రైవర్‌లు శంబునాథ్ ఉప్పలయ్య (36), మహారాష్ట్రకు చెందిన సంజయ్ పాండురంగా గోండే (30), ఉత్తరప్రదేశ్ రాష్ట్రంకు చెందిన ప్రస్తుత నివాసం మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కాళ్లకల గ్రామానికి చెందిన క్లీనర్ ప్రదీప్‌కుమార్ (19)లను అదుపులోకి తీసుకున్నామన్నారు. మహారాష్ట్రకు చెందిన హనుమాన్ మోహిత్, సమీర్ గవండేల ఆదేశం మేరకు ఒడిషా రాష్ట్రంలోని జన్‌భాయ్ ఏజన్సీ ప్రాంతం నుంచి ఎండు గంజాయిని త్రినాథ్ వ్యక్తి నుంచి కొనుగోలు చేసి తెలంగాణ రాష్ట్రం మీదుగా మహారాష్ట్రకు అక్రమంగా రవాణా చేస్తున్నట్లు తెలిపారు. గంజాయిని పండించినా, అక్రమంగా రవాణా చేసినా చర్యలు తప్పవని జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి హెచ్చరించారు. అక్రమంగా తరలుతున్న గంజాయిని పట్టుకోవడంలో కీలకంగా వ్యవహరించన ఇన్స్‌పెక్టర్ మహేష్‌గౌడ్, పిసి ఇస్మాయిల్, శంకర్‌లను ఎస్పి ప్రత్యేకంగా అభినందించారు.



మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న జిల్లా ఎస్పి రూపేష్ చెన్నూరి

# స్వేచ్ఛకు, నియంతృత్వానికి మధ్య పోరు: మల్లు రవి

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** తెలంగాణలో కాంగ్రెస్ విజయాన్ని బిజెపి అధినాయకులు మోడీ, అమిత్‌షా, నడ్డా బిఆర్ఎస్ నాయ కులు కెసిఆర్ కలిసి కుట్రచేసినా అడ్డుకోలేరని ఇది స్వేచ్ఛకు నియంతృత్వంకు మధ్యజరిగే పోరని టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షులు మల్లు రవి ఒక ప్రకనటలో ధీమావ్యక్తం చేశారు. అటువైపు నియంతలు వున్నారు ఇటువైపఉ ప్రజానాయకులు ఉన్నారు ప్రజలు ఏపక్షంలో వుంటారో ఇప్పటికే నిర్ణయం తీసుకున్నారని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రజలు స్వేచ్ఛను కోరుకుంటున్నారు.

# కెసిఆర్ పాలనలో ఆర్థికవ్యవస్థ చిన్నాభిన్నం

## ఇది 16 శాతం కమీషన్ సర్కార్

## ఎఐసిసి కోశాధికారి అజయ్‌మాకెన్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి కెసిఆర్ పాలనలో రాష్ట్రం ఆర్థిక వ్యవస్థ చిన్నాభిన్నంచేశాడని ఏఐసిసి కోశాధికారి అజయ్ మాకెన్ అరోపించారు. శనివారం గాంధీ భవన్‌లో ఆర్టీసి కార్మికులతో సమావేశమైనారు. అనంతరం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణను బిఆర్ఎస్ అప్పులలో ముంచింది. రాష్ట్రంలో ప్రతి ఒక్కరిపై లక్షా30 వేల అప్పు వుంది. ఖాజానా ఖాళీచేసి పన్నులభారం మోపింది. డిస్కంలను 52వేల కోట్ల అప్పుతో ముంచింది. జెన్‌కోను అప్పులలో నెట్టింది. కరెంటు ఇచ్చే సోర్స్ లేకుండా చేసింది. లాభాల్లో ఉన్న సింగరేణి నష్టాల్లోకి నెట్టింది. దేశంలో 14.8 శాతం విద్యకు బడ్జెట్ కేటాయిస్తే తెలంగాణలో 7.6శాతం కేటాయించింది. పౌర సరఫరాల శాఖ ద్వారా 9వస్తువులు కాంగ్రెస్ ఇస్తే బియ్యంకు రేషన్ షాపులు పరిమితం చేసింది. నిత్యవసరాల ధరలు పెంచారు. దేశంతో పోలిస్తే ద్రవ్యో ల్బణం పెరిగింది. నిరుద్యోగం అధికంగా వుంది. సంక్షేమ పథకాలు మౌలిక వసతులు కోత విధించింది. ఇది 16 శాతం కమీషన్ సర్కార్ అని ఆయన అన్నారు. నిరుద్యోగభృతి ఇవ్వ లేదు. ఆర్టీసి కార్మికులకు పిఆర్‌సి ఇవ్వకుండా దోపిడీ చేసింది. ప్రభుత్వంలో విలీనం చేసి మళ్లీ మోసం చేయదానికే ప్రయత్నిస్తున్నది. ఆర్టీసి కార్మికులతో సమవేశంలో టిపిసిసి వర్కింగ్ ప్రెసిడెంట్ మహేష్‌కుమార్‌గౌడ్ కూడా పాల్గొన్నారు.

# మళ్లీ ఐపిఎల్ సందడి మొదలు



## ప్లేయర్ల వేలానికి రెడీ

## ఆటగాళ్ల రిటెన్షన్‌కు నేడే డెడ్‌లైన్

## డిసెంబరు 19న ప్లేయర్ల వేలం

**హైదరాబాద్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త :** క్రికెట్ ప్రియులను ఉర్రూతలూగించిన వన్డే వరల్డ్ కప్ ముగిసిన నేపథ్యంలో త్వరలో మరో సీజను సన్నాహాలు ఇప్పుడే మొదలయ్యాయి. వన్డే వరల్డ్ కప్ టోర్నీ పూర్తి కావడంతో అందరి దృష్టి ఇండియన్ ప్రీమియర్ లీగ్ వేలంపై నెలకొంది. దీంతో మళ్లీ క్రికెట్ సందడి ప్రారంభం కానుంది. ఇందులో భాగంగా భారత్‌లో జరిగే ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్-2024) వచ్చే సీజన్‌కు సంబంధించి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇప్పటి వరకూ 16 ఐపీఎల్ సీజన్లు జరగ్గా, వచ్చే ఏడాది 17వ సీజన్ కోసం భారత్ క్రికెట్ బోర్డు కసరత్తు ప్రారంభించింది. గత ఏడాది కొచ్చి వేదికగా ఐపీఎల్ వేలం నిర్వహించిన భారత్ క్రికెట్ బోర్డు వచ్చే ఏడాదికి సంబంధించిన లీగ్ కోసం డిసెంబరు 19న దుబాయ్ వేదికగా వేలం నిర్వహించనుంది. దీంతో ఐపీఎల్ 2024 టోర్నీకి సంబంధించి ఆటగాళ్ల రిటెన్షన్, మెగా వేలానికి సమయం ఆసన్నమైంది. ఫ్రాంచైజీలు ఈ నెల 26వ తేదీ నాటికి తమ ఆటగాళ్ల రిటెన్షన్ (రిలీజ్) జాబితాను డెడ్‌లైన్‌లోగా సమర్పించాల్సి ఉంది. ఈ నేపథ్యంలో ఫ్రాంచైజీలు ప్లేయర్లను తమ వద్దే అట్టిపెట్టుకోవడం లేదా వదిలేయడం అనేది తేల్చుకునేందుకు మరో ఒక రోజు సమయం మాత్రమే ఉంది. ఈ నెల 26వ తేదీ నాటికి ఆటగాళ్ల జాబితాను ఇండియన్ ప్రీమియర్ లీగ్ నిర్వాహకులకు అందా ఫ్రాంచైజీలు సమర్పించాల్సి ఉంటుంది. డిసెంబరు 19వ తేదీన ఆటగాళ్ల వేలం జరగనుంది. ఈ క్రమంలో ఇప్పటికే కొన్ని జట్టు స్టార్ ప్లేయర్లనే వదిలేయడం విశేషం. కాగా గతంలో ఇతర జట్లతో పోటీ పడి మరీ భారీ ధర వెచ్చించి కొనుగోలు చేసిన పలువురు ఆటగాళ్లను సైతం కొన్ని ఫ్రాంఛైజీలు వదులుకునేందుకు సిద్ధమయ్యాయి. ఇందులో హైదరాబాద్‌కు చెందిన సన్ రైజర్స్ కూడా ఉంది. ఐపీఎల్ 2023లో తెలుగు జట్టు సన్ రైజర్స్ హైదరాబాద్ దారుణంగా ప్రదర్శన చేసింది. బ్యాటింగ్, బౌలింగ్‌లో తేలి పోయిన సన్ రైజర్స్ పట్టికలో అట్టడుగు స్థానంలో నిలిచింది. లీగ్ దశలో 14 మ్యాచ్‌లు ఆడి కేవలం 4 విజయాలను మాత్రమే అందుకుంది. ఐపీఎల్ చరిత్రలోనే సన్ రైజర్స్ జట్టుకు ఇది అత్యంత చెత్త ప్రదర్శన. ఐపీఎల్ 2023కి కొత్త కెప్టెన్, మంచి ప్లేయర్స్, సూపర్ స్టాఫ్ ఉన్నా, సన్ రైజర్స్ రాత మాత్రం మారలేదు. దాంతో మరోసారి ప్రక్షాళన చేసేందుకు నడుంకట్టింది. ఇందులో భాగంగా గత ఏడాది జరిగిన ఐపీఎల్ వేలంలో ఇంగ్లండ్ ప్లేయర్ హ్యారీ బ్రూక్‌ను 13.25 కోట్ల రూపాయలు పెట్టి మరీ సన్ రైజర్స్ సొంతం చేసుకుంది. అయితే ఐపీఎల్ ప్రదర్శన పేలవంగా ఉంది. 11 మ్యాచ్‌ల్లో కేవలం 190 పరుగులు మాత్రమే చేయగా, ఇందులో ఒక మ్యాచ్‌లో 100 పరుగులు చేసే మిగిలిన 10 మ్యాచ్‌ల్లో కేవలం 90 పరుగులు మాత్రమే చేశాడు. దీంతో బ్రూక్‌ను వదులుకోవాలని సన్ రైజర్స్ నిర్ణయించినట్లు సమాచారం. అంతేకాకుండా గత ఏడాది జరిగిన మినీ వేలంలో మయాంక్ అగర్వాల్‌ను 8.25 కోట్ల రూపాయలకు కొనుగోలుచేసినా ఐపీఎల్ 2023లో 10 మ్యాచ్‌ల్లో 270 పరుగులు చేయడంతో ఈ సారి అతడిని వదులుకోనుంది. ఇక 8.75 కోట్ల రూపాయలు పెట్టి వేలం పాడుకున్న వా షింగ్టన్ సుందర్ రాణించ లేకపోవడంతో అతన్ని కూడా వదలించుకునేందుకు సన్ రైజ్ సిద్ధమైంది. కాగా చెన్నై సూపర్ కింగ్స్ (సిఎస్సార్) స్టార్ ఆల్‌రౌండర్ బెన్ స్టోక్స్‌తో పాటు మరో ముగ్గురిని కూడా వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు తెలియవచ్చింది. బెన్ స్టోక్స్ ధర 16.25 కోట్ల రూపాయలు గా ఉంది. ఈ నేపథ్యంలో చెన్నై కింగ్స్ మెగా వేలానికి కనీసం 30 కోట్ల రూపాయల మేర నిధులు సమకూర్చుకునే పనిలో పడింది. అలాగే ఇప్పటికే ఐపీఎల్‌కు వీడ్కోలు పలికిన అంబటి రాయుడు (6.75 కోట్ల రూపాయలు) తోపాటు, ప్రిటోరియస్, సిసంద మగల, కేల్ జేమిసన్ కూడా వదిలేయాలని నిర్ణయించుకుంది. ఈ సారి వేలంలో కొత్త ఆటగాడు రచిన రవీంద్ర, మిచెల్ స్టార్క్, ప్యాట్ కమిన్స్, డారిల్ మిచెల్ అందుబాటులోకి రానున్నారు. ఈ విధంగా అన్ని ఫ్రాంచైజీలు కలిపి 50 మంది ఆటగాళ్లను కొనుగోలు చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా లక్నవూ సూపర్ జెయింట్స్ (ఎల్ఎస్‌జి) అనే ఫ్రాంచైజీ యువ బ్యాటర్ దేవదత్ పడిక్కల్‌ను తీసుకుంది. దానికి బదులుగా రాజస్థాన్ ర్యాల్స్‌కు చెందిన ఫాస్ట్ బౌలరన అవేశ్ ఖాన్‌ను కొనుగోలు చేయనుంది. అలాగే ఎల్ఎస్‌జీ ఫ్రాంచైజీ గౌతమ్ గంభీర్‌ను మెంటార్‌గా ఇప్పటికే వదిలేసింది. ఈ సందర్భంగా దేవదత్ ప్రత్యేకంగా మాట్లాడిన వీడియోను లఖ్‌నపూ షేర్ చేయడం గమనార్హం.



# ప్రొ కబడ్డీ మెగా లీగ్‌కు జట్ల ఎంపిక

## తొలి రోజు గుజరాత్, తెలుగు టైటాన్స్ మధ్య మ్యాచ్

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త :** ప్రొ కబడ్డీ మెగా లీగ్‌కు సంబంధించి జట్లు ఎంపిక పూర్తి అయింది. డిసెంబరు 2 నుండి ప్రొ కబడ్డీ లీగ్ 10వ సీజన్ ప్రారంభం కానుంది. దీనికి సంబంధించి ఇప్పటికే వేలం కూడా పూర్తి కాగా, ఈ సీజనులో దాదాపు అన్ని జట్ల ఆటగాళ్లు తారుమారయ్యారు. ముఖ్యంగా యువ సంచలనంగా పేరుగాంచిన పవన్ శెరావత్‌ను తెలుగు టైటాన్స్ జట్టు కైవసం చేసుకుంది. డిసెంబరు నుండి ప్రారంభం కానున్న పూర్తి షెడ్యూల్ ప్రొ కబడ్డీ లీగ్‌ను శనివారం అమెచ్యూర్ కబడ్డీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా విడుదల చేసింది. దాదాపు మూడు నెలల పాటు జరగనున్న ఈ లాంగ్ సీజన్ మొదటి మ్యాచ్ డిసెంబరు 2వ తేదీన గుజరాత్, తెలుగు టైటాన్స్ మధ్య జరిగే మ్యాచ్‌తో ప్రారంభం కానుంది. మొత్తం 12 జట్లు లీగ్ స్టేజిలో 132 మ్యాచ్‌లు ఆడనున్నాయి. అలాగే సీజన్ 10లో బెంగాల్ వారియర్స్, బెంగుళూరు బుల్స్, దబాంగ్ ఢిల్లీ, గుజరాత్ జెయింట్స్, హర్యానా స్టీలర్స్, జైపూర్ పింక్ పాంథర్స్, పాట్నా పైరేట్స్, తెలుగు టైటాన్స్, యూపీ యోధా, యూ ముంబా, తమిళ్ తలైవాస్ జట్టు పోటీ పడుతున్నాయి. డిసెంబరు 2న అహ్మదాబాద్‌లోని ఎరీనా బై ట్రాన్స్‌స్టాడియాలో గుజరాత్ జెయింట్స్‌కు తెలుగు టైటాన్స్ జట్ల మధ్య మ్యాచ్ జరగనుంది. 6వ తేదీన తెలుగు టైటాన్స్‌కు, పాట్నా పైరేట్స్‌కు మధ్య అహ్మదాబాద్‌లోని ఇదే స్టేడియంలోను, 9వ తేదీన బెంగుళూరులోని కంఠీరవ ఇండోర్ స్టేడియంలో యుపి యోధాస్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య, 13వ తేదీన తమిళ్ తలైవాస్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య బెంగుళూరులో అదే స్లేడియంలోను, 16న తెలుగు టైటాన్స్‌కు దబాంగ్ ఢిల్లీకి మధ్య పూణేలో, 22న హర్యానా స్టీలర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య చెన్నైలో, 24న బెంగుళూరు బుల్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య చెన్నైలో, 30న తెలుగు టైటాన్స్‌కు పుణెరి పల్టాన్‌కు మధ్య నోయిడాలోను, జనవరి 1న తెలుగు టైటాన్స్‌కు పుణెర పల్టాన్‌కు మధ్య నోయిడాలోను, 6వ తేదీన తెలుగు టైటాన్స్‌కు గుజరాత్ జెయింట్స్‌కు మధ్య ముంబైలో, 9న తెలుగు టైటాన్స్‌కు బెంగాల్ వారియర్స్‌కు మధ్య ముంబైలో, 12న జైపూర్ పింక్ పాంథర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య జైపూర్‌లో, 19న తెలుగు టైటాన్స్‌కు బెంగుళూరు బుల్స్‌కు మధ్య హైదరాబాద్‌లోని గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో, 20న తెలుగు టైటాన్స్‌కు యుపి యోధాన్‌కు మధ్య హైదరాబాద్‌లోను, 22న తెలుగు టైటాన్స్‌కు, హర్యానా స్టీలర్స్‌కు మధ్య హైదరాబాద్‌లో, 24న తెలుగు టైటాన్స్‌కు తమిళ తలైవాస్‌కు మధ్య హైదరాబాద్‌లోను, 30న పుణెరి పల్టన్‌కు తెలుగు టైటాన్సకు మధ్య పాట్నాలో, ఫిబ్రవరి 3న దబాంగ్ ఢిల్లీకి తెలుగు టైటాన్స్‌కు మధ్య ఢిల్లీలో, 10న బెంగాల్ వారియర్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య కోల్‌కతాలో, 13న పాట్నా పైరేట్స్‌కు తెలుగు టైటాన్స్‌కు మధ్య కోల్‌కతాలో, 16న తెలుగు టైటాన్స్‌కు జైపూర్ పింక్ పాంథర్సకు మధ్య పంచకులలోను, ఫిబ్రవరి 20వ తేదీన ముంబాకు తెలుగు టైటాన్స్‌కు మధ్య పంచకులలోని దేవీలాల్ ఇండోర్ స్లేడియంలో మ్యాచ్‌లు జరగనున్నాయి.

# ఐపిఎల్‌లోకి ద్రవిడ్

## జట్టుకు మెంటార్‌గా కీలక బాధ్యతలు

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** టీమిండియాను వీడి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి (ఐపీఎల్) రాహుల్ ద్రవిడ్ రాబోతున్నాడు. ఆ జట్టుకు మెంటార్‌గా కీలక బాధ్యతలు చేపట్టబోతున్నట్లు సమాచారం. టీమిండియాతో రాహుల్ ద్రవిడ్ కాంట్రాక్ట్ వన్డే వరల్డ్ కప్ టోర్నీతో ముగిసింది. దీని తర్వాత రాహుల్ భారత్ జట్టుకు కోచ్‌గా కొనసాగుతారా లేదా అనేదానిపై ఇంకా ఎలాంటి స్పష్టతా రాలేదు. అయితే ద్రావిడ్ టీమ్ ఇండియాతో కొనసాగకపోతే, కొన్ని ఐపీఎల్ ఫ్రాంచైజ్‌లు అతనిని చేర్చుకోవాలని భావిస్తున్నాయి. ద్రవిడ్ గతంలో కూడా ప్రీమియర్ లీగ్‌కు కోచ్‌గా పనిచేశాడు. రాజస్థాన్ రాయల్స్, ఢిల్లీ డేర్‌డెవిల్స్ (ప్రస్తుతం ఢిల్లీ క్యాపిటల్స్)లకు మెంటార్‌గా బాధ్యతలు నిర్వర్తించాడు. ఇప్పుడు లక్నో సూపర్ జెయింట్స్ అనే ఫ్రాంచైజీ ద్రవిడ్‌ను తమ జట్టులోకి చేర్చుకోవాలని భావిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. లక్నో 2022 నుండి ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లోకి అడుగు పెట్టింది. ఈ ఫ్రాంచైజీ రెండు సంవత్సరాలుగా ఉంది. ఈ ఫ్రాంచైజీ రెండు సీజన్లలో ప్లే ఆఫ్‌లకు చేరుకుంది. ఈ సమయంలో గౌతమ్ గంభీర్ జట్టుకు మెంటార్‌గా వ్యవహరిస్తున్నాడు. అయితే ఇటీవల గంభీర్ లక్నోను వదలి తన పాత జట్టు కోల్‌కతా నైట్ రైడర్స్‌కు వెళ్లిపోయాడు. ఈ నేపథ్యంలో ద్రవిడ్ పదవీ కాలాన్ని పొడిగించడం లేదా కోచ్ పదవికి మళ్లీ దరఖాస్తు చేసుకోవడంపై భారత్ క్రికెట్ బోర్డు ఏమీ చెప్పలేదు. ఈ విషయమై ఇరు వర్గాల నుండి ఏమీ తేల లేదు. ద్రవిడ్ 2021 నుండి టీమ్ ఇండియా కోచ్‌గా కొనసాగుతున్నాడు. అతను ఈ పదవిని స్వీకరించాలని అనుకోవడం లేదని తెలుస్తోంది. అయితే అప్పటి భారత్ క్రికెట్ బోర్డు అధ్యక్షుడు సౌరభ్ గంగూలీ అతనిని ఒప్పించాడు. మరి ఈ సారి ద్రవిడ్ ఎలాంటి నిర్ణయం తీసుకుంటాడో అనేది సందిగ్ధంగా ఉంది. టీమ్ ఇండియాతో కలిసి ఉన్నప్పుడు ద్రవిడ్ బిజీ బిజీగా ఉన్నాడు.



ఇండియన్ ప్రీమియర్ లీగ్‌కు వస్తే మాత్రం రెండు మూడు నెలలుమాత్రమే పనిచేయాల్సి ఉంటుంది. రాజస్థాన్ రాయల్స్‌కూడా ద్రవిడ్‌ను మెంటార్‌గా మార్చడానికి ఆఫర్ ఇచ్చినట్లు వెల్లడవుతోంది.

# నేటి రెండో టీ20కి వర్షం ఎఫెక్ట్!

**హైదరాబాద్, నవంబరు 25, ప్రభాతవార్త:** కేరళలోని తిరువనంతపురం గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా రెండో టీ20 మ్యాచ్ జరగనుంది. ఆదివారం జరుగుతున్న ఈ మ్యాచ్‌లో భారత్, ఆస్ట్రేలియా జట్లు తలపడనున్నాయి. ఈ నేపథ్యంలో ఇప్పటికే ఈ రెండు జట్లు తిరవనంతపురం చేరుకున్నాయి. అయితే ఈ మ్యాచ్‌కు వర్షం అంతరాయం కలిగించే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. తిరువనంతపురంలో గత కొన్ని రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. వాతావరణ శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం ఈ నెల 26వ తేదీన తిరువనంతపురంలో 25 శాతం మేర వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. దీనికి తగినట్లుగా గ్రీన్ ఫీల్డ్ ఇంటర్నేషనల్ స్టేడియంలో వికెట్ చాలా నెమ్మదిగా ఉంటుంది. గతంలో ఇక్కడ జరిగిన నాలుగు టీ20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌ల్లోనూ తక్కువ స్కోరే నమోదయ్యాయి. పిచ్ బౌలర్లకు, ముఖ్యంగా స్పిన్ బౌలర్లకు అనుకూలంగా ఉంటుంది.సాధారణంగా బౌలర్లకు అనుకూలంగా ఉండే ఈ పిచ్‌లోని గణాంకాలను పరిశీలిస్తే టాస్ గెలిచిన జట్టు ముందుగా బ్యాటింగ్ ఎంచుకునే అవకాశం ఉంటుంది.

# ఉద్యోగులకు ఎల్అండ్‌టి ఉద్వాసన

**న్యూఢిల్లీ, నవంబరు 25:** ప్రపంచవ్యాప్తంగా కొన్ని కంపెనీలు మరోసారి లేఆఫ్‌లను ప్రకటిస్తుండగా, ఈ సారి భారతీయ కంపెనీల వంతు వచ్చేసింది. ఈ క్రమంలో దేశీయ ప్రముఖ టెక్ కంపెనీ ఉద్యోగుల తొలగింపు గురించి సడెన్ ప్రకటన విడుదల చేసింది. దేశంలోని ప్రముఖ ఇంజినీరింగ్, నిర్మాణసంస్థ ఎల్అండ్‌టి గ్రూప్‌లోని ఎల్అండ్‌టి టెక్నాలజీ దాదాపు 200 మంది ఉద్యోగులను తొలగించింది. తొలగించబడిన 200 మంది ఉద్యోగుల మధ్య, సీనియర్ స్థానాల్లో ఉన్న వారేనని వెల్లడైంది. కంపెనీ ఇటీవల ఉద్యోగుల పనితీరుపై సమీక్ష నిర్వహించింది. రోల్ ఓవర్‌లాప్‌ల సమస్యను పరిష్కరించే క్రమంలో తాజా చర్య వచ్చినట్లు తేలింది. వాస్తవానికి ఎల్అండ్‌టి గ్రూప్‌లో రెండు టెక్ విభాగాలు ఉన్నాయి. మొదటిది ఇంజినీరింగ్ విభాగానికి సాంకేతిక సేవలను అందించే ఎల్అండ్‌టి టెక్నాలజీ కంపెనీ. ఇది ఇంజినీరింగ్, తయారీ, లాజిస్టిక్స్ వంటి వివిధ రంగాలకు డిజైన్, సాంకేతిక సేవలను అందిస్తుంది. అలాగే కంపెనీలోని రెండవ భాగం ఎల్అండ్‌టి ఇన్ఫర్మేషన్ టెక్. కంపెనీ 2019లో మైండ్‌ట్రీ నిర్వహణను స్వాధీనం చేసుకోవడానికి ప్రయత్నించింది. ఆ తర్వాత 2022లో మొత్తంగా ఎల్‌టి మైండ్‌ట్రీగా మారింది. ఇందులో ఎల్అండ్‌టి





టెక్నాలజీ లేఆఫ్ ప్రకటించింది. ఇప్పటికే ఐటి సర్వీసుల రంగం కుదేలవుతున్న తరుణంలో ఏ కంపెనీ ఎప్పుడే లేఆఫ్ ప్రకటిస్తుందో తాజా తరుణంలో ఎల్అండ్‌టి టెక్నాలజీ ప్రకటన భూకంపంలా వచ్చింది. ఎల్అండ్‌టి టెక్నాలజీ దాదాపు 24 వేల మంది ఉద్యోగులతో దాదాపు ఒకశాతం ఉద్యోగులను తొలగించింది. కస్టమర్లకు మెరుగైన నాణ్యమైన సేవలను అందించడానికి ఈ నిర్ణయం తీసుకున్నట్లు కంపెనీ ప్రతినిధి తెలిపారు. జనవరిలో మరో రౌండ్ తొలగింపులు జరిగే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. కాగా కంపెనీ ప్లాంట్ ఇంజినీరింగ్, డిజిటల్ అండ్ సాఫ్ట్‌వేర్ ఇంజినీరింగ్, ఏఐ, సాఫ్ట్‌వేర్ డిఫైన్డ్ వెహికల్స్ విభాగాల్లో దాదాపు 2500 మంది ఉద్యోగులను నియమించు కోనున్నట్లు వెల్లడైంది.

# వాణిజ్యం

## సరికొత్త గరిష్టాలకు విమాన ప్రయాణాలు

**న్యూఢిల్లీ, నవంబరు 25:** దేశీయంగా విమాన ప్రయాణాలు చేసే వారి సంఖ్య సరికొత్త గరిష్టానికి చేరింది. గతంలో ఎన్నడూ లేనంతగా గురువారం రోజున దేశీయంగా 4,63,417 మంది విమానంలో ప్రయాణించారు. ఈ విషయాన్ని కేంద్ర విమానయాన శాఖ తన 'ఎక్స్' ఖాతా ద్వారా పంచుకుంది. ఈ యేడాది నవంబరులో వీరి సంఖ్య నాలుగు రెట్లు పెరిగిందని పేర్కొంది. 'కొవిడ్ తర్వాత దేశీయ విమాన రంగం తిరిగి పుంజు కోవడం స్ఫూర్తిదాయకంగా నిలిచింది. సానుకూల వైఖరి, ప్రగతిశీల విధానాలు, ప్రయాణికుల్లో పెరిగి విశ్వాసం వంటివి దేశీయవిమాన సర్వీసులను ఇలా రికార్డు స్థాయి చేరేందుకు సహకరించాయి' అని విమానయానశాఖ ట్వీట్ చేసింది. ఈ విషయంపై కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి జ్యోతిరాదిత్య సింధియా 'ఎక్స్' వేదికగా హర్షం వ్యక్తం చేశారు. ఇదిలాఉండగా, ఈయేడాది నవంబరులో ఇప్పటివరకు 5,998 విమాన సర్వీసుల ద్వారా 4,63,417 వంది ప్రయాణించారు. అయితే ముఖ్యంగా నవంబరు 18, 19, 20వ తేదీల్లో ఎక్కువ సంఖ్యలో ప్రయాణిం చారని విమాన యాన శాఖ వెల్లడించింది.



# అప్పుల్లో అగ్రగామి రిలయన్స్!

**న్యూఢిల్లీ, నవంబరు 25:** భారతదేశంలో అత్యంత సంపన్నుడు ఎవరంటే ముఖేష్ అంబానీ అని చెబుతారు. రిలయన్స్ ఇండస్ట్రీస్ నడుపుతూ లక్షల కోట్లు ఆర్జిస్తున్న ఈయన, అప్పుల్లో కూడా అగ్రగామిగా ఉన్నట్లు నివేదికలు చెబుతున్నాయి. ఏస్ ఈక్విటీ డేటా ప్రకారం, ముఖేష్ అంబానీకి చెందిన రిలయన్స్ ఇండస్ట్రీస్ ఏకంగా రూ.3.13 లక్షల కోట్లు అప్పు చేసినట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఎక్కువ అప్పుచేసిన కంపెనీల జాబితాలో రిలయన్స్ ప్రథమ స్థానంలో ఉన్నట్లు తెలిసింది. దేశంలోని పెద్ద విద్యుత్ రంగ కంపెనీలలో ఒకటైన 'నేషనల్ థర్మల్ పవర్ కార్పొరేషన్' రూ.2.20 లక్షల కోట్ల అప్పుతో ఈ జాబితాలో రెండవ స్థానంలో చేరింది. వొడాఫోన్ ఐడియా అప్పుల గురించి గత కొంతకాలంగా చర్చలు జరుగుతున్నాయి. అయితే ఇది అప్పుడు రిలయన్స్ కంటే తక్కువని తెలుస్తోంది. ఈ కంపెనీ ప్రభుత్వ యాజమాన్యంలో ఉన్నప్పటికీ అప్పు మానరతం రూ.2.01 లక్షల కోట్లని తెలిసింది. భారతీ ఎయిర్‌టెల్ కూడా దేశంలో ఎక్కువ అప్పు తీసుకున్న కంపెనీలలో ఒకటిగా ఉంది. ఈ సంస్థ మొత్తం అప్పు రూ.1.65 లక్షల కోట్లని తెలుస్తోంది. దేశంలోని అతిపెద్ద చమురు సంస్థ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.1.40 లక్షల కోట్ల అప్పులను, ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ రూ.1.29 లక్షల కోట్ల అప్పుతో ఈ జాబితాలో చేరారు. పవర్‌గ్రిడ్ కార్పొరేషన్ అప్పు రూ.1.26 లక్షల కోట్లు కాగా, దేశీయ దిగ్గజం టాటా మోటార్స్ అప్పుడు రూ.1.25 లక్షల కోట్ల వరకు ఉందని స్పష్టమవుతోంది. చంద్రయాన్ మిషన్‌లో కీలక పాత్ర పోషించిన లార్సెన్ అండ్ టూబ్రో సంస్థ మొత్తం అప్పు రూ.1.18లక్షల కోట్లు. లక్ష కోట్ల కంటే ఎక్కువ అప్పు చేసిన కంపెనీల జాబితాలో గ్రాసిమ్‌ఇండస్ట్రీస్ కూడా ఉంది. ఈ కంపెనీ ప్రస్తుత అప్పు రూ.1.01 లక్షల కోట్లు. అయితే ఎక్కువ అప్పుచేసిన కంపెనీల జాబితాలో అదానీ గ్రూప్ లేకపోవడం విశేషం.




# ఐపిఒతో మూడు రోజుల్లో 2.5 లక్షల కోట్లు

**ముంబై, నవంబరు 25:** ఈ వారం మొత్తం కూడా స్టాక్ మార్కెట్లో ఇనిషియల్‌పబ్లిక్ ఆఫరింగ్ సందడి కనిపించింది. ఏకంగా అయిదు ఐపిఒలు ఒకే తేదీన మార్కెట్‌లో ఎంట్రీ ఇచ్చాయి. లక్షల కోట్ల రూపాయలను కొట్టగొట్టాయి. ఇండియన్ రెన్యూవబుల్ ఎనర్జీ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఐపిఒను కూడా పరిగణనలోకి తీసుకుంటే ఈ సంఖ్య ఆరుకు చేరుకుంది. టాటా టెక్నాలజీస్, గాంధార్ ఆయిల్ రిఫైనరీ, ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీ, ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్, ఎస్ఎంఇ సెగ్మెంట్‌లో రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ లిమిటెడ్, తమ పబ్లిక్ ఇష్యూలను జారీచేశాయి. అవన్నీ కూడా ఈ నెల 22వ తేదీన ఓపెన్ అయినవే. ఈ మూడు రోజుల వ్యవధిలో ఈ అయిదు ఐపిఒలు రాబట్టుకున్న ఇన్వెస్ట్‌మెంట్ విలువ, 2.5 లక్షల కోట్ల రూపాయలకు పైమాటే. ఇదో రికార్డు. పబ్లిక్ ఇష్యూలను జారీచేయడం ద్వారా ఇంత భారీ మొత్తంలో పెట్టుబడులను సమీకరించిన మరో ఐపిఒలు ఈ మధ్యకాలంలో లేవు. రాకింగ్ డీల్స్ సర్క్యులర్‌ను పక్కనపెడితే మిగిలిన మూడు రెగ్యులర్ పబ్లిక్ ఇష్యూల్లో టాటా టెక్నాలజీస్ టాప్‌లో నిలిచింది. ఇష్యూ చేసిన వెల్యూ కంటే 69.43 రెట్లు ఎక్కువగా సబ్‌స్క్రిప్షన్‌ను సాధించిందీ సంస్థ. దీని విలువ 1.56 లక్షల కోట్ల రూపాయలు. 4.5 కోట్ల పబ్లిక్ ఇష్యూలను జారీ చేయగా 312 కోట్ల షేర్లకు బిడ్స్ దాఖలయ్యాయి. టాటా టెక్‌పై ప్రజల్లో ఉన్న బలమైన విశ్వాసం, 19 సంవత్సరాల తర్వాత తొలిసారిగా ఐపిఒను జారీచేయడం ద్వారా కారణాలుగా మార్కెట్ వర్గాలు విశ్లేషిస్తున్నాయి. టాటా టెక్నాలజీస్‌తో పోటీపడింది గాంధార్ ఆయిల్ రిఫైనరీ ఐపిఒ. ఇష్యూ చేసిన మొత్తం కంటే 64.07 రెట్లు అధికంగా సబ్‌స్క్రైబ్‌ను రికార్డు చేసింది. 2.12 కోట్ల షేర్లను జారీచేయగా, 136.1 కోట్లకు బిడ్డింగులు దాఖలయ్యాయి. వీటి విలువ 23వేల కోట్ల రూపా యలు. ఫ్లెయిర్ రైటింగ్ ఇండస్ట్రీస్ మూడో స్థానంలో నిలిచింది. 1.44 కోట్ల షేర్లను ఈ సంస్థ జారీచేయగా, 67.28 కోట్ల షేర్లు బుక్ అయ్యాయి. వీటి విలువ 20,400 కోట్ల రూపాయలు. ఫెడ్ బ్యాంకు ఫైనాన్షియల్ సర్వీసెస్ సంస్థ 1,720 కోట్ల రూపాయల విలువ చేసే సబ్‌స్క్రిప్షన్‌ను అందుకుంది.




# పేటిఎంను దెబ్బకొట్టిన వారెన్ బఫెట్

**ముంబై, నవంబరు 25:** ప్రముఖ డిజిటల్ పేమెంట్, ఫైనాన్షియల్ సర్వీసెస్ కంపెనీ వన్97 కమ్యూనికేషన్స్‌కు చెందిన పేటిఎం షేర్ల ధరలు ధమాల్ అయ్యాయి. ఒక్కరోజే గరిష్టంగా రూ.43లను కోల్పోయింది. దీనికి కారణం లేకపోలేదు. ప్రఖ్యాత పారిశ్రామికవేత్త వారెన్ బఫెటన ఈ కంపెనీలో ఉన్న తన షేర్లను అమ్ముకోవడమే. నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్‌లో బల్క్ డీల్ కింద 1.56 కోట్ల షేర్లను అమ్ముకున్నారాయన. దీని విలువ 1,370 కోట్ల రూపాయలు. ఎన్ఎస్ఇలో పేటిఎం షేర్ ధర రూ.877 వద్ద ఉన్నపుడు వాటిని విక్రయించారు. దీని ఫలితం-పేటిఎం షేర్ల ట్రేడింగ్‌ను ప్రభావితం చేసింది. వాటి మార్కెట్ విలువను దెబ్బ కొట్టింది. పేటిఎం పబ్లిక్ ఇష్యూ వచ్చిన సమయంలో వారెన్ బఫెట్‌కు చెందిన కంపెనీ బెర్క్‌షైర్ హాథ్‌వే ఈ షేర్లను కొనుగోలు చేసింది. అప్పట్లో ఒక్కో షేర్ విలువ కటాఫ్ ప్రైస్ 2.150 రూపాయలు. స్టాక్ ఎక్స్ఛేంజీలో లిస్టింగ్ సమయంలో భారీగా నష్టాలను పంచింది పేటిఎం. ఒక్కరోజు కూడా కటాఫ్ మార్క్‌ను అందుకోలేదు. ఒకదశలో కనిష్టంగా రూ.438.35 పైసలకు దిగజారింది. ఆ తర్వాత క్రమంగా పెరుగుతూ గరిష్టంగా రూ.998.30 పైసలకు చేరింది.



# డిసెంబరులో బ్యాంకు హాలీడేస్ ఇవే..

**ముంబై, నవంబరు 25:** ప్రజల రోజువారీ కార్యకలాపాల్లో బ్యాంకులు ఓ భాగం అయ్యాయి. బ్యాంకులు, ఎటిఎంలను సందర్శించని వారు బహుశా ఎవరూ ఉండకపోవచ్చు. 95శాతం మంది ప్రజలు ఏదో ఒక సందర్భంలో బ్యాంకులు, ఎటిఎం సేవలను వినియోగించుకుని ఉంటారంటూ కొన్ని సర్వేలు స్పష్టం చేస్తోన్నాయి. డిసెంబరు నెల మొత్తానికీ దేశవ్యాప్తంగా బ్యాంకుల సెలవు రోజులను పొందు పరిచిన కంప్లీట్ లిస్ట్‌ను విడుదల చేసింది. సాధారణంగా మూడు కేటగిరీల్లో బ్యాంకుల హాలీడేలను ప్రకటిస్తుంటుంది రిజర్వ్ బ్యాంకు. నెగోషియేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్, రెండు నెగోషియేబుల్ ఇన్‌స్ట్రు మెంట్స్ యాక్ట్ అండ్ రియల్ టైమ్ గ్రాస్ సెటిల్‌మెంట్ హాలీడే, మూడు బ్యాంకులు క్లోసింగ్ ఆఫ్ అకౌంట్స్. ఈ మూడింట్లో మొదటి కేటగిరీ కిందసాధారణ సెలవులు వర్తింపచేస్తుంటుంది. నెగోషియేబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ కింద డిసెంబర్ నెల మొత్తంగా ఏడు సెవలు ఉంటాయి బ్యాంకులకు. ఇవి పోను ఏ రాష్ట్రానికి ఆ రాష్ట్రంలో అక్కడి నరపజల సంప్రదాయాలు, పండుగలు, తిథులను అనుసరించి జారీచేసే సెలవులు అదనం. రెండు, నాలుగో శనివారాలు, ఆదివారాల్లో బ్యాంకులకు యధాతథంగా సెలవులు అమల్లో ఉంటాయి. ఆదివారం కూడా పనిచేసే శాఖా కార్యాలయాలకు మినహాయింపు ఉంటుంది. రాష్ట్రాలు, పండుగలు, తిథుల వారీగా రిజర్వ్ బ్యాంకు విడుదల చేసిన జాబితా ప్రకారం, డిసెంబర్‌లో మొత్తంగా 18 రోజుల పాటు బ్యాంకులు మూతపడనున్నాయి. డిసెంబరు 1వ తేదీన రాష్ట్రావతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అరుణాచల్ ప్రదేశ్, నాగాలాండ్‌లల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. 3వ తేదీన ఆదివారం, 4వ తేదీన ఫీస్ట్ ఆఫ్ సెయింట్ ఫ్రాన్సిస్ జేవియర్ వేడుకల సందర్భంగా గోవాలో బ్యాంకులకుహాలిడే, 9.10 తేదీల్లో శని, ఆదివారాలు సెలవు ఉంటుంది. డిసెంబరు 12న మేఘాలయాలు, 13, 14 తేదీల్లో లోసంగ్/నమ్సు ంగ్ పురస్కరించుకుని సిక్కింలో బ్యాంకులు పనిచేయవు. 17వ తేదీన ఆదివారం సెలవు ఉంటుంది. 18వ తేదీన యు సోసా థమ్ వర్ధంతి సందర్భంగా మేఘాలయాలో బ్యాంకులకు సెలవు ప్రకటించారు. లిబరేషన్‌డే సందర్భంగా 19న గోవాలో బ్యాంకులకు సెలవు ఉంటుంది. డిసెంబరు 23వ తేదీన నాలుగో శనివారం, 24వ తేదీన ఆదివారం, 25వ తేదీన క్రిస్మస్‌వల్ల దేశవాప్తంగా బ్యాంకులు మూతపడతాయి. క్రిస్మస్ వేడుకల కొనసాగింపుగా 26న మిజోరం, నాగాలాండ్, మేఘాలయాల్లో బ్యాంకులకు సెలవు ఉంటుంది. 27వ తేదీన నాగాలాండ్‌లో బ్యాంకులకు హాలీడే. 30న మేఘాలయాల్లో బ్యాంకులు మూతపడతాయి. 31వతేదీన ఆదివారం సెలవు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14